

మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX

ఆగస్టు 1న భోగాపురం ఎయిర్‌పోర్ట్ ప్రారంభోత్సవం...



ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 195 | మంగళవారం 21- 07 -2026 | పేజీలు : 12 | వెల-3 | No: KNL/3-77(D)/2026-2028


## చలో పార్లమెంట్ ఉద్రిక్తం



సిజెపి కార్యకర్తల రాకతో పార్లమెంట్ వద్ద ఉద్రిక్త

పోలీస్ బారికేడ్లను దాటుకుని వచ్చిన వేలదిమంది

ర్యాలీని అడ్డుకునేందుకు పోలీసుల లాఠీఛార్జ్,

టియర్ గ్యాస్ ప్రయోగం వివరాలు2లో

## ఏపీలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ప్రైవేటీకరణ చేస్తున్నారా?

సబ్-రిజిస్ట్రార్ ఆఫీసుల ప్రైవేటీకరణ

వార్తలు అవాస్తవమన్న చంద్రబాబు

పాస్‌పోర్ట్ సేవా కేంద్రాల మాదిరిగా

రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలు అని వివరణ

దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని

అధికారులకు సీఎం ఆదేశం

ఉద్దేశపూర్వకంగా పిటిషన్లు

వేసేవారిని గుర్తించాలని సూచన

రాష్ట్రంలో 49% వర్షపాత లోటు..

ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టాలి

మిగతా 2లో




రాష్ట్రంలో సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలను ప్రైవేటీకరిస్తున్నారంటూ జరుగుతున్న ప్రచారంలో ఏమాత్రం వాస్తవం లేదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రజలకు మరింత మెరుగైన, సులభతరమైన సేవలు అందించేందుకే 'రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలు' (=ాఖ) ఏర్పాటు చేస్తున్నామని, దీనిపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని వాస్తవాలతో తిప్పికొట్టాలని అధికారులను ఆదేశించారు. సోమవారం సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రంలో వివిధ శాఖల పనితీరుపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల ప్రైవేటీకరణ అంశం చర్చకు వచ్చింది. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "ప్రజలకు మెరుగైన రిజిస్ట్రేషన్ సేవలు అందించడంలో ప్రభుత్వం కట్టుబడి ఉంది.

## సజావుగా పార్లమెంట్ సమావేశాలు సాగాలి



దేశం అనేక విజయాలను నమోదు చేస్తోంది

విక్రమ్ విజయవంతం..యువకుల నైపుణ్యం

పార్లమెంట్ ముందు మీడియాతో ప్రధాని మోడీ

పార్లమెంట్ సమావేశాలు సజావుగా సాగేలా చూడాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ వ్యాఖ్యానించారు. ఈ సమావేశాలు నిర్మాణాత్మకంగా జరుగుతాయని ఆశిస్తున్నానని పేర్కొన్నారు. పార్లమెంట్ సమావేశాల సందర్భంగా మోడీ మీడియాతో మాట్లాడారు. గత నెల రోజులుగా దేశంలో అనేక పరిణామాలు జరిగాయని వెల్లడించారు. అంతరిక్ష ప్రస్థానంలో నవశకం ప్రారంభమైందని తెలిపారు. స్టార్టప్ కంపెనీ తయారు చేసిన విక్రమ్-1 రాకెట్ విజయవంతంగా నింగిలోకి దూసుకెళ్లిందని వివరించారు. మిగతా2లో

## హంద్రీనీవాపై వైసిపి నేతల రాజకీయం

కాలువలపై మొసలి కన్నీరు కార్చొద్దు

మాజీమంత్రి పరిటాల సునీత హెచ్చరిక



సూపర్ ఎల్‌నినో కాలంలో కూడా చాలా చోట్ల నీటి సమస్యలు ఉన్నా.. చెరువులలో నిండుగా నీరు పెట్టిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిది అని మాజీమంత్రి పరిటాల సునీత అన్నారు. మిగతా2లో

## దశాబ్దాల మొండి సమస్యకు మంత్రి నారా లోకేశ్ శాశ్వత పరిష్కారం

మంగళగిరిలో దశాబ్దాల ఇంటి స్థలాల సమస్యకు మంత్రి లోకేశ్ పరిష్కారం

'మన ఇల్లు మన లోకేశ్' కింద రెండో విడతలో 3 వేల మందికి పట్టాల పంపిణీ

ఈ నెల 21, 22 తేదీల్లో లబ్ధిదారులకు పట్టాలు అందించనున్న మంత్రి

నిషేధిత జాబితాలోని భూములకు ఎంజాయ్‌మెంట్ సర్టిఫికెట్లు జారీ

సుమారు రూ.1,000 కోట్ల విలువైన భూములకు పేదలకు శాశ్వత హక్కులు

న్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెటుకుంటూ, మంగళగిరి నియోజకవర్గంలో దశాబ్దాలుగా నెలకొన్న జఠిలమైన భూ సమస్యకు



2లో

## త్రిపుర డీజీపీ ఆత్మహత్య.. పోలీసు హెడ్‌క్వార్టర్స్‌లో తీవ్ర కలకలం

పోలీసు హెడ్‌క్వార్టర్స్‌లోని తన కార్యాలయంలోనే ఘటన 2లో

తుపాకితో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నట్టు ప్రాథమిక నిర్ధారణ

ఘటనా స్థలాన్ని సందర్శించిన ముఖ్యమంత్రి మాణిక్ సాహా

త్రిపుర రాష్ట్ర పోలీసు శాఖలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ), 1994 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారి



# తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్‌కు కొత్త రూపు..

## నూతన వాహనాలను పరిశీలించిన సీఎం చంద్రబాబు

రాష్ట్రవ్యాప్తంగా 500 నూతన వాహనాలతో సేవలు అందించనున్న ప్రభుత్వం

ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవించిన బాలింతలకు ఉచిత, సురక్షిత రవాణా

జీపీఎస్, ఏసీ, సీట్ బెల్టుల వంటి ఆధునిక సౌకర్యాలతో వాహనాల రూపకల్పన 2లో

ఏటా సుమారు 2.75 లక్షల మంది బాలింతలకు ప్రయోజనం చేకూరనున్న అంచనా




రాష్ట్రంలో మాతాశిశు సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వం, 'తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్' సేవలను మరింత మెరుగుపరిచేందుకు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా, గర్భిణులు, బాలింతలు, నవజాత శిశువులకు సురక్షితమైన, నాణ్యమైన రవాణా సౌకర్యం కల్పించేందుకు సిద్ధం చేసిన 500 నూతన వాహనాలను ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం తన క్యాంపు కార్యాలయంలో పరిశీలించారు. ఈ సందర్భంగా వాహనాల రూపకల్పన, భద్రతా ప్రమాణాలు, ప్రయాణికులకు కల్పించిన సౌకర్యాలను సీఎం క్షుణ్ణంగా తనిఖీ చేశారు.

# క్యూఆర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లు

ప్లాట్ల కోసం పది వరకు దరఖాస్తుల స్వీకరణ

రూ.10 వేలు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలి

ఇందిరమ్మ ఇళ్ల బ్రోచర్ ఆవిష్కరించిన మంత్రులు



## ట్రైనీఐపీఎస్.. ఆత్మహత్యాయత్నం



మహిళా అధికారిణిపై వేధింపుల కేసు.. ఐపీఎస్ ట్రైనీ ఆత్మహత్యాయత్నం 2లో

హైదరాబాద్‌లోని బంధువుల ఇంట్లో విషం తాగి అపస్మారక స్థితిలోకి

అంతకుముందు తనపై వచ్చిన ఆరోపణలు అవాస్తవమని సోషల్ మీడియాలో పోస్ట్

పోలీస్ కానిస్టేబుల్‌గా జీవితం ప్రారంభించి ఐపీఎస్‌కు ఎంపికైన ఉదయ్ కృష్ణారెడ్డి

పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు



## కేంద్రమంత్రి జేపీ నడ్డాతో కాక్రోచ్ జనతా పార్టీ నాయకుల భేటీ



2లో

# ఢిల్లీలో విద్యార్థులపై లాఠీఛార్జ్..

## కేంద్రంపై సీఎం రేవంత్ రెడ్డి ఫైర్

2లో

ఢిల్లీలో నీట్ విద్యార్థుల ఆందోళనపై పోలీసుల లాఠీఛార్జ్

కేంద్ర ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండించిన సీఎం రేవంత్ రెడ్డి

ప్రశ్నిస్తున్న యువతపై దాడులు బీజేపీ భయానికి నిదర్శనమన్న సీఎం

కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్



నంది పత్రిక

మంగళవారం 21 - 07 -2026

# దశాబ్దాల మొండి సమస్యకు మంత్రి నారా లోకేశ్ శాశ్వత పరిష్కారం

రాష్ట్ర ఐటీ, విద్య శాఖ మంత్రి నారా లోకేశ్ శాశ్వత పరిష్కారం చూపారు. ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న పేదలకు యాజమాన్య హక్కులు కల్పించే ప్రక్రియను వేగవంతం చేశారు. ఇందులో భాగంగా, 'మన ఇల్లు మన లోకేశ్' కార్యక్రమం కింద రెండో విడతలో సుమారు 3,000 కుటుంబాలకు ఈ నెల 21, 22 తేదీల్లో శాశ్వత పట్టాలు పంపిణీ చేసేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.మంగళగిరి నియోజకవర్గంలోని కొండవాలు, అటవీ, దేవాలయ భూముల్లో వేలాది కుటుంబాలు దశాబ్దాలుగా ఇళ్లు నిర్మించుకుని నివసిస్తున్నాయి. అయితే, ఆ స్థలాలపై వారికి ఎలాంటి చట్టబద్ధమైన హక్కులు లేకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తమ ఆస్తులను పిల్లలకు బదిలీ చేయాలన్నా, అత్యవసరానికి రుణం పొందాలన్నా వీలుకాని దుస్థితి నెలకొంది. ఎన్నికల ప్రచారంలో ఈ సమస్యను గుర్తించిన లోకేశ్, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఆ మాట ప్రకారం, అధికారంలోకి వచ్చిన వెంటనే చర్యలు చేపట్టారు. ఈ ఏడాది ఏప్రిల్‌లోనే తొలి విడతలో భాగంగా రత్నాల చెరువు, యర్రబాలెం, నీరుకొండ వంటి ప్రాంతాల్లో 3,002 మందికి సుమారు రూ.1,000 కోట్ల విలువైన భూములపై శాశ్వత హక్కులు కల్పించారు.ప్రస్తుతం రెండో విడతలో భాగంగా మంగళగిరి డీజీపీ కార్యాలయం సమీపంలోని సీకే కన్వెన్షన్ హాలులో పట్టాల పంపిణీ కార్యక్రమం జరగనుంది. ఈ విడతలో అందించే పట్టాల మార్కెట్ విలువ కూడా సుమారు రూ.1,000 కోట్లు ఉంటుందని అంచనా.

**వివిధ కేటగిరీల కింద పట్టాల పంపిణీ:** సెక్షన్ 22ఏ సమస్యకు పరిష్కారం: మంగళగిరి, నవులూరు గ్రామాల్లోని కొన్ని సర్వే నంబర్ల భూములు సెక్షన్ 22ఏ(1)(ఇ) కింద నిషేధిత ఆస్తుల జాబితాలో ఉండటంతో 1,622 నివాస గృహాల రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి. ఈ నిషేధాన్ని తొలగిస్తూ, ఆర్డీవో ధ్రువీకరించిన 'ప్రాపర్టీ ఎంజాయ్‌మెంట్ సర్టిఫికెట్ల'ను మంత్రి లోకేశ్ లబ్ధిదారులకు అందజేయనున్నారు. స్టీల్ బ్రిడ్జ్ నిర్వాసితులకు పట్టాలు: అమరావతిలో బకింగ్‌హామ్ కాలువపై స్టీల్ బ్రిడ్జ్ నిర్మాణంతో నిర్వాసితులైన 81 మందికి పునరావాసం కింద ఆత్మకూరు లేఅవుట్‌లో ప్లాట్లను కేటాయించారు. వీరికి సంబంధించిన పట్టాలను కూడా ఈ కార్యక్రమంలో పంపిణీ చేయనున్నారు. 30 కింద క్రమబద్ధీకరణ: 150 చదరపు గజాల లోపు విస్తీర్ణంలో ఉన్న ప్రభుత్వ స్థలాలను క్రమబద్ధీకరిస్తూ 906 పట్టాలను సిద్ధం చేశారు. వీటిలో తాడేపల్లి మండలానికి 630, మంగళగిరి మండలానికి 276 పట్టాలు ఉన్నాయి. మొత్తంమీద, దశాబ్దాలుగా కాగితాలపై హక్కుల్లేక అభద్రతాభావంతో జీవిస్తున్న వేలాది కుటుంబాలకు మంత్రి లోకేశ్ చొరవతో శాశ్వత భరోసా లభించనుంది.

# తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్‌కు కొత్త రూపు..

ముఖ్యంగా తల్లీబిడ్డల అవసరాలకు అనుగుణంగా వాహనాల్లో చేసిన మార్పులను అధికారులు ఆయనకు వివరించారు. ఈ సేవలపై ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించేలా వాహనాలపై రూపొందించిన బ్రాండింగ్ నమూనాలను పరిశీలించి, వాటికి ఆమోదం తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవించిన బాలింతలను, వారి నవజాత శిశువులను, సహాయకులను ఉచితంగా, క్షేమంగా వారి ఇళ్లకు చేర్చడమే ఈ పథకం ప్రధాన లక్ష్యం. దీంతో పాటు, అధిక రక్తహీనతతో బాధపడే గర్భిణులు, ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న గర్భిణులను వైద్య పరీక్షల నిమిత్తం ఆసుపత్రులకు తీసుకురావడానికి కూడా ఈ వాహనాలను వినియోగించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 500 రాఖఎ/వీఖఎ వాహనాల ద్వారా అందించే ఈ సేవలతో ఏటా సుమారు 2.75 లక్షల మంది బాలింతలు లబ్ధి పొందనున్నారని ప్రభుత్వం అంచనా వేస్తోంది. ఈ కొత్త వాహనాల్లో ప్రయాణికుల భద్రత, సౌకర్యాలకు పెద్దపీట వేశారు. వెనుక సీట్లలో సైతం సీటు బెల్టులు, బాలింతలు సులభంగా ఎక్కి దిగేందుకు వీలుగా ఫుట్‌రెస్ట్, ఎయిర్ కండిషనింగ్ (ఏసీ), ఫస్ట్ ఎయిడ్ కిట్, అగ్నిమాపక పరికరాలు వంటివి ఏర్పాటు చేశారు. ప్రతి వాహనానికి జీపీఎస్ ట్రాకింగ్ వ్యవస్థను అనుసంధానించడం ద్వారా వాటి కదలికలను రియల్ టైమ్‌లో పర్యవేక్షించనున్నారు. వాహనాలపై అధికారిక స్టిక్కరింగ్ పూర్తి చేసి, త్వరలోనే రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఈ సేవలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య, ఆరోగ్య–కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి వీరపాండ్యన్, జాతీయ ఆరోగ్య మిషన్ (చీఎవీ) అధికారులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ట్రైనీఐపీఎస్.. ఆత్మహత్యాయత్నం

హైదరాబాద్‌లోని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ నేషనల్ పోలీస్ అకాడమీ (ఎస్‌వీపీఎన్‌పీఏ)లో శిక్షణ పొందుతున్న ఐపీఎస్ ట్రైనీ అధికారి ఉదయ్ కృష్ణారెడ్డి ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం తీవ్ర కలకలం రేపింది. తనతో పాటు శిక్షణ పొందుతున్న ఓ మహిళా అధికారిణిని లైంగికంగా వేధించారన్న ఆరోపణలపై కేసు నమోదైన మరుసటి రోజే ఈ ఘటన చోటుచేసుకుంది. మోతీనగర్‌లోని తన బంధువుల నివాసంలో ఉదయ్ కృష్ణారెడ్డి విషపూరిత పదార్థం సేవించి అపస్మారక స్థితిలోకి వెళ్లారు. బంధువులు వెంటనే అతడిని ఎస్‌ఆర్ నగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా, ప్రస్తుతం ఐసీయూలో చికిత్స పొందుతున్నారు.

**ఆరోపణలు అవాస్తవం అంటూ సోషల్ మీడియా పోస్ట్** ఆత్మహత్యాయత్నానికి పాల్పడటానికి ముందు ఉదయ్ కృష్ణారెడ్డి సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టారు. తనపై వచ్చిన ఫిర్యాదులు, పుకార్లన్నీ నిరాధారమైనవని, వాటిలో ఎలాంటి నిజం లేదని పేర్కొన్నారు. న్యాయవ్యవస్థపై తనకు పూర్తి నమ్మకం ఉందని, కచ్చితంగా న్యాయం గెలుస్తుందని విశ్వసిస్తున్నట్లు తెలిపారు. వాస్తవాలను నిర్ధారించుకున్న తర్వాతే వార్తలను ప్రసారం చేయాలని మీడియాను కోరారు.

**బాధితురాలి ఫిర్యాదులో తీవ్ర ఆరోపణలు** 30 ఏళ్ల మహిళా ఐపీఎస్ ట్రైనీ అధికారిణి ఆదివారం అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఉదయ్ కృష్ణారెడ్డిపై ఫిర్యాదు చేశారు. జూన్ 23 నుంచి జులై 10 మధ్య శిక్షణ సమయంలో అతను తనను లైంగికంగా వేధించాడని ఆమె ఆరోపించారు. వాట్సాప్ ద్వారా అసభ్యకర సందేశాలు పంపడం, తోటి ట్రైనీల ముందు తన గురించి తప్పుడు ప్రచారం చేయడం, మరో ట్రైనీతో తనకు లైంగిక సంబంధం అంటగట్టడం వంటివి చేశాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. తన ఫోన్ లాక్కుని, పాస్‌వర్డ్ చెప్పాలంటూ బెదిరించి, వ్యక్తిగత సందేశాలను చూశాడని ఆరోపించారు. అంతటితో ఆగకుండా తనకు తెలియకుండా తన ప్రైవేట్ వీడియోను రికార్డ్ చేసి, బ్లాక్‌మెయిల్ చేసే ఉద్దేశంతో దాన్ని తన భర్తకు పంపాడని ఆమె తన ఫిర్యాదులో వివరించారు. **పోలీసుల కేసు నమోదు.. దర్యాప్తు** బాధితురాలి ఫిర్యాదు మేరకు అత్తాపూర్ పోలీసులు ఉదయ్ కృష్ణారెడ్డిపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్‌ఎస్)లోని సెక్షన్లు 74, 75, 77, 78, 79, 127(2), 115(2), 351(2) లతో పాటు ఐటీ చట్టంలోని సెక్షన్లు 66జు, 67ఏ కింద కేసు నమోదు చేశారు. కేసు నమోదైన తర్వాత ఉదయ్ కృష్ణారెడ్డి పోలీస్ అకాడమీ నుంచి వెళ్లిపోయి బంధువుల ఇంట్లో ఆత్మహత్యకు ప్రయత్నించారు.

**కానిస్టేబుల్ నుంచి ఐపీఎస్ అధికారిగా..** ప్రకాశం జిల్లా ఊళ్లపాలెంకు చెందిన ఉదయ్ కృష్ణారెడ్డి ప్రస్థానం ఎంతో స్ఫూర్తిదాయకం. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని, 2013లో కానిస్టేబుల్‌గా పోలీసు శాఖలో చేరారు. ఐపీఎస్ కావాలనే లక్ష్యంతో 2018లో ఉద్యోగానికి రాజీనామా చేశారు. మూడుసార్లు విఫలమైనా పట్టువదలకుండా, నాలుగో ప్రయత్నంలో 780వ ర్యాంకు సాధించి ఇండియన్ రైల్వే మేనేజ్‌మెంట్ సర్వీస్ (ఐఆర్‌ఎంఎస్)కు ఎంపికయ్యారు. అయినా ఐపీఎస్ కావాలన్న కలను వదులుకోలేదు. శిక్షణలోనే మరోసారి ప్రయత్నించి గత ఏడాది సివిల్స్‌లో 350వ ర్యాంకు సాధించి ఐపీఎస్‌కు ఎంపికయ్యారు. ఆయన విజయంపై ఏపీ సీఎం చంద్రబాబు కూడా 'ఎక్స్' వేదికగా "ధైర్యం, అవిశ్రాంత శ్రమ ఉంటే ఏ కలా అసాధ్యం కాదు. ఉదయ్ కృష్ణారెడ్డి ప్రయాణం దీనికి నిదర్శనం" అని ప్రశంసించారు. ఇంతటి స్ఫూర్తిదాయక ప్రస్థానం ఉన్న అధికారిపై తీవ్రమైన ఆరోపణలు రావడం, ఆయన ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం ఐపీఎస్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. పోలీసులు ఈ కేసుపై దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# కేంద్రమంత్రి జేపీ నడ్డాతో కాక్రోచ్ జనతా పార్టీ నాయకుల భేటీ

నీట్–యూజీ 2026 ప్రశ్నాపత్రం లీకేజీతో పాటు పలు పరీక్షల్లో జరిగిన అవకతవకలపై ఆరోపణలు వెల్లువెత్తడంతో ఢిల్లీలో నిరసనలు ఉద్ధృతమయ్యాయి. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలనే డిమాండ్‌తో ఆందోళనలు కొనసాగుతున్న నేపథ్యంలో, కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నేతలు సోమవారం కేంద్ర మంత్రి జేపీ నడ్డాతో భేటీ అయ్యారు.సీజేపీ ప్రతినిధులు సౌరవ్ దాస్, అశుతోష్ రంకా ఢిల్లీలోని నడ్డా నివాసంలో సుమారు 10 నిమిషాల పాటు సమావేశమై, తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆయనకు అందజేశారు. ఈ సమస్యపై అంతర్గతంగా ఉన్నత స్థాయిలో చర్చిస్తామని మంత్రి హామీ ఇచ్చారని, అయితే ఎటువంటి నిర్దిష్ట హామీలు లభించలేదని సౌరవ్ దాస్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. తమ డిమాండ్లు నెరవేరే వరకు శాంతియుత పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం రోజే సీజేపీ 'పార్లమెంట్ ముట్టడి'కి పిలుపునివ్వడంతో జంతర్ మంతర్ వద్దకు విద్యార్థులు, యువత భారీగా చేరుకున్నారు. అక్కడి నుంచి పార్లమెంట్ వైపు దూసుకెళ్లేందుకు ప్రయత్నించిన నిరసనకారులను పోలీసులు అడ్డుకున్నారు. నిషేధాజ్ఞలు అమల్లో ఉన్నప్పటికీ ముందుకు వెళ్లేందుకు యత్నించిన ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు కొన్నిచోట్ల లాఠీఛార్జ్ చేయడంతో పాటు బాష్పవాయువును ప్రయోగించారు.

# క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లు

క్యూర్ పరిధిలో ప్లాట్ల కోసం ఆగస్టు 10వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మీ సేవ, వాట్సాప్, వెబ్‌సైట్‌లో వీటికోసం దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. రూ.10వేల టోకెన్ చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. డ్రా పద్ధతిలో లబ్దిదారుల ఎంపిక ఉంటుందని స్పష్టం చేశారు. డ్రాలో ఇల్లు రానివారి డబ్బులు వెంటనే చెల్లిస్తామని వెల్లడించారు. ఆయా ప్లాట్లు పదేళ్ల పాటు అమ్మరాదని.. అద్దెకు ఇవ్వరాదని షరతును విధిస్తామని అన్నారు. కుటుంబంలో ఒకరికి ఇళ్లకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. క్యూర్ పరిధిలో ఇల్లు, స్థలం లేనివారికి తొలివిడతలో ప్రాధాన్యం కల్పిస్తామని మంత్రి చెప్పుకొచ్చారు. లబ్దిదారుల పేరిట స్థలం రిజిస్ట్రేషన్ చేస్తామని తెలిపారు. స్థలంతో పాటు రూ.5లక్షల సబ్సిడీ అందజేస్తామని పేర్కొన్నారు. సోమవారం ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన వాట్సాప్ దరఖాస్తులు, ఇళ్ల బ్రోచర్‌లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడారు. వారికి స్థలం ఇవ్వడంతో పాటు రూ.5లక్షల సహాయం అందజేస్తామని మంత్రి పొంగులేటి వెల్లడించారు. పదేళ్ల వరకు ఇళ్లు అమ్ముకునే అవకాశం లేదని చెప్పుకొచ్చారు. మొదటి దశలో 16నియోజకవర్గాల్లో ఇస్తున్నామని.. త్వరలోనే మిగిలిన నియోజకవర్గాల్లో కూడా ఇళ్లు ఇస్తామని స్పష్టం చేశారు. ఆయా పార్టీలు, రాజకీయాలకు సంబంధం లేకుండా ఇళ్లను కేటాయిస్తామనిపేర్కొన్నారు. రాష్ట్రంలో రెండు లక్షల ఇందిరమ్మ ఇళ్లు పూర్తి అవుతున్నాయని ఇప్పటికే రెండు విడతల్లో ఏడు లక్షల ఇళ్లు మంజూరు చేశామని పేర్కొన్నారు. ఇప్పటి వరకు సొంత స్థలాలు ఉన్న వారికి ఇందిరమ్మ ఇళ్లు అందజేశామని వెల్లడించారు. ఇంటి స్థలంలేని పేదలకు కూడా వీటిని అందజేయాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి పొంగులేటి వివరించారు. లాభం, స్వార్థం లేకుండా పేదలకు ఇళ్లు నిర్మించి అందజేస్తున్నామని పేర్కొన్నారు. అజఖీఇ పరిధిలో ఇళ్లు కట్టించే పథకాన్ని ఈ రోజు ప్రారంభించామని తెలిపారు. ఇందుకోసం పదహారు నియోజకవర్గాల్లో స్థలాలు ఎంపిక చేశామని చెప్పుకొచ్చారు. 528 అడుగుల చదరపు మీటర్ల విస్తీర్ణంలో ప్లాట్లను నిర్మిస్తున్నామని వెల్లడించారు. కేసీఆర్ హయాంలో తప్పిదాలతో అప్పుడు కట్టిన ప్లాట్లు ఉపయోగపడకుండా పోయాయని చెప్పారు. నగరానికి దూరంగా 35 కిలోమీటర్ల దూరంలో కట్టడంతో పేదలు అక్కడకు వెళ్లలేదని తెలిపారు. చదరపు గజానికి లక్షల విలువ ఉండే కోర్ ప్రాంతంలో టవర్లు నిర్మించి పేదలకు ఇస్తామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. పేదలకు ఇళ్లు ఇస్తామంటే కొందరు హేళన చేశారని అన్నారు. ఈ పథకం ఫెయిల్ అయితే విమర్శించాలని కొందరు సంతోషపడ్డారని చెప్పుకొచ్చారు. రాష్ట్రానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నా పేదలకు ఇంటి కల నెరవేర్చాలని తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు. బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కూడా ఇలా ఇళ్లు కట్టించి ఇవ్వడం లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. గుడిసెలు లేని తెలంగాణ రాష్ట్రం తమ ప్రభుత్వం లక్ష్యమని మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు. ఆ లక్ష్యంతోనే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. నాలుగు దశాబ్దాల క్రితమే కాంగ్రెస్ ప్రభుత్వం ఒఎఉ ఇళ్లను నిర్మించిందని తెలిపారు. నగరంలో చాలాచోట్ల హౌసింగ్ బోర్డు కాలనీలు ఉన్నాయని ప్రస్తావించారు. ఎంత విలువైన భూమి అయినా పేదలకు ఇవ్వాలని తాము నిర్ణయించామని చెప్పుకొచ్చారు. పారదర్శకంగా ఇళ్ల కేటాయింపు జరుగుతోందని స్పష్టం చేశారు. ఇళ్ల కేటాయింపుల్లో రిజర్వేషన్లు అమలు చేస్తామని తెలిపారు. మొదటి విడతలో 16నియోజకవర్గాల్లో 7680 ఎ÷–లాట్లను నిర్మిస్తామని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. క్యూర్ పరిధిలోని ప్రజలకు మంత్రి పొన్నం ప్రభాకర్ శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లో స్థలం లేని పేదలు కిరాయి ఇళ్లలో ఉంటున్నారని తెలిపారు. అజఖీఇలో పేదలకు తమ ప్రభుత్వమే స్థలం ఇచ్చి ఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకునే పథకాన్ని ప్రారంభించామని వెల్లడించారు. గత ప్రభుత్వం హౌసింగ్ విభాగాన్నే రద్దు చేసిందని చెప్పుకొచ్చారు. తాము దాన్ని పునరుద్ధరించామని అన్నారు. బల్కంపేట ఎల్లమ్మ బోనాల ముందు అజఖీఇలో ఈ పథకం ప్రారంభించామని వెల్లడించారు. మళ్లీ వచ్చే బోనాల నాటికి ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని టార్గెట్‌గా పెట్టుకున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# ఏపీలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ప్రైవేటీకరణ చేస్తున్నారా?

రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత సులభతరం చేసేందుకే రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలను స్థాపిస్తున్నాం. ఇది ఎంతమాత్రమూ ప్రైవేటీకరణ కాదు" అని తేల్చిచెప్పారు. డాక్యుమెంట్ రైటర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, డాక్యుమెంట్ రైటర్ల ఉపాధికి ఇబ్బంది లేని విధంగా మార్గాలు చూపెడతామని చంద్రబాబు హామీ ఇచ్చారు. పాస్‌పోర్ట్ సేవా కేంద్రాల మాదిరిగానే ఈ కేంద్రాలు పనిచేస్తాయని, వాటి పనివిధానాన్ని ప్రజలకు వివరించాలని అధికారులకు సూచించారు. పాస్‌పోర్ట్ సేవా కేంద్రాల వల్ల ఆ ప్రక్రియ ఎంత సులువుగా మారిందో, రిజిస్ట్రేషన్ల ప్రక్రియ కూడా అదే విధంగా మారుతుందని ఆయన వివరించారు. కొంతమంది ఉద్దేశపూర్వకంగానే ఈ కేంద్రాలపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని చంద్రబాబు ఆరోపించారు. "వాస్తవాలను ప్రజలకు వివరించి, రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాల వల్ల కలిగే ప్రయోజనాలను తెలియజేయాల్సిన బాధ్యత అధికారులదే. ఇక డాక్యుమెంట్ రైటర్లు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. వారి ఉపాధికి ఎలాంటి నష్టం వాటిల్లకుండా ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తాం" అని భరోసా ఇచ్చారు.

**వివిధ అంశాలపై సీఎం కీలక ఆదేశాలు** సమీక్షలో భాగంగా పలు ఇతర అంశాలపైనా ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. 'దీపం-2.0' పథకం లబ్ధిదారులకు సబ్సిడీ చెల్లింపులను క్రమబద్ధంగా చేపట్టాలని, వీలైతే నిర్దిష్ట తేదీల్లో చెల్లింపులు చేసేలా చూడాలని సూచించారు. పౌరసరఫరాల, ఆర్థిక శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి, సాంకేతిక అంశాలను పరిశీలించి దీనిని అమలు చేయాలన్నారు. అదేవిధంగా, కేవలం ప్రభుత్వాన్ని, అధికారులను బద్నాం చేయాలనే ఉద్దేశంతో ప్రజాప్రయోజనం లేని ఫిర్యాదులు చేసే 'లిటిగెంట్ పిటిషనర్ల'ను గుర్తించి కౌన్సిలింగ్ ఇవ్వాలని చంద్రబాబు ఆదేశించారు. "రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి 81 మందిని గుర్తించాం. ఒక్కొక్కరు సగటున 246 పిటిషన్లు దాఖలు చేస్తున్నారు. వీరి వివరాలను జిల్లా కలెక్టర్లకు పంపాలి. ప్రజాప్రయోజనం ఉన్న పిటిషన్లను తప్పక పరిశీలించాలి, కానీ దురుద్దేశంతో వేసే వాటిని గుర్తించాలి" అని అన్నారు. ఆర్థికేతర ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని, ఆర్థికపరమైన సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని తెలిపారు. ఈ ఏడాది ఎల్ నినో ప్రభావంతో రాష్ట్రంలో 49 శాతం వర్షపాత లోటు ఉందని, దీని ప్రభావాన్ని తగ్గించేందుకు ప్రత్యామ్నాయ వ్యూహాలు అన్వేషించాలని సీఎం సూచించారు. రైతుల్లో అవగాహన కల్పించి, మెట్ట పంటల సాగును ప్రోత్సహించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# ఢిల్లీలో విద్యార్థులపై లాఠీఛార్జ్..

నీట్–యూజీ 2026 పరీక్ష నిర్వహణలో చోటుచేసుకున్న అవకతవకలపై దేశ రాజధాని ఢిల్లీలో నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పోలీసుల చర్యను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. శాంతియుతంగా ఆందోళన నిర్వహిస్తున్న వారిపై లాఠీఛార్జ్ చేయడం, బాష్పవాయువు ప్రయోగించడం అత్యంత దారుణమని ఆయన పేర్కొన్నారు. ఈ విషయంలో విద్యార్థులకు ఆయన తన పూర్తి మద్దతు ప్రకటించారు.సోషల్ మీడియా వేదికగా స్పందించిన రేవంత్ రెడ్డి, విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టిన కేంద్ర ప్రభుత్వం, ఇప్పుడు వారి గొంతు నొక్కేందుకు పోలీసు బలగాలను ప్రయోగిస్తోందని ఆరోపించారు. "నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పడిన ప్రతి దెబ్బ.. ప్రశ్నలన్నా, నిజమన్నా బీజేపీకి ఉన్న భయాన్ని బహిర్గతం చేస్తోంది. నీట్ కుంభకోణంపై కేంద్రం ప్రభుత్వం జవాబుదారీతనం వహించాలి. దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థులకు నేను ఎల్లప్పుడూ అండగా ఉంటాను" అని తన పోస్ట్‌లో పేర్కొన్నారు.పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తొలిరోజైన సోమవారం, కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో విద్యార్థులు 'ఛలో పార్లమెంట్' కార్యక్రమాన్ని చేపట్టారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ)లో సమూల సంస్కరణలు తీసుకురావాలని డిమాండ్ చేస్తూ వారు పార్లమెంట్ వైపు ర్యాలీగా వెళ్లేందుకు ప్రయత్నించారు. అయితే, అనుమతి లేదంటూ పోలీసులు వారిని అడ్డుకోవడంతో అక్కడ ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీఛార్జ్ చేయడంతో పాటు టియర్ గ్యాస్ ప్రయోగించారు. ఈ ఘటనలో పలువురు విద్యార్థులకు గాయాలయ్యాయి.

# చలో పార్లమెంట్ ఉద్రిక్తం



దేశ రాజధానిలోని జంతర్ మంతర్ వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. నీట్–యూజీ పరీక్షల అక్రమాలు, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా డిమాండ్‌తో కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో జంతర్ మంతర్ వద్ద చేపట్టిన 'చలో పార్లమెంట్' కార్యక్రమం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. సీజేపీ మద్దతు దారులు బారికేడ్లను తోసుకొని పార్లమెంట్‌లోకి దూసుకెళ్లేందుకు ప్రయత్నించారు. వారిని అడ్డుకునేందుకు పోలీసులు టియర్ గ్యాస్ ప్రయోగించి ఆందోళనకారులను చెదరగొట్టారు. సోమవారం పార్లమెంట్ మార్చ్ సందర్భంగా కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) కార్యకర్తలు, మద్దతుదారులు జంతర్ మంతర్ వద్దకు భారీగా చేరుకున్నారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి వేలాది మంది విద్యార్థులు కూడా హాజరయ్యారు. దీంతో ఆ ప్రాంతంలో భద్రతా దళాలు పెద్దఎత్తున మోహరించాయి. దీంతో ఢిల్లీలోని పార్లమెంట్ వద్ద హైటెన్షన్ వాతావరణం నెలకొంది. రైసినా రోడ్డు మార్గంలో ఈ ఘటన జరిగింది. పార్లమెంట్‌కు సుమారు 200 మీటర్ల దూరంలో ఆందోళనకారుల్ని పోలీసులు అడ్డుకున్నారు. జంతర్ మంతర్ నుంచి సీజేపీ.. పార్లమెంట్ మార్చ్ చేపట్టిన విషయం తెలిసిందే. ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియా వద్ద ఆందోళనకారులపై టియర్ గ్యాస్ ప్రయోగించారు. సీజేపీ కార్యకర్తలను చెదరగొట్టే ఉద్దేశంతో టియర్ గ్యాస్‌ను ప్రయోగించారు. సన్‌సద్ మార్గ్ రోడ్డులో వస్తున్న ఆందోళనకారుల్ని కూడా పోలీసులు అడ్డుకున్నారు. సన్‌సద్ మార్గ్ పోలీసు స్టేషన్ వద్ద బారికేడ్లు పెట్టి నిరసనకారుల్ని ముందుకు కదలకుండా చేశారు. అయినా తోసుకుని రావడంతో భద్రతా బలగాలు లాఠీఛార్జ్ చేశాయి. ఆ ఘర్షణలో కొందరు ఆందోళనకారులు గాయపడ్డారు. సైట్ వద్దే వారికి ప్రథమ చికిత్స అందించారు. వికాస్ మార్గ్‌లోని ఐటీవో వద్ద కూడా నిరసనకారులను బ్లాక్ చేశారు. ఐటీవో, సెంట్రల్ ఢిల్లీ రూట్లో ఇది కీలకమైన ప్రదేశం. పార్లమెంట్, జంతర్ మంతర్ ఈ మార్గంలోనే ఉన్నాయి. పార్లమెంట్ స్ట్రీట్ వద్ద వేల సంఖ్యలో సీజేపీ కార్యకర్తలు చేరుకున్నారు. వారిపై లాఠీఛార్జ్ జరిగినట్లు తెలుస్తోంది. బారికేడ్లను తొలగించేందుకు నిరసనకారులు ప్రయత్నించారు. పోలీసులకు, సీజేపీ కార్యకర్తలకు గాయాలయ్యాయి. సుమారు 15 మంది ఆందోళనకారు లను అదుపులోకి తీసుకున్నారు. ర్యాలీ ప్రారంభమైన వెంటనే నిరసనకారులను భద్రతా బలగాలు అడ్డుకున్నాయి. ఈ సందర్భంగా భద్రతా సిబ్బంది, సీజేపీ కార్యకర్తల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో వారిని చెదరగొట్టేందుకు భద్రతా దళాలు లాఠీఛార్జ్ చేశాయి. పలువురిని అరెస్టు చేశారు. మరోవైపు, ఇప్పటికే పార్లమెంట్‌కు వెళ్లే అన్ని మార్గాలను అధికారులు మూసివేశారు. జంతర్ మంతర్‌తో పాటు పటేల్ చౌక్, పార్లమెంట్ స్ట్రీట్, రైల్ భవన్ ప్రాంతాలను తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ముందస్తు చర్యల్లో భాగంగా ఐదు మెట్రో స్టేషన్లను కూడా మూసివేశారు. అలాగే సెంట్రల్ ఢిల్లీలోని కొన్ని ప్రాంతాల్లో మొబైల్ ఇంటర్నెట్‌ను నిలిపివేశారు. పార్లమెంట్ సమావేశాల ప్రారంభం రోజున తలపెట్టిన ఈ మార్చ్‌కు పోలీసులు అనుమతి నిరాకరించారు. ఎక్కడికక్కడ విద్యార్థులను అడ్డుకొనేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినప్పటికీ.. భారీ సంఖ్యలో నిరసనకారులు బారికేడ్లను దాటుకొని పార్లమెంట్ వైపు ర్యాలీగా వెళ్లేందుకు ప్రయత్నించారు. దాంతో వారిని చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీఛార్జి చేశారు. భాష్పవాయువు గోళాలను ప్రయోగించారు. కొందరిని అదుపులోకి తీసుకున్నారు. దీంతో ఆ ప్రాంతమంతా తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ క్రమంలో పలువురు పోలీసులకు గాయాలైనట్లు సమాచారం.

# సజావుగా పార్లమెంట్ సమావేశాలు సాగాలి

సోమవారం పార్లమెంట్ దగ్గం మీడియాతో ప్రధాని మాట్లాడారు. భారత అంతరిక్ష ప్రస్థానంలో కీలక ఘట్టం ఆవిష్కృతమైందని ఉద్ఘాటించారు. భారతదేశ యువత అంతరిక్షంలోకి దూసుకుపోయిందని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. విక్రమ్–1 విజయం వెనుక యువత పాత్ర కీలకమని తెలిపారు. స్కైరూట్ విజయవంతం అవడం దేశానికి గర్వకారణమని పేర్కొన్నారు. అదే సమయంలో అంతరిక్ష రంగ స్టార్టప్ స్కైరూట్ 'విక్రమ్–1' ప్రయోగం విజయవంతం అవడంపై ప్రధాని హర్షం వ్యక్తం చేశారు. 28 ఏళ్ల సగటు వయసున్న ఆవిష్కర్తలదే ఈ ఘనత అని కొనియాడారు. 'ఏడాది కాలంలో ఎన్నో గొప్ప విషయాలు జరిగాయి. అంతరిక్షంతో సహా వేదిక ఏదైనా.. మనం సాధించిన విజయాలు దేశానికి గర్వకారణం. గత సంవత్సరం వర్షాకాల సమావేశాలకు ముందు ఒక భారతీయ పౌరుడు శుభాంశు శుక్లా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి చేరుకున్నారు. ఇప్పుడు ఒక భారతీయ స్టార్టప్ స్కైరూట్ అద్భుతమైన ఘనత సాధించిందని మోదీ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీకి పరోక్షంగా చురకలంటించారు. భారత యువత అంతరిక్షంలో ఒక కొత్త ప్రయాణాన్ని ప్రారంభించారు. ప్రపంచంలోని కొన్ని దేశాల్లో మాత్రమే ఇలాంటి ప్రైవేటు సంస్థలు ఉన్నాయి. స్కైరూట్ స్టార్టప్ బృందం సగటు వయసు 28 ఏళ్లని నాకు తెలిసింది. ఇక్కడ నేను 56 ఏళ్ల యువకుడి గురించి మాట్లాడటం లేదని పరోక్షంగా రాహుల్‌ను ఉద్దేశించి మోదీ అన్నారు. యువత సాధించిన ఈ విజయం యాదృచ్ఛికం కాదు. మన దేశ యువత సామర్థ్యం, ఆకాంక్షలు అంతరిక్షం వలే హద్దుల్లేనివని చెప్పే సందేశం ఇదని ప్రధాని ప్రశంసించారు. రాజస్థాన్‌లో అతిపెద్ద ఆయిల్ రిఫైనరీని దేశానికి అంకితం చేశామని వెల్లడించారు. ఒక సెమీ కండక్టర్ ప్లాంట్, గ్రీన్ హైడ్రోజన్ రైలును ప్రారంభించామని తెలిపారు. యుద్ధంతో చాలా దేశాలకు నష్టం జరుగుతోందని చెప్పారు. చమురు ధరలు అమాంతం పెరుగుతు న్నాయని తెలిపారు. 7.7శాతం గ్రోత్‌రేట్ భారత్ నమోదు చేస్తోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. పార్లమెంటు వర్షాకాల సమావేశాల ప్రారంభానికి ముందు ప్రధాని నరేంద్రమోదీ దేశ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. 'వర్షాకాలం, వర్షాకాల సమావేశాలు.. ఈ రెండు చురుగ్గా ఉంటే ఫలితాలు గొప్పగా ఉంటాయి. అప్పుడే దేశం సంక్షేమంగా ఉంటుంది. అందుకే ఈ రెండూ మెరుగ్గా ఉండాలని కోరుకుంటున్నాను' అని మోదీ తెలిపారు. గందరగోళ పరిస్థితులకు తావులేకుండా పార్లమెంట్ ఉభయ సభల్లో చర్చలు జరగాలని ఆకాంక్షించారు.

# హంద్రీనీవాపై వైసిపి నేతల రాజకీయం

గత ప్రభుత్వంలో గంప మట్టి కూడా ఎత్తివేయని వైసీపీ నాయకులు.. హంద్రీనీవా గురించి మాట్లాడటం సిగ్గుచేటని మండిపడ్డారు. హంద్రీనీవా ప్రాజెక్టు పొడవునా ఉన్న చెరువులను ఎమ్మెల్యేలు పరిటాల సునీత, ఎంఎస్ రాజు, ధర్మవరం టీడీపీ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ పరిశీలించారు. హంద్రీనీవా ప్రాజెక్టు పరిరక్షణ పేరుతో ఆదివారం ఆ కాలువను వైసీపీ నేతల బృందం పరిశీలించిన విషయం తెలిసిందే. హంద్రీనీవా కాలువల పరిశీలన పేరుతో వైసీపీ నేతల బృందం పర్యటనపై టీడీపీ నేతలు మండిపడు తున్నారు. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ.. హంద్రీనీవా లైనింగ్ పనులలో ఎక్కడ నాసిరకం పనులు జరిగాయని, ఏ కాంట్రాక్టర్ చేశాడో చెప్పండని నిలదీశారు. నాసిరకం పనులు చూపితే అదే కాంట్రాక్టర్‌తో పనులను సరిచేయిస్తాం. క్షేత్రస్థాయిలో వైసీపీ నాయకులు నీటితో నిండిన చెరువులను చూసి ఆత్మవిమర్శ చేసుకోండని అంటూ ఎమ్మెల్యే హితవు పలికారు. వైసీపీలో రాజకీయ అనుభవం ఉన్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి లాంటి నేతలు.. కూటమి ప్రభుత్వ అభివృద్ధిని ప్రశంసిస్తున్నారని తెలిపారు. వైసీపీ.. పార్టీ మనుగడ కోసం పొరుగు జిల్లాల నుంచి నేతలను పిలిపించుకొని కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు.

# త్రిపుర డీజీపీ ఆత్మహత్య.. పోలీసు హెడ్‌క్వార్టర్స్‌లో తీవ్ర కలకలం

అనురాగ్ సోమవారం ఆత్మహత్య చేసుకున్నారు. అగర్తలలోని రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయంలోని తన ఛాంబర్‌లోనే ఆయన తుపాకితో కాల్చుకుని బలవన్మరణానికి పాల్పడినట్లు ప్రాథమికంగా తెలుస్తోంది. డీజీపీ అనురాగ్ తన కార్యాలయంలోని బాత్రూంలో తీవ్ర గాయాలతో అపస్మారక స్థితిలో పడి ఉండటాన్ని సిబ్బంది గుర్తించారు. హుటాహుటీన ఆయన్ను సమీపంలోని ఆసుపత్రికి తరలించగా, అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఆయన తుపాకీతో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. అయితే, ఈ అఘాయిత్యానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. ఈ ఘటనపై త్రిపుర ప్రభుత్వం కానీ, పోలీసు ఉన్నతాధికారులు కానీ ఇప్పటివరకు ఎటువంటి అధికారిక ప్రకటన విడుదల చేయలేదు. విషయం తెలుసుకున్న ముఖ్యమంత్రి మాణిక్ సాహా వెంటనే పోలీసు హెడ్‌క్వార్టర్స్‌కు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.

నంది పత్రిక

మంగళవారం 21 - 07 -2026

# కలలపై రాజీ పడొద్దు.. లక్ష్యం చేరేవరకు పట్టుదలతో శ్రమించండి..!!





## విద్యార్థులకు పిలుపునిచ్చిన జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్.చెరుకూరి

## సైనింగ్ స్టార్ - 2026 అవార్డు క్రింద ఒక్కొక్కరికీ రూ. 20 వేలు చొప్పున బహుకరణ

## జిల్లాలో 33 మంది ఇంటర్, 248 మంది టెన్త్ విద్యార్థులకు కలిపి మొత్తం మొత్తం రూ.56,20,000 లు విడుదల

**కడప బ్యూరో చీఫ్, జూలై 20 నంది పత్రిక:** విద్యార్థులు తమ కలలు, జీవిత లక్ష్యాలపై ఎప్పుడూ రాజీ పడకుండా, అవి నెరవేరే వరకు నిరంతరం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పిలుపునిచ్చారు. సోమవారం కడపలోని మాధవి కన్వెన్షన్ హాలులో.. 2025-26 విద్యా సంవత్సరంలో 10వ తరగతి, ఇంటర్మీడియట్ లో జిల్లా స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు షైనింగ్ స్టార్స్-2026 పేరుతో రాష్ట్ర ప్రభుత్వం రూ. 20 వేల నగదు బహుమతి, సర్టిఫికేట్, మెడల్స్ బహుకరించి.. సత్కారంచే కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి తోపాటు రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్.ఎస్. భావన, ఎమ్మెల్సీ ఎం.వి. రామచంద్రారెడ్డి, రాష్ట్ర షేక్ డెవెలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ వి.ఎస్. ముక్తియార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డి. భానుప్రకాశ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "షైనింగ్ స్టార్స్-2026" అవార్డులు విద్యార్థుల ఉన్నత చదువులు, ఉజ్వల భవిష్యత్తుకు ప్రోత్సాహాన్ని అందిస్తాయన్నారు. ప్రపంచంలో ప్రతి ఒక్కరికీ ఒక్కో ప్రతిభ ఉందని, ఆశయం ఏదైనా కావచ్చని, ఆ రంగంలో నిష్ణాతులుగా ఎదిగి ప్రపంచ చరిత్రలో మన పేరు లిఖించబడాలి అన్న ఆశయంతో ముందుకు సాగాలన్నారు.

లక్ష్యాన్ని నిర్దేశించుకోవడం కష్టం కాదని, లక్ష్యాన్ని చేరుకోవడంలో ప్రణాళిక ప్రకారం, దృఢ సంకల్పంతో అడుగులేయలన్నారు. ఈ ఆశయ సాధనలో మీరంతా మొదటి మెట్టు ఎక్కరన్నారు. ఈ రోజు విద్యార్థుల అభ్యసనం, కృషి, పట్టుదల ఆశయాలకు రెక్కలు వచ్చిన రోజుగా ఆయన అభివర్ణించారు. మన విజయానికి చేయుతను ఇచ్చిన వారిని భవిష్యత్తులో ఎన్నడూ మారువకూడదన్నారు. మీ లక్ష్యాలను ఎప్పుడు కూడా.. వెనుకంజలో నడిపించకూడదు అని సూచించారు. అదే విధంగా ఈ రోజు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి లోకేష్ ఆలోచించి.. పిల్లలో ప్రతిభను వెలికి తీయాలి, వాళ్లని ప్రోత్సహించాలి, వెన్ను తట్టి లేపాలన్ని సదుద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని చెప్పారు.సమాజంలో నేడు ఎంతో పోటీ ఉందని, పిల్లల్లో కూడా ఒక్కొక్కరిలో ఒక్కొక్క రకమైన ప్రతిభ దాగి వుంటుందన్నారు. పిల్లల్లో ఉన్న ప్రతిభను తల్లిదండ్రులు గుర్తించాలన్నారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల అభీష్టాన్ని గుర్తెరిగి, వారిలోని నైపుణ్యాలను వెన్ను తట్టి లేపి ప్రోత్సహించాలన్నారు. ఒక ఐఏఎస్ అధికారి తొలి ప్రయత్నంలో విఫలమైనా, రెండోసారి మరో ప్రభుత్వ ఉద్యోగం వచ్చినా అక్కడితో ఆగకుండా, తన అసలు లక్ష్యమైన ఐఏఎస్ సాధించేందుకు ఏడాది పాటు ప్రతిరోజూ 15 నుంచి 19 గంటలు కష్టపడి చివరకు విజయం సాధించారని సబ్ కలెక్టర్ భావన ను ఉదాహరణగా వివరించారు. జీవితంలో మధ్యలో లభించే విజయాలతో సంతృప్తి చెందకుండా, అసలు లక్ష్యాన్ని చేరుకునే వరకు పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు.పాఠశాల లేదా కళాశాలలో మొదటి ర్యాంకు సాధించడం విజయమే అయినప్పటికీ, దానినే అంతిమ గమ్యంగా భావించకూడదన్నారు. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని నిరంతరం శ్రమిస్తేనే గొప్ప విజయాలు సాధించగలరని చెప్పారు. ఒకరి విజయం మరెందరికో స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు. విద్యార్థులు తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్ణయించుకుని, వాటి సాధనకు పకడ్బందీ ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, అనుభవజ్ఞుల సలహాలు తీసుకుంటూ ఒక్కో మెట్టు ఎక్కుతూ ముందుకు సాగాలని చెప్పారు. లక్ష్యాన్ని మనసులోనే దాచుకోకుండా, దాన్ని సాధించేందుకు అవసరమైన సహాయాన్ని తీసుకోవడంలో ఎలాంటి సంకోచం అవసరం లేదన్నారు.మీ కల మీదే... దానిని నిజం చేయాల్సిన బాధ్యత కూడా మీదే. ఎప్పటికీ ఓటమిని అంగీకరించొద్దు. 'నెవర్ గివ్ అప్' అనే తత్వంతో ముందుకు సాగండి" అని విద్యార్థులకు కలెక్టర్ సూచించారు.విద్యకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, విద్యార్థుల భవిష్యత్తు, ఉన్నత విద్య, ఉద్యోగావకాశాల కోసం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. "విద్యార్థులే దేశ భవిష్యత్తు. మీ కలలను నిజం చేసుకుని సమాజానికి ఆదర్శంగా నిలవాలి" అని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.మనం ఎప్పుడూ నిత్య విద్యార్థిని అనే భావనతో ముందుకు సాగాలన్నారు. మన ఇంటి కోసం, మన సొంతం కోసమే కాకుండా.. మనతో పాటు సమాజం కోసం కూడా పాటుపడుతూ.. దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలన్నారు. మనతో పాటు మన ఇల్లు, మన గ్రామం, మన జిల్లా అనే దృక్పథంతో నడవాలన్నారు. విద్యార్థుల విద్య పరంగా ప్రోత్సాహన్నే కాకుండా వారి ఆరోగ్యంపై కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలను అందుకుంటూ.. దేశానికే స్ఫూర్తిదాయకంగా జిల్లాలో అమలు చేస్తున్న "స్మార్ట్ కిచెన్ వ్యవస్థ" ద్వారా విద్యార్థులకు సంపూర్ణ ఆరోగ్యకరమైన స్వచ్ఛమైన రుచికరమైన మధ్యాహ్నం భోజనాన్ని అందిస్తున్నామన్నారు. ఈ స్మార్ట్ కిచన్ వ్యవస్థ నిర్వహణపై విద్యార్థులు, తల్లిదండ్రులు వారి అభిప్రాయాలను కూడా తెలియజేయాలన్నారు. స్మార్ట్ కిచెన్ ద్వారా అందించే.. మధ్యాహ్న భోజనాన్ని సద్వినియోగం చేసుకుంటూ వారి ఆరోగ్యాన్ని మరింత కాపాడుకుంటూ.. వారి లక్ష్యాల వైపు అడుగులు వేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఎమ్మెల్సీ ఎం.వి. రామచంద్రారెడ్డి మాట్లాడుతూ... మనం ఎదుగుతూనే మన సమాజంలో తోటి వారి ఎదుగుదలను కూడా ఆకాంక్షించే.. మనస్తత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. సమాజంలో ఇంకనూ అభివృద్ధి చెందాల్సిన వారు ఎంతో మంది ఉన్నారని, వారి బంగారు భవిష్యత్తుకు సహకారం అందించాలన్నారు. జిల్లాలో 10వ తరగతి, 12వ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి షైనింగ్ స్టార్స్ గా అత్యుత్తమ ప్రతిభ కలిగిన విద్యార్థులుగా అవార్డులు అందుకున్న వారు.. భవిష్యత్తులో ఉన్నత విదులతో పాటు, అత్యున్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. సబ్ కలెక్టర్ భావన మాట్లాడుతూ... తల్లిదండ్రుల ఆశలను, కలలను సఫలీకృతం చేస్తున్న విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తున్నానన్నారు. రాష్ట్ర.ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తూ... షైనింగ్ స్టార్స్ అవార్డులను అమలు చేయడం గర్వించదగ్గ విషయం అన్నారు. విద్యార్థులను ప్రోత్సహించడమే కాకుండా వారి విద్యకు ఆర్థిక చేయూతను ఇవ్వడం అభినందనీయం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య విధానంలో సమూలమైన మార్పులతో విద్యాభివృద్ధికి దోహదపడుతోందన్నారు.చిన్నప్పటి నుండి కూడా ఇప్పటికే ఎన్నో లక్ష్యాలను ఛేదించి విజయాలను అందుకుని ఉంటారని.. అక్కడక్కడా ఎదురయ్యే ఓటములను గుణపాఠాలుగా గుర్తించి చక్కటి భవిష్య ప్రణాళికతో ప్రభుత్వం అందించే సహాయ సహకారాలను అందుకోవాలన్నారు. పాఠశాల విద్య ఆర్జేడీ కె. శ్యామియేలు మాట్లాడుతూ... తల్లిదండ్రులు మనకు అందించిన అవకాశాలను గుర్తెరిగి మన విద్యా, ప్రతిభ ద్వారా వారి గౌరవాన్ని మరింత పెంచేలా విలువలతో కూడిన విద్యను అభ్యసిస్తూ భవిష్యత్తులో ఉన్నత పదవులు, అధికారాలను అధిరోహించాలని విద్యార్థులను కోరారు.ఆర్ఐఓ & డివిఎవో ప్రకాష్ రావు పట్నాయక్ మాట్లాడుతూ.. విద్యార్థులకు మార్కులు ముఖ్యం కాదని, నిరంతర కొత్త విషయాలు నేర్చుకోవడంతో ఉన్నత స్థానాన్ని అధిరోహించారని, విద్యార్థులు కూడా అలాంటి గుణాన్ని అలవర్చుకుంటే ఏదైనా సాధించగలుగుతామన్నారు. తల్లిదండ్రులు విద్యార్థుల మనస్సును అర్థం చేసుకోవాలన్నారు. మీ లక్ష్యాలను వారిపై రుద్దకుండా వారి యొక్క లక్ష్యాలను సాదించడంలో తోడ్పాటును అందించాలన్నారు. ఏపిసి బి.అనురాధ మాట్లాడుతూ.. మానవతా విలువలను కోల్పోకుండా సమాజాన్ని గౌరవిస్తూ.. సమాజం కోసం, మన తల్లిదండ్రుల కలలను సాకారం చేసే దిశగా... అడుగులేయలన్నారు. కలెక్టర్ ఆధ్వర్యంలో ఒక మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన విద్యాశాఖ వారికి, అవార్డు పొందిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం వైఎస్ఆర్ కడప జిల్లాలో 10వ తరగతిలో 248 మంది, ఇంటర్మీడియట్ లో 33 మంది అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన మొత్తం 281 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 20వేలు చొప్పున మంజూరైన రూ. 56,20,000 ల మెగా చెక్కును, ప్రశంసా పత్రాలు, మెడల్ లను జిల్లా కలెక్టర్, ముఖ్య అతిధులతో కలిసి.. విద్యార్థులకు అందజేశారు.

అంతకుముందుగా షైనింగ్ స్టార్ అవార్డు పొందిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కార్యక్రమంలో తమ మనోభావాలను పంచుకొని... ప్రతిభ గలిగిన విద్యార్థులను వెన్ను తట్టి ప్రోత్సహించడంతోపాటు, విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషి పై తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు.

ఈ కార్యక్రమంలో ఉప విద్యాశాఖ అధికారులు రాజగోపాల్ రెడ్డి, శివ ప్రసాద్, నాగయ్య, కళాశాలల ప్రిన్సిపాళ్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, లెక్చరర్లు, ఉపాధ్యాయులు, ఎంఈఓలు, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినికి ఇచ్చిన హామీని నెరవేర్చిన మంత్రి ఎన్ఎండి ఫరూక్




### కలెక్టర్, ఎమ్మెల్సీ సమక్షంలో నందిగ్రామ సమంత కు 3 గ్రాముల బంగారు కమ్మలను అందజేసిన మంత్రి ఫరూక్

**నంద్యాల సిటీ బ్యూరో జూలై 20 ( నంది పత్రిక )** రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ విద్యార్థులలో పోటీ తత్వాన్ని పెంచేందుకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు. 2026 మార్చిలో జరిగిన పదవ తరగతి పరీక్షల్లో 585 మార్కులకు పైగా సాధించే ప్రభుత్వ, ఎయిడెడ్, మున్సిపల్, కస్తూర్బా పాఠశాలల నంద్యాల బాలికలలో ఒకరికి 3 గ్రాముల బంగారం బహూకరిస్తామని ఈ ఏడాది ఫిబ్రవరిలో మంత్రి గారు ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ హామీ మేరకు, నంద్యాల ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో చదివి, పదవ తరగతి ఫలితాలలో 589 మార్కులతో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన నందిగ్రామ సమంత అనే విద్యార్థినికి మంత్రి ఫరూక్ హామీ ఇచ్చిన బంగారాన్ని అందజేశారు. ఈరోజు నంద్యాల చాబోలు రోడ్డులోని ఏఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించిన ఒక కార్యక్రమంలో, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గారు మరియు ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ్‌గోపాల్ రెడ్డి గారి సమక్షంలో మంత్రి ఎన్ఎండి ఫరూక్ గారు విద్యార్థిని సమంత కు 3 గ్రాముల బంగారు కమ్మలను అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థినులు చదువులో రాణించాలనే ఉద్దేశంతోనే ఈ బహుమతిని ప్రకటించామని, సమంత లాంటి విద్యార్థినులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీఈవో జనార్దన్ రెడ్డి, ఉర్దూ డిఐ అస్మద్దీన్, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.




## చిన్న వర్షానికే బురదమయం.. సర్వరఖాన్‌పేట ఉర్దూ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల అవస్థలు



**ఖాజీపేట, నంది పత్రిక ప్రతినిధి:** వైఎస్సార్ కడప జిల్లా ఖాజీపేట మండలం పుల్లూరు గ్రామ పంచాయతీ పరిధిలోని లిసర్వరఖాన్‌పేట ఉర్దూ ప్రాథమిక పాఠశాల (1 నుంచి 5వ తరగతి)లికి వెళ్లే రహదారి చిన్నపాటి వర్షానికే బురదమయంగా మారుతోంది. రోడ్డంతా వర్షపు నీరు నిలిచిపోవడంతో విద్యార్థులు బురదలోనే నడుచుకుంటూ పాఠశాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా 1 నుంచి 5వ తరగతి వరకు చదువుతున్న చిన్నారులు ప్రతిరోజూ ఈ దారిలోనే పాఠశాలకు వెళ్లాల్సి రావడంతో జారి పడే ప్రమాదం నెలకొంది. తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తుండగా, గ్రామస్థులు కూడా ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రహదారిని తక్షణమే మరమ్మతు చేయడంతో పాటు శాశ్వతంగా సీసీ రోడ్డు నిర్మించి చిన్నారులకు సురక్షితమైన దారి కల్పించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## జులై 20 నుండి 31 వరకు పెన్ డౌన్ సామూహిక రిలే నిరాహార దీక్షలు...



**నందిని ప్రతినిధి, జూలై 20, కడప జిల్లా.** దస్తావేదన అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ స్టాంపుల ప్రైవేటీకరణ, స్టేషన్ సేవా కేంద్రాల ఏర్పాటు ఉపసంహరించుకోవాలని

జీ. ఓ మ శీ. యాస్. నెంబర్ 396 రద్దు చేయాలి. ప్రజల ఆస్తులకు భద్రత కల్పించాలి. ఉపాధ్యక్షుడు గుంటి వేణుగోపాల్ మాట్లాడుతూ దస్త వేజ్ లేఖరులకు లైసెన్సులు పునరుద్ధించాలి. జీవో నెంబర్ 369 ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఓబులేసు మాట్లాడుతూ స్టాంప్ వైన్డర్లు, డిటిపి, ఆపరేటర్ల జీవనోపాధి కాపాడాలని వారు అన్నారు. రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ 296 జీవోని తక్షణమే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. 396 జీవోని రద్దు చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాం. డాక్యుమెంట్ కొనుక్కున్నటువంటి వ్యక్తి సరైనటువంటి అవగాహన లేక ప్రజలు తికమకపడుతూ నేను ఎవరి దగ్గర కొన్నాను డాక్యుమెంటు. దాంట్లో పేర్లు ఏమున్నాయి ఎవరి పేరు ఉంది ఎవరి పేరు లేదు అని అడిగి తెలుసుకోడానికి కొంత సమయం పడుతుందని. 396 జీవోలు తక్షణమే రద్దు చేయాలని. అధ్యక్షులు ఉపాధ్యక్షులు సంజీవ రాయుడు, తిరువరెడ్డి మాధవ్ కే ఓబులేష్, బి శంభు, బి సాయి స్వరూప్, బి చంద్రమోహన్, ఎస్ షంషీర్ హుస్సేన్, తోట రామిరెడ్డి, తులసి రామయ్య, వై శ్రావణ్ కుమార్, బి ఓబుల కొండయ్య. మేము డాక్యుమెంట్ రైటర్ దగ్గర పని చేసుకుంటూ కాలం గడుపుతున్నాము. భువన ఉపాధి పోతుంది కదా ఈ 369 జీవోతో అని రామకృష్ణారెడ్డి వెంట ఉండి ప్రభుత్వానికి ప్రజలకు మేము వారధిగా పనిచేస్తున్నామే కానీ ఎవరిని మేము మనసు నొప్పించకుండా ఎవరైతే డాక్యుమెంట్ మా దగ్గరికి తీసుకు కొని వస్తారు. దాంట్లో ఉన్నటువంటి ఒక సమాచారం అంతా కూడా మేము దగ్గరుండి ఆ వ్యక్తికి వివరంగా చెప్తున్నాము. ఆ డాక్యుమెంట్ లో ఉన్నటువంటి ఒక తండ్రి పేరు కుమారుడు పేరు ఎవరి దగ్గర కొన్నారు వారి పేరు వారి ఇంతకుముందు ఎవరికన్నా అమ్మినారా లేక కొన్నారా. అన్ని వివరములు ఆ యొక్క వ్యక్తికి చెప్పిన తర్వాత మేము స్థలం యొక్క కొలతలు ఏమన్నా ప్రహరీ గోడ ఉందా, గోడ ఆనిచ్చి కట్టారా, కాలువ మీద కట్టారా, రోడ్డు కానించి కట్టారా, మీరు అన్నదమ్ములు ఎంతమంది. అక్క చెల్లెలు ఎంతమంది ఎంతో వివరంగా వారిని అడిగి వారి కుటుంబ సభ్యుల ఆధార కార్డు ప్రకారమేము టైపు చేసిన తదుపరి. ఇన్బాల్ ఆఫీసులో ఈ యొక్క దస్తావేజులు నేను సమర్పిస్తున్నాము. ప్రజలకు మేము సేవ చేస్తుంటే ఈ కూటమి ప్రభుత్వం వల్ల 396 జీవో వల్ల ఇక్కడే మీరు ఇక్కడే రాసుకోవాలని చెప్పడం ఎంతవరకు సమంజసంలో అని ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు. డాక్యుమెంట్ రాసుకునేవాళ్లు 396 జిఓ ని రద్దు చేయాలని ఆ వ్యాపారి ఇక్కడే రాసుకోవాలి ఇక్కడే కొనుక్కోవాలి ఏమి లేదు. ప్రజల ఆస్తులకు, 396 జీవోను రద్దు చేయాలని. దస్తావేజుల సంఘం, డాక్యుమెంట్ రైటర్స్, అసిస్టెంట్, స్టాంప్ వెండర్, డిటిపి ఆపరేటర్ల జీవన ఉపాధి కోల్పోతామని వారు చెప్పారు.

## జీవో నెం. 369 రద్దు చేయాలని డాక్యుమెంట్ రైటర్ల నిరసన

**కడప ప్రతినిధి:** జీవో నెం. 369ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కడప జిల్లా డాక్యుమెంట్ రైటర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం కడప సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ, డాక్యుమెంట్ రైటర్లు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ దస్తావేజులను పరిశీలించి చట్టబద్ధంగా సిద్ధం చేస్తున్నారని తెలిపారు. జీవో 369 వల్ల వేలాది మంది డాక్యుమెంట్ రైటర్ల ఉపాధి దెబ్బతింటోందని, ప్రభుత్వం వెంటనే స్పందించి జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, గుంటి వేణుగోపాల్, ఓబులేష్, బి. సంజీవరెడ్డి, బి. శంభు, ఎస్. షంషేర్ హుస్సేన్, తోట రామిరెడ్డి, తులసిరామయ్య, వై. శ్రావణ్ కుమార్, బి. చంద్రమోహన్, బి. సాయి స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాలకు నిలయంగా పోరుమామిళ్ల రహదారులు.. కలెక్టర్‌కు హ్యూమన్ రైట్స్ రాష్ట్ర కార్యదర్శి వినతి

### రూ.28 కోట్ల డ్రైనేజీ పనులు పూర్తి చేయాలని డిమాండ్

**పోరుమామిళ్ల, జూలై 20 : (నంది పత్రిక)**వైయస్సార్ కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణంలోని ప్రధాన రహదారులు గుంతలమయంగా మారడంతో పాటు డ్రైనేజీ పనులు సంవత్సరాలుగా పూర్తి కాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర కార్యదర్శి ముత్యాల ప్రసాద్‌రావు వైఎస్సార్ కడప జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.పోరుమామిళ్ల పట్టణంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సర్కిల్ నుంచి బద్వేల్ రోడ్డులోని కమ్మవారిపల్లె వరకు, అలాగే మైదుకూరు రోడ్డులోని వసుంధర కళ్యాణ మండపం వరకు ప్రధాన రహదారులు పూర్తిగా దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. కడపవిజయవాడ ప్రధాన రహదారి, బద్వేల్‌పోరుమామిళ్ల రహదారులపై భారీ గుంతలు ఏర్పడి వాహనదారులు నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు.వర్షాలు కురిసిన సమయంలో గుంతల్లో నీరు నిలిచి ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనాల రాకపోకలు సైతం ఇబ్బందికరంగా మారుతున్నాయని, అత్యవసర సేవలు, విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వినతిపత్రంలో వివరించారు.ఈ సమస్యలపై పలుమార్లు పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియాలో కథనాలు వచ్చినప్పటికీ సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు స్పందించలేదని, మండల, జిల్లా అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయిందని పేర్కొన్నారు. అదేవిధంగా, పోరుమామిళ్ల పట్టణంలో సుమారు రూ.28 కోట్ల వ్యయంతో చేపట్టిన డ్రైనేజీ పనులు ఆరు సంవత్సరాలుగా కొనసాగుతున్నప్పటికీ ఇప్పటికీ పూర్తి కాలేదని, ప్రణాళికాబద్ధంగా పనులు జరగక ప్రజలు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ధ్వంసమైన రహదారులకు తక్షణ మరమ్మత్తులు చేపట్టడంతో పాటు అసంపూర్తిగా ఉన్న డ్రైనేజీ పనులను నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయించాలని, నిర్లక్ష్యం వహించిన అధికారులపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను ముత్యాల ప్రసాద్‌రావు వినతిపత్రం ద్వారా కోరారు.



నంది పత్రిక

మంగళవారం 21 - 07 -2026

# మధుమణి ఉచిత చెవి,ముక్కు,గొంతు శస్త్ర చికిత్సల శిబిరం ప్రారంభం



**వారం రోజుల శిబిరంలో ఉచితంగా 50 లక్షల విలువ చేసే 100 ఆపరేషన్లు.**

**వారం రోజులు ఉచిత ఓ పి డి సేవలు,**

**ఉచిత మందుల పంపిణీ**

**పదిమందికి ఉచిత వినికిడి యంత్రాల పంపిణీ**

నంద్యాల సిటీ బ్యూరో జులై 20 ( నంది పత్రిక ) నంద్యాల మధుమణి నర్సింగ్ హోమ్ ఆధ్వర్యంలో, డాక్టర్ మధుసూదనరావు తల్లిదండ్రులు చిత్తలూరి వెంకట శెట్టి, పుల్లమ్మ ల జ్ఞాపకార్థం ప్రతి ఏటా నిర్వహించే 36 ఉచిత శస్త్ర చికిత్సల శిబిర ప్రారంభోత్సవ కార్యక్రమం సోమవారం మధుమణి నర్సింగ్ హోమ్ సమావేశ భవనంలో ఘనంగా జరిగింది. మధుమణి ఆసుపత్రి నిర్వహకులు డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ నాగమణి,డాక్టర్ మణిదీప్ ల నిర్వహణలో,ఐఎంఏ జాతీయ కేంద్ర కమిటీ సభ్యులు,మాజీ రాష్ట్ర ఐఎంఏ అధ్యక్షులు, లయన్స్ సేవా సంస్థ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ రవి కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ఉన్నత విద్యా మండలి చైర్మన్ డాక్టర్ వేణుగోపాల రెడ్డి, ప్రముఖ న్యాయవాది వెదుర్ల రామచంద్రరావు ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శిబిర నిర్వాహకులు డాక్టర్ మధుసూదన్ రావు,డాక్టర్ నాగమణి,డాక్టర్ మణిదీప్ మాట్లాడుతూ వారం రోజులలో యభై లక్షల విలువ చేసే వందకు పైగా చెవి,ముక్కు,గొంతు శస్త్ర చికిత్సలను పూర్తి ఉచితంగా చేస్తున్నామని, వారం రోజులపాటు ఓపీ సేవలు ఉచితంగా అందించి మందులు కూడా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు . ఈ వారం రోజుల పాటు నిర్వహించే శస్త్ర చికిత్సలను తమతోపాటు దేశంలో పేరెన్నిక గన్న చెవి ముక్కు గొంతు నిపుణులు పాల్గొని చేయడం జరుగుతుందని తెలిపారు. వెదుర్ల రామచంద్రరావు మాట్లాడుతూ మాట్లాడుతూ వరుసగా 35 సంవత్సరాల పాటు ఉచిత శస్త్ర చికిత్సల శిబిరం నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. వారి సేవలు స్ఫూర్తిదాయకం అన్నారు. పేదలకు ఖరీదైన ఉచిత శస్త్ర చికిత్సల సేవలు అందించడం ఈ ప్రాంత ప్రజలకు గొప్ప వరం అన్నారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ డాక్టర్ మధుసూదన రావు నంద్యాలలో కోట్లాది రూపాయల విలువ చేసే అత్యంత ఆధునిక పరికరాలతో నగరాలలోని కార్పొరేట్ స్థాయి వసతులతో ఆసుపత్రి ఏర్పాటుచేసి సాధారణ ప్రజానీకానికి అందుబాటులో వైద్యం అందించడం అభినందించ దగిన విషయమన్నారు. డాక్టర్ మధుసూదన రావు వైద్య సేవలు వైద్య రంగానికి గర్వకారణం అన్నారు. డాక్టర్ వేణుగోపాల రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ మణిదీప్ లు అత్యాధునిక వసతులతో కాక్లియర్ ఇంప్లాంట్ ఆపరేషన్లు చేయడం రాయలసీమ ప్రాంత ప్రజల అదృష్టం అన్నారు.




**పదిమందికి వినికిడి యంత్రాలను ఉచితంగా అందజేశారు.** ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగమణి,డాక్టర్ మణిదీప్, నంద్యాల ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ మహమ్మద్ రఫీ,డాక్టర్ రోహిత్,ఐఎంఏ నంద్యాల మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ మాధవి,డాక్టర్ మధుప్రీతి, డాక్టర్ వంశీ, మధుమణి కుటుంబ సభ్యులు ప్రణీత్,సింధూ, బొగ్గరపు నాగరాజు , చిత్తలూరి శేషఫణి, ఉచిత శస్త్ర చికిత్స శిబిరంలో ఆపరేషన్ చేయించుకోబోయే ప్రజలు,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు. మధుమణి ఆసుపత్రి తరుపున అతిథులను ఘనంగా సత్కరించారు.

# సమస్యల వలయంలో జీవనం సాగిస్తున్న ఆర్ఎస్.రంగాపురం గ్రామ దళితులు.



బేతంచెర్ల జులై 20 ( నంది పత్రిక ) బేతంచెర్ల మండలం ఆర్ఎస్. రంగాపురం గ్రామ దళిత వాడలో సామాజిక శంఖారావం కార్యక్రమంలో భాగంగా,ఎపి.రైతుసంఘం బేతంచెర్ల మండల కమిటి బృందం,దళిత వాడలో ఉన్న సమస్యలను తెలుసు కొనుటకు ఆదివారం సాయంత్రం పర్యటించడం జరిగింది.ఈ బృందంలో జిల్లా ఉపాధ్యక్షులువి.సుబ్బరాయుడు,మండల కార్యదర్శి పి.రామమోహన్,సిఐటీయు మండల కార్యదర్శిఎస్.రహమతుల్లా కలరు.ఈ సందర్భంగా దళిత వాడలోని మారెమ్మ గుడి వెనుక ఉన్న రస్తా గుండా వెళ్లే స్మశాన వాటిక వరకు సరైన దారి లేక పోవడం, ఈ దారికి ఇరువైపులా రైతుల కల్లాలు కూడా ఉన్నాయి. వర్షం పడితే దారంతయూ బురద మయం అవుతుందని,అతి తక్కువ విస్తీర్ణం గల ఈ స్మశాన వాటిక అంతయూ,కంప చెట్లతో నిండిపోవడం,ఈ స్మశాన వాటికకు గ్రామము లోని నామం దార్లలో మరణించిన వారు కూడా, ఈ స్మశాన వాటిక లోనే అంత్య క్రియల నిర్వహణ జరుగుతుంది.అదేవిధంగా మారెమ్మ గుడి నుండి పోయే రోడ్డు ప్రక్కన, అతి తక్కువ ఎత్తులో కరెంట్ ట్రాన్స్ఫార్మర్ ఉన్నది.ఈ ట్రాన్స్ ఫారం దగ్గర ఉన్న కరెంట్ స్తంబమునకు, ఫీజు క్యారియర్ బిగించారు. ప్రజల చేతికి తగిలేటట్లు ఉండడం,భద్రతకు ఎటువంటి కంచె లేదు.ఇది ప్రమాదాలు జరుగుటకు ఆస్కారంగా ఉన్నది.మహిళలకు మరుగుదొడ్లు లేక బహిరంగ ప్రదేశాలకు వెళ్లడం జరుగుతుంది. కాలువలు దెబ్బ తిన్నాయి.కాల్వలలో మురుగు నీరు నిలువ వల్ల, దూర్వాసన వెదజల్లు తున్నది.దీనితో దళిత ప్రజలు రోగాల బారిన పడుతున్నారు.మొత్తం మీద దళిత వాడలోని ప్రజలు అనేక సమస్యలతో జీవనం సాగించు చున్నారు. ఈ సందర్భంగా రైతు బృందం దళితులతో మాట్లాడుతూ,ఏండ్లు గడుస్తున్నా, దళిత వాడల అభివృద్ధి పై పాలక ప్రభుత్వాలు కంటి తుడుపు చర్యలు తప్పా,మరొకటి కాదని అన్నారు.ఈ కార్యక్రమంలో దళితవాడ నివాసప్రజలు.జె.నాగరాజు, మదనగోపాల్, మద్దయ్య, మద్దిలేటిస్వామి, రంగస్వామి, బాలసుబ్బయ్య,బాలన్న,రామమద్దయ్య,తిమ్మయ్య,నితిన్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులుగా విష్ణు వర్ధన్ రెడ్డి



నంద్యాల ప్రతినిధి. జూలై 20 . (నంది పత్రిక ):విశ్వ హిందూ పరిషత్ దక్షిణాంధ్ర ప్రాంత అధ్యక్షులుగా నంద్యాల కు చెందిన యర్రం విష్ణువర్ధన్ రెడ్డి ని నియమించినట్లు అఖిల భారత ప్రధాన కార్యదర్శి బజరంగ్ లాల్ బాగ్డా ఢిల్లీ లో జరిగిన అఖిల భారత సమావేశాలలో ప్రకటన చేశారు.యర్రం విష్ణు వర్ధన్ రెడ్డి గత 15 సంవత్సరాలుగా నగర అధ్యక్షులు , జిల్లా కార్యధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు మరియు ప్రాంత ఉపాధ్యక్షులుగా అనేక బాధ్యతలు నిర్వర్తించి కార్యకర్తలకు ప్రతి విషయంలో అండగా ఉంటూ అందరూ మెచ్చిన నాయకుడుగా పేరు పొందారు.విజయవాడ లో హైందవ శంఖారావం పేరుతో నిర్వహించిన భారీ బహిరంగ సభకు కో కన్వీనర్ గా ఉంటూ ఆ సభను విజయవంతం చేయడంలో విశేషమైన పాత్ర పోషించారు.నంద్యాల వాసిగా నంద్యాల జిల్లా కేంద్రంలో దాతల సహాయంతో కార్యాలయం నిర్మాణం లో కూడా వారి కృషి ఎనలేనిది.ఈ సందర్భంగా విష్ణు వర్ధన్ రెడ్డికి రాష్ట్ర వ్యాప్తంగా హిందూ బంధువులు , కార్యకర్తలు , శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# అనారోగ్యంతో ఉన్న తవ్వా నాగేశ్వరరెడ్డిని పరామర్శించిన రెడ్యం



ఖాజీపేట, నంది పత్రిక ప్రతినిధి: ఖాజీపేట మండలం బి. తిప్పాయపల్లె గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ నాయకుడు తవ్వా నాగేశ్వరరెడ్డి కిడ్నీ శస్త్రచికిత్స అనంతరం స్వగ్రామంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకట సుబ్బారెడ్డి సోమవారం వారి నివాసానికి వెళ్లి నాగేశ్వరరెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా పూర్తిగా కోలుకుని ప్రజాసేవలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మైదుకూరు నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షుడు గంగిరెడ్డి నాగిరెడ్డి, తవ్వా ఓబుల్‌రెడ్డి, గాజులపల్లె రామసుబ్బారెడ్డి, గంగిరెడ్డి రామగోపాల్‌రెడ్డి, టి.వై. సుబ్బారెడ్డి, రెడ్డి పుల్లారెడ్డి, గంగిరెడ్డి తిప్పారెడ్డి, పత్తి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లింగాపురం వాసికి సీఎం రిలీఫ్ ఫండ్ అందించిన బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి



బండి ఆత్మకూరు నంది పత్రిక జూలై 20: బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న లింగాపురం గ్రామానికి చెందిన అంబటి సుంకిరెడ్డికి ముఖ్యమంత్రి సహాయనిధి క్రింద మంజూరైన చెక్కును నందికొట్కూరు మాజీ శాసనసభ్యులు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అందజేశారు. అంబటి సుంకి రెడ్డి గత కొద్దికాలం క్రితం గుండె ఆపరేషన్ చేసుకున్నట్లుగా తెలుస్తోంది. ఈ మేరకు తనకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఆర్థిక సహాయం అందించాలని నంద్యాల పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ శబరిని అభ్యర్థించినట్లుగా తెలుస్తోంది. ఈ మేరకు ఎంపీ శబరి 88,500 రూపాయలను ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరు చేయించారు. మంజూరైన చెక్కును నందికొట్కూరులో మాజీ శాసనసభ్యులు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అంబటిరెడ్డి కుమారుడు కుమార్ రెడ్డికి అందజేసినట్లుగా తెలుస్తోంది.

# నదుల కాలుష్యాన్ని అరికడదాం

## వ్యర్థాలను మున్సిపల్ సిబ్బందికే అప్పగించాలి

## ఇంటింటి చెత్త సేకరణలో లోపాలుంటే ఫిర్యాదు చేయాలి

## నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు



నంది పత్రిక కర్నూలు బ్యూరో : నదులు మన జీవనాధారమని, తాగునీరు, వ్యవసాయం, పర్యావరణ సమతుల్యతకు నదులు ఎంతో కీలకమని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అన్నారు. నదుల్లో చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు, పూజా సామగ్రి, ఇతర వ్యర్థాలను వేయకుండా నదుల కాలుష్యాన్ని నివారించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం కమిషనర్ యస్. నాగప్ప స్ట్రీట్, సాయిబాబా నగర్, శంకర మఠం, నవాబ్ బంగ్లా, ఖండేరి, పూల బజార్, పప్పుల బజార్, గడియారం ఆసుపత్రి, వెంకటరమణ కాలనీల్లో పారిశుద్ధ్య నిర్వహణ పనులను పరిశీలించారు. అనంతరం నవాబ్ బంగ్లా సమీపంలోని తుంగభద్ర నదిని పరిశీలించి, నదీ తీరంలో ఉన్న అపరిశుభ్ర పరిస్థితులపై అసంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నదీ తీరాలను పరిశుభ్రంగా ఉంచుతూ, కాలుష్యాన్ని నివారించేందుకు ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బందికే అప్పగించాలని సూచించారు. ఇంటింటి చెత్త సేకరణలో ఏవైనా లోపాలు ఉన్నట్లయితే హెల్ప్‌లైన్ నంబర్ 7422992299కు కాల్ చేయడం ద్వారా, వాట్సాప్ సందేశం పంపడం ద్వారా లేదా పురమిత్ర యాప్‌లో ఫిర్యాదు నమోదు చేయవచ్చని తెలిపారు. అంతేతప్ప ఎక్కడబడితే అక్కడ చెత్త వేయరాదని కమిషనర్ కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఈ. రమణమూర్తి, డి.ఈ.ఈ. పవన్ కుమార్ రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు లోకేష్, ముర్తుజావలి, మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

# జూపాడుబంగ్లాలో ప్రారంభంకానున్న తి.తి.దే. ధార్మిక కార్యక్రమాలు



జూపాడుబంగ్లా. జూలై 20 . (నంది పత్రిక ):తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ధార్మిక వ్యాప్తిలో భాగంగా మంగళవారం నుండి శనివారం వరకు మండల కేంద్రమైన జూపాడు బంగ్లాలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం నందు ధార్మిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా మంగళవారం నుండి గురువారం వరకు మూడు రోజులు జి.వేంకటరమణయ్యచే సాయంత్రం 6-00 గంటల నుండి ధార్మిక ప్రవచనాలు, 7-00 గం. నుండి స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు, శుక్రవారం ఉదయం 10-00 గం.నుండి సామూహిక గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను స్థానిక భక్త సమాజంచే ఆవిష్కరింపజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ నిర్వాహకులు ఇల్లూరి లక్ష్మీనారాయణ శ్రేష్ఠి, ఆలయ ధర్మకర్త మాకా వేంకట సుబ్బయ్య, ధర్మ ప్రచార మండలి సభ్యులు అంబటి శివశంకర రెడ్డి, అర్చకులు ఉమ్మయ్య, చిన్నతిరుపాలు, గోవిందప్పస్వామి, బాబు, రాము, రామయ్య, కృష్ణమూర్తి, నాగశేషులు, మల్లిఖార్జున గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# షైనింగ్ స్టార్స్ కు సన్మానం




బండి ఆత్మకూరు నంది పత్రిక జూలై 20 : 2026 సంవత్సరంలో జరిగిన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థిని విద్యార్థులకు సోమవారం నంద్యాలలో సన్మానించి సత్కరించారు. ముఖ్య అతిథులుగా మైనార్టీ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ చేతులమీదుగా సన్మాన కార్యక్రమం జరిగింది. ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థిని విద్యార్థులకు ఒక్కొక్కరికి 20వేల రూపాయలతో పాటు, గోల్డ్ మెడల్ సర్టిఫికెట్లను అందజేశారు. బండి ఆత్మకూరు కు చెందిన పెద్ద పాటి సాత్విక 595 మార్కులు, షేక్ రోషిని బి 588 మార్కులు, అన్నెం తేజస్విని 586 మార్కులు, గనియాల్ల వంశీ 585 మార్కులు, అమ్మత్ కాల్ల షమీర్ 582 మార్కులు సాధించారు. షమీర్ ఈర్నపాడు ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించగా, మిగతా నలుగురు బండి ఆత్మకూరులోని జ్యోతి ప్రైవేటు హై స్కూల్లో విద్యను అభ్యసించారు. వీరందరినీ షైనింగ్ స్టార్లుగా గుర్తించి సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి యశోద, ఈర్నపాడు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధురి తో పాటు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు. వీరందరినీ ఉపాధ్యాయ వర్గం అభినందించింది.

# శక్తి యాప్ పై అవగాహన సదస్సు



బండి ఆత్మకూరు నంది పత్రిక జూలై 20: బండి ఆత్మకూరు మండలం పరిధిలో ఉన్న ఎర్రగుంట్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులకు నంద్యాల శక్తి టీం సిబ్బంది సోమవారం శక్తి యాప్ పై అవగాహన సదస్సును నిర్వహించారు. నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ ఆదేశాల మేరకు, ఏ ఎస్ పి సుస్మితా రామనాథన్ ఉత్తర్వుల మేరకు, నంద్యాల సబ్ డివిజన్ శక్తి టీం సిబ్బంది హెడ్ కానిస్టేబుళ్లు ప్రసాద్,వెంకటేశ్వర్లు, మహిళా కానిస్టేబుల్ లక్ష్మీదేవి పాల్గొని సదస్సును నిర్వహించారు. శక్తి యాప్ నెంబర్ 7993485111 నెంబర్ను తెలిపి ఎక్కడైనా సైబర్ నేరం జరిగిన క్షణంలో 1930 కి ఫోన్ చేయాలని సూచించారు. వాట్సాప్ నందు ఫేక్ యాప్ లు, పెళ్లి పత్రికలు అనే యాప్లు వచ్చినప్పుడు వాటిని ఓపెన్ చేయరాదని పేర్కొన్నారు. ఎవరైనా వ్యక్తులు ఫోన్ చేసి ఓటీపీ నెంబర్ అడిగితే చెప్పరాదని, ఓటిపి నంబర్ చెప్పడం వల్ల వాటి వల్ల జరిగే ఆర్థిక నష్టాలను గురించి వివరంగా విద్యార్థినిలకు వివరించారు. చిన్నపిల్లలపై నేరాలు, బాల్య వివాహాలు జరిగే నేపథ్యంలో 1098కి ఫోన్ చేయాలని కూడా సూచించారు. మైనర్ విద్యార్థినిలు ద్విచక్ర వాహనాలను నడపరాదని పేర్కొన్నారు. బాల్యవివాహాల గురించి, బాల్య వివాహాలు చేయటం వల్ల కలిగే అనర్థాలను వివరించడంతోపాటు స్త్రీలపై జరిగే అత్యాచారాల గురించి వివరించారు. అత్యాచారం జరిగిన పరిస్థితులలో ఏ నెంబర్ కు ఫోన్ చేయాలన్న విషయాన్ని గురించి వివరించడంతోపాటు వన్ స్టాప్ సెంటర్ యొక్క ప్రాముఖ్యతను, శక్తి టీం యొక్క పనితీరును గురించి వివరించారు. విద్యార్థినిలు ఇంటికి వెళ్లిన తర్వాత తమ తల్లిదండ్రుల మొబైల్ నందు శక్తి యాప్ను డౌన్లోడ్ చేయించాలని చెబుతూ, అవగాహన సదస్సును నిర్వహించారు.



# మత, కుల విభేదాలు సృష్టించే పాఠ్యాంశాలను పాఠ్యపుస్తకాల నుండి తొలగించాలి

**-శాస్త్రీయ దృక్పథాన్ని కలిగించే పాఠ్యాంశాలను బోధించాలి**

**-విద్యార్థి దశ నుండే రాజ్యాంగాన్ని బోధించాలి**

**-యుఎస్ఎఫ్ఐ జాతీయ సలహాదారులు మాడిశెట్టి అరుణ్ కుమార్**

నంద్యాల ప్రతినిధి. జూలై 20 . (నంది పత్రిక ):భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో (యుఎస్ఎఫ్ఐ) రాష్ట్రస్థాయి విద్యా వైజ్ఞానిక శిక్షణా తరగతులను నంద్యాల పట్టణంలోని ఓంకార్ భవన్ నందు ప్రారంభించుకోవడం జరిగింది. తరగతిలో ప్రారంభానికి ముందుగా భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యుఎస్ఎఫ్ఐ జెండాను ఏఐకేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మాా్రెడ్డి వెంకట్ రెడ్డి ఆవిష్కరించారు అనంతరం భగత్ సింగ్ చిత్రపటానికి ఎంసిపిఐ (యు) పార్టీ రాష్ట్ర కార్యదర్శి కాటం నాగభూషణం పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి దాదాపు 46 మంది విద్యార్థి ప్రతినిధులు పాల్గొనడం జరిగింది. ఈ క్లాసులో రెండు రోజులపాటు కొనసాగుతాయి. ఈ క్లాసుల్లో అంతర్జాతీయ జాతీయ మరియు రాష్ట్ర రాజకీయ పరిస్థితులు అలాగే విద్యార్థి ఉద్యమాల చరిత్ర మరియు భారతదేశ చరిత్ర శాస్త్రీయ విద్య విధానం అలాగే మూఢనమ్మకాల మీద అపోహలను అలాగే విద్యార్థి నాయకుడిగా ఎదగడానికి కావలసినటువంటి పెంపొందించుకోవాల్సినటువంటి అలవాట్లు అలాగే తదితర అంశాల మీద ఈ క్లాసుల్లో బోధించడం జరుగుతుంది.ఈ సందర్భంగా వైజ్ఞానిక ఆలోచన అనే అంశం మీద మాడిశెట్టి అరుణ్ కుమార్ క్లాసును బోధించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో మరియు రాష్ట్రంలో రోజురోజుకు విద్యార్థుల్లో శాస్త్రీయ అవగాహన పెంపొందించాల్సింది పోయి ప్రభుత్వాలు మత, కుల విభేదాలు సృష్టించే విధంగా పాఠ్యాంశాలను చేర్చుతూ ఈ దేశాన్ని మరియు దేశ పౌరులు అయినటువంటి విద్యార్థులను మూఢనమ్మకాల్లో ముంచేస్తున్నారు, తద్వారా విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచన విధానం కనుమరుగు అవ్వడమే కాకుండా వారు స్వతహాగా ఆలోచించే శక్తిని కోల్పోతున్నారు.స్వాతంత్రం వచ్చి 80 ఏళ్ల అవుతున్న, ప్రపంచం టెక్నాలజీలో ఎంతో ముందుకెళ్ళినా కూడా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లాంటి ఎంతో అత్యాదునిక సాంకేతికతను పొందిపుచ్చుకున్న కూడా భారతదేశంలో మాత్రం రోజురోజుకు అజ్ఞానం అడుగడుగునా పెరుగుతూ, విజ్ఞానం అనేటువంటి ఆలోచన మరుగున పడిపోతుంది. కాబట్టి దేశంలోని మేధావులు, నాయకులు, విజ్ఞానవంతులు, ప్రతి ఒక్కరు శాస్త్రీయ ఆలోచన విద్యా విధానాన్ని పాఠ్యాంశాలలో విద్యార్థులకు బోధించేంతవరకు కృషి చేయాలని అని అన్నారు.ఈ కార్యక్రమంలో జాతీయ కార్యదర్శి మాదం తిరుపతి జాతీయ ఉపాధ్యక్షులు తాటికొండ రవి రాష్ట్ర కార్యదర్శి సందెపోగు ఉదయ్ కుమార్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి, ఓబుల్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సందీప్, అభి,మధు, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.



నంది పత్రిక



# నగరపాలక సంస్థకు 33 వినతులు.

### కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి .



**తిరుపతి బ్యూరో చీఫ్ జూ లై 20 నంది పత్రిక** నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 33వినతులు వచ్చాయని కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి తెలిపారు. సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయంకు నేరుగా వచ్చి 33 మంది వినతులు సమర్పించి తమ సమస్యలు తెలిపారు. కాగా శ్రీనగర్ కాలనీలో మా ఇంటిపక్కన వారు సెట్ బ్యాక్ వదలకుండా నిర్మాణం చేపట్టడంతో ఇబ్బందిగా ఉంది పరిశీలించాలని, రవీంద్ర నగర్ నందు కొందరు ప్రభుత్వ భూమి ఆక్రమించి రోడ్డు వేయకుండా అడ్డుపడుతున్నారు తగు న్యాయం చేయాలని, గరుడాద్రి నగర్ నందు మురుగునీరు రోడ్డుపై వెళుతున్నది కాలువ ఏర్పాటు చేయాలని, కొర్లగుంట లో మురుగునీటి కాలువలు శుభ్రం చేయాలని, ఎస్. టి. వి నగర్ నందు రాముల వారి గుడి వద్ద వీధి కులాయి, బోరు మరమ్మత్తు చేయించాలని, మురుగునీటి కాలువలు శుభ్రం చేసి రోగాలు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని, యశోదా నగర్ నందు తెలుగు గంగ నీరు సక్రమంగా సరఫరా చేయాలని, ఎమ్మార్ పల్లి, వైకుంఠపురం మార్కెట్లను మార్చవద్దని, గోపాలరాజు కాలనీ, జయశంకర్ కాలనీలో త్రాగునీటి కలుషితం అవుతున్నది అరికట్టాలని, లీలా మహల్ సమీపం పిఎస్4 వెనుక అక్రమ నిర్మాణాలను అరికట్టాలని, ఎస్ ఎల్ వి నగర్ నందు ఆక్రమణకు గురవుతున్న ప్రాంతాన్ని పరిశీలించి తగు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, రెవిన్యూ ఆఫీసర్ సేతు మాధవ్, రవి, డి.ఈ.లు ఏసీపీ పార్వతి ప్రియ, సర్వేయర్ గురువారెడ్డి, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, మేనేజర్ హాసీమ్, శానిటరీ సూపర్ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలానికి ముందే మురుగు కాలువలను పూర్తిస్థాయిలో శుభ్రం చేయాలి

### కాంగ్రెస్ పార్టీ కడప అసెంబ్లీ కోఆర్డినేటర్ బండి జకరయ్య,



రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని కడప నగరంలోని మురుగు కాలువలను వెంటనే శుభ్రపరచి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని కడప అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ బండి జకరయ్య కడప కార్పొరేషన్ అధికారులను కోరారు.సోమవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ, కడప నగరంలోని అనేక ప్రాంతాల్లో మురుగు కాలువలు పూడికతో నిండిపోయి అధ్వాన్న పరిస్థితిలో ఉన్నాయని తెలిపారు. వర్షాలు ప్రారంభమైతే మురుగునీరు రోడ్లపైకి చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు, దోమలు, అంటువ్యాధులు ప్రబలకుండా నివారించేందుకు మున్సిపల్ అధికారులు వెంటనే ప్రత్యేక చర్యలు చేపట్టి నగరంలోని అన్ని మురుగు కాలువలను శుభ్రపరచాలని డిమాండ్ చేశారు. వర్షాకాలంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో అధికారులు పనిచేసి, నగర ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య వాతావరణాన్ని కల్పించాలని వారు కోరారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శించకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ తరఫున విజ్ఞప్తి చేశారు.

# కూటమి ప్రభుత్వంలో స్త్రీలపై రోజు రోజు కు పెరుగుతున్న నేరాలు.

### జిల్లా అధ్యక్షురాలు తెలుగు పులి వెంకటసుబ్బమ్మ,

### నగరం మహిళా అధ్యక్షురాలు దీప్తి రెడ్డి




**కడప జూలై 20** కూటమి ప్రభుత్వంలో మూడు పువ్వులు ఆరు కాయలు అన్న సామెత ప్రకారం మూడు హత్యలు ఆరు మానభంగాల వలె రాష్ట్రం రావణ కాష్టంగా మారిందని వైయస్సార్ జిల్లా మహిళా అధ్యక్షురాలు తెలుగు పులి వెంకటసుబ్బమ్మ,నగర మహిళ అధ్యక్షురాలు బండి దీప్తి రెడ్డి లు తెలిపారు. సోమవారం ఈ సందర్భంగా వైఎస్ఆర్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గుంటూరు పట్టణంలో నీళ్ల బోరు వేసుకుంటుంటే తెలుగుదేశం పార్టీ కార్యకర్త 10000 లంచం ఇవ్వని కారణంగా మనుషులను తెచ్చి కుటుంబంతో కలిసి ఆ మహిళను కొట్టి వివస్త్రం చేశారన్నారు. రైల్వే కోడూరులో వాణి అనే మహిళను నడి రోడ్డుపై కర్రలతో కొడితే ఏం చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు.చిత్తూరు జిల్లాలో అందురాలపై దాడి చేస్తే చర్యలు ఏవి? బద్వేల్ లో వృద్ధురాలు జాకెట్ చెబితే చర్యలు ఏవి? శక్తి యాప్ నుంచి మహిళలకు రక్షణ జరుగుతుందా వీటన్నిపై హోంమంత్రి అనిత ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో ప్రజలందరూ గమనిస్తున్నారన్నారు. వీటన్నిటిని ప్రశ్నించే వారిపై కేసులు వేయడం చేస్తున్నారే తప్ప మహిళలకు రక్షణ కల్పించలేదన్నారు. ప్రభుత్వంలో నాయకులు బ్యాంకుల్లోనే తమ ఖాతాలను పెంచుకోవడానికి తప్ప ప్రజలకు ఎలాంటి రక్షణ కల్పించలేదని తెలిపారు. వచ్చే రోజుల్లో వైసీ ప్రభుత్వం అనేక ధర్నాలు చేస్తామని ప్రజలలో చైతన్య కల్పించి ప్రభుత్వాన్ని ప్రశ్నించే స్థాయికి తీసుకుపోతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మహిళా నాయకురాలు రత్నకుమారి, మర్యలు, మీడియా కోఆర్డినేటర్ సునీత రెడ్డి, పాల్గొన్నారు.

# ప్రజలకు సేవలు సులభంగా అందాలి

### ప్రజా ఫిర్యాదుల స్వీకరణకు 21 అర్జీలు

### నగరపాలక అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ



**నంది పత్రిక కర్నూలు బ్యూరో :** నగరపాలక సేవలు ప్రజలకు సులభంగా అందేలా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని నగరపాలక అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ అన్నారు. సోమవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని కర్నూలు నగరపాలక సమావేశ భవనంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ కాలనీలకు సంబంధించి 21 ఫిర్యాదులను స్వీకరించిన అదనపు కమిషనర్, సమస్యల పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఎస్ఈ రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం.రఘు, కార్యదర్శి నాగరాజు, ఏసిపి నాగరాజు, ఎంఈ మనోహర్ రెడ్డి, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవల నాణ్యతకు ప్రజల అభిప్రాయమే కొలమానం...!

### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

### మీ స్పందనే... ప్రభుత్వ సేవల మెరుగుదలకు మార్గదర్శకం

### పీజీఆర్ఎస్ సేవలపై "క్యూఆర్ కోడ్" ద్వారా అభిప్రాయం తెలపాలని పిలుపు



**కడప, బ్యూరో చీఫ్ జూలై 20 నంది పత్రిక :** ప్రజా సేవల నాణ్యతకు ప్రజల అభిప్రాయమే కొలమానం అని... ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) ద్వారా అందుతున్న సేవలపై ప్రజలు తమ అభిప్రాయాలను తప్పనిసరిగా క్యూఆర్ కోడ్ ద్వారా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పీజీఆర్ఎస్ ద్వారా అందించే సేవలపై ప్రజల సంతృప్తి స్థాయిని నిరంతరం అంచనా వేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా జిల్లా, మండల స్థాయి పీజీఆర్ఎస్ కేంద్రాలతో పాటు ప్రజలు ఎక్కువగా వచ్చే ప్రభుత్వ కార్యాలయాల్లో "క్యూఆర్ కోడ్"లను ఏర్పాటు చేసి ప్రజల నుంచి నేరుగా అభిప్రాయాలు సేకరించాలని ఆదేశించినట్లు తెలిపారు.ప్రజల స్పందన ఆధారంగానే ప్రభుత్వ సేవల నాణ్యతను మరింత మెరుగుపరచడం, పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంపొందించడం సాధ్యం అవుతుందన్నారు. జిల్లా, మండల స్థాయి పీజీఆర్ఎస్ కేంద్రాల ప్రవేశ, నిష్క్రమణ ద్వారాలు, ఫిర్యాదుల కౌంటర్లు, సహాయ కేంద్రాలు, నోటీసు బోర్డులు తదితర ప్రజలకు సులభంగా కనిపించే ప్రదేశాల్లో క్యూ.ఆర్ కోడ్‌లను స్పష్టంగా ప్రదర్శించాలని ఇప్పటికే అన్ని శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. పీజీఆర్ఎస్ సేవలు పొందిన వెంటనే ప్రజలు తమ మొబైల్ ఫోన్ ద్వారా క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి సేవలపై తమ అభిప్రాయాన్ని నమోదు చేయవచ్చని తెలిపారు. ప్రజలు అందించే ప్రతి స్పందన అధికారిక పీజీఆర్ఎస్ వ్యవస్థకు చేరి సేవల మెరుగుదలకు ఉపయోగపడుతుందని, ప్రజల సూచనలు ప్రభుత్వానికి విలువైనవని కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే ప్రజలు తమ ఫిర్యాదుల స్థితిగతులను టోల్ ఫ్రీ నంబర్ 1100కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని తెలిపారు. ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్‌తో పాటు అన్ని మండల కార్యాలయాల్లో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, అర్జీలు సమర్పించడమే కాకుండా సేవలపై తమ అభిప్రాయాన్ని కూడా "క్యూఆర్ కోడ్" ద్వారా తప్పనిసరిగా తెలియజేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో ప్రజల అభిప్రాయానికి ప్రాధాన్యం ఇవ్వాలి...!

### జాయింట్ కలెక్టర్ డా. నిధీ మీనా



**కడప బ్యూరో చీఫ్, జూలై 20 నంది పత్రిక** ప్రజా సమస్యల పరిష్కారంలో నాణ్యత, పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రతి ఫిర్యాదుపై బాధ్యతాయుతంగా స్పందించి అర్జీదారులు సంతృప్తి చెందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ డా. నిధీ మీనా అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సభాభవన్ లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జాయింట్ కలెక్టర్ డా. నిధీమీనా.. డిఆర్వో మల్లికార్జునుడు, ఎస్డీసి వెంకటపతి లతో కలిసి.. ప్రజల నుంచి నేరుగా వినతిపత్రాలు స్వీకరించి, అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు పంపిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రతి అర్జీని క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవ పరిస్థితులను తెలుసుకున్న తర్వాతే పరిష్కారం చూపాలని సూచించారు. అర్జీల పరిష్కారంలో జాప్యానికి తావులేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.పీజీఏఆర్ఎస్ ద్వారా పరిష్కరించిన ఫిర్యాదులపై ప్రజల అభిప్రాయం ప్రభుత్వానికి ఎంతో ముఖ్యమని పేర్కొన్న ఆమె, ప్రతి ప్రభుత్వ శాఖ కార్యాలయంలో పీజీఏఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్ క్యూ ఆర్ కోడ్‌లను తప్పనిసరిగా ప్రదర్శించాలని ఆదేశించారు. ప్రజలు సులభంగా తమ అభిప్రాయాన్ని నమోదు చేసేలా కనిపించే ప్రదేశాల్లో క్యూ ఆర్ కోడ్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు.ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి వారు సంతృప్తి చెందేలా సమస్యలను పరిష్కరించాలని, పొంతనలేని నివేదికలు సమర్పించకుండా వాస్తవ సమాచారంతో నివేదికలు అందించాలని అధికారులకు సూచించారు. తహసీల్దార్లు, శాఖాధిపతులు, పీజీఏఆర్ఎస్ సిబ్బంది ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సర్వేకు ఏడాదిగా దిక్కేది?



**బండి ఆత్మకూరు నంది పత్రిక జూలై 20:** భూ సమస్యలకు సంబంధించి రైతుల నుండి ఫిర్యాదులు వచ్చినప్పుడు సత్వరమే స్పందించి వాటి పరిష్కారం కొరకు కృషి చేయండి! అంటూ నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ పదేపదే ఆదేశాలు జారీ చేస్తున్నప్పటికీ కొంత మంది సర్వేయర్లు ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. సమస్యలు పరిష్కారం కాక రైతులు రెవెన్యూ కార్యాలయం చుట్టూ చక్కర్లు కొడుతున్నారు. ఏడాది కాలంగా తన భూమికి కొలతలు వేయాలని ఓ మహిళ ఏడాది కాలం నుండి ఆ గ్రామ సర్వేయర్ కు విజ్ఞప్తి చేస్తున్నప్పటికీ సర్వేయర్ స్పందించడం లేదని సోమవారం బండి ఆత్మకూరు తాసిల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో తాసిల్దార్ పద్మావతమ్మకు ఫిర్యాదు చేశారు. గడివేముల మండలం పెసర వాయి గ్రామానికి చెందిన మహిళలకు బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న భోజనం గ్రామంలోని సర్వే నంబర్ 409 లో 5.65 భూమి ఉంది. రీ సర్వే సమయంలో తనకు ఉండాల్సిన 5.65 ఎకరాల భూమిలో 0.65 సెంట్ల భూమిని ఆన్ లైన్ రికార్డులో తక్కువగా నమోదు చేశారని సుభద్రమ్మ తన ఫిర్యాదులో పేర్కొంది. ఈ కారణంగా తన భూహక్కులకు తీవ్ర నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. ఈ విషయంపై తాను ఏడాది నుండి అధికారుల చుట్టూ తిరుగుతున్న ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అయితే భూ రికార్డుల నిర్వహణలో అధికారుల పనితీరుపై సామాన్య రైతుల నుండి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## ఫైర్‌బ్రాండ్ అధికారి తుకారాం ముండేతో కాజల్ అగర్వాల్ భేటీ


ప్రముఖ నటి కాజల్ అగర్వాల్, తన కొత్త చిత్రం 'ది ఇండియా స్టోరీ' విడుదల సందర్భంగా ప్రమోషన్ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. ఈ క్రమంలో ఆమె మహారాష్ట్రలో ఫుడ్ సేఫ్టీ అధికారిగా కఠిన చర్యలతో వార్తల్లో నిలుస్తున్న ఫైర్‌బ్రాండ్ ఐఏఎస్ అధికారి తుకారాం ముండేను కలిశారు. ఈ భేటీకి సంబంధించిన ఫొటోను, తన అనుభవాలను సోమవారం ఎక్స్ వేదికగా పంచుకున్నారు.

# నకిలీ కుల ధృవీకరణ పత్రాలతో పీఎం అజయ్ ఎస్టీ లోన్ కొట్టేసిన బీసీ మహిళ.

### బీసీ మహిళకు 'ఎస్టీ యానాది' ముద్ర

### నకిలీ పత్రాలతో రూ. లక్ష ట్రైకార్ లోన్ స్వాహా

### యానిమేటర్, సీసీల ప్రోద్బలం.. ఏపీఎం పచ్చజెండా!




**ఖాజీపేట నంది పత్రిక జూలై 20** ప్రభుత్వ పథకాలను అర్హులకు చేర్చాల్సిన అధికారులే అక్రమార్కులకు అండగా నిలిచారు. క్షేత్రస్థాయిలో నిజా నిజాలు పరిశీలించాల్సిన సిబ్బంది, కళ్ళు మూసుకుని సంతకాలు పెట్టేశారు. ఫలితంగా సామాజిక వర్గాన్నే మార్చేసి, నకిలీ కుల ధృవీకరణ పత్రాలతో పీఎం అజయ్ – ఏపీ ఎస్టీ సి ఎఫ్ సి లిమిటెడ్ ట్రై కోర్ రుణాన్ని అడ్డదారిలో కొట్టేసిన ఉదంతం ఖాజీపేట మండలంలో కలకలం రేపుతోంది. కేవలం తమకు కేటాయించిన "ఎస్టీ లోన్ల టార్గెట్" పూర్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్న కొందరు 'వెలుగు' అధికారులు.. నిబంధనలను తుంగలో తొక్కి ఈ దగాకు తెరలేపినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**వివరాల్లోకి వెళితే** మండల పరిధిలోని పుల్లూరు గ్రామానికి (అంజనేయ కొట్టాల) చెందిన చిట్టేటి వెంకటలక్ష్మమ్మ వాస్తవానికి బీసీ సామాజిక వర్గానికి చెందిన మహిళగా తెలుస్తోంది. అయితే, పీఎం అజయ్ – ఏపీ ఎస్ టి సి ఎఫ్ సి లిమిటెడ్ ట్రై కోర్ కింద వచ్చే ఉపాధి రుణాన్ని ఎలాగైనా దక్కించుకోవాలనే ఉద్దేశంతో ఆమె ఎస్టీ (యానాది) కులానికి చెందిన వ్యక్తిగా చూపిస్తూ దరఖాస్తులు సిద్ధం చేశారు. ఇందుకోసం మీసేవ ద్వారా పొందిన కమ్యూనిటీ సర్టిఫికెట్‌ను అడ్డం పెట్టుకొని, స్థానిక "గంగాభవాని" మహిళా పొదుపు సంఘం (ఎస్ హెచ్ జి) ద్వారా రూ. 1,00,000/- రుణం కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ లోన్ వ్యవహారం గ్రౌండ్ లెవెల్ సిబ్బంది నుండి మండల స్థాయి అధికారి వరకు అందరి ప్రోద్బలంతోనే సాగినట్లు ఫైళ్లలోని సంతకాలు, స్టాంపులు స్పష్టం చేస్తున్నాయి.వి. సులోచనా దేవి వివో ఏ(యానిమేటర్) లబ్ధిదారురాలి ఆర్థిక, సామాజిక స్థితిగతులను క్షుణ్ణంగా పరిశీలించాల్సిన ఈమె, సంఘం తీర్మాన పుస్తకాల్లో తప్పుడు వివరాలను నమోదు చేసి అప్పు మంజూరుకు మొదటి సిఫార్సు చేశారు.టి. మునయ్య కమ్యూనిటీ కో–ఆర్డినేటర్): దరఖాస్తు ఫైళ్లను వెరిఫై చేయాల్సిన బాధ్యత ఉండి కూడా, కనీసం నిజా నిజాలు తెలుసుకోకుండానే ఫైల్‌ను ముందుకు కదిపారు.జి. శైలజ (ఏటీఎం– అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్): మండల స్థాయి అత్యున్నత అధికారిగా ఉండి, ఈ నకిలీ దరఖాస్తును నిశితంగా పరిశీలించకుండా ఫైనల్ అప్రూవల్ ఇచ్చి, తన అధికారిక ముద్ర (స్టాంప్) మరియు సంతకంతో లోన్ మంజూరు చేసేశారు.

**నకిలీ ధ్రువపత్రాలు ఎలా వచ్చాయి?** ఈ వ్యవహారంలో అత్యంత కీలకమైన అంశం నకిలీ కుల ధ్రువీకరణ పత్రాలు. అవి ఎక్కడ తయారయ్యాయి? రెవెన్యూ శాఖకు చెందిన అధికారుల ప్రమేయం ఏమైనా ఉందా? లేక ప్రైవేటు వ్యక్తులతో నకిలీ పత్రాలు తయారు చేయించి ఫైళ్లలో జతచేశారా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ధ్రువీకరణ ప్రక్రియలో ఎలాంటి పరిశీలన లేకుండానే రుణాలు ఎలా మంజూరయ్యాయనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.అధికారులకు పైస్థాయి నుండి ఎస్టీ లోన్ల మంజూరుకు సంబంధించి నిర్దిష్టమైన టార్గెట్లు ఉండటమే ఈ అక్రమాలకు ప్రధాన కారణమని సమాచారం. ఆ లక్ష్యాలను ఎలాగోలా పూర్తి చేయాలనే తొందరలో.. కనీసం క్షేత్రస్థాయి విచారణ కూడా లేకుండానే నిధులు విడుదల చేసేశారు. అర్హులైన ఎస్టీ నిరుపేద కుటుంబానికి దక్కాల్సిన ప్రభుత్వ సాయాన్ని, నకిలీ పద్ధతిలో బీసీ మహిళకు కట్టబెట్టడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**విచారణ జరపాల్సిందేనంటున్న మండల ప్రజలు** కేవలం టార్గెట్ల కోసమే ఇలాంటి దొంగ సర్టిఫికెట్లను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ సబ్సిడీ రుణాలను దుర్వినియోగం చేస్తున్న ఖాజీపేట మండల "వెలుగు" అధికారుల తీరుపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ వ్యక్తమవుతోంది. ఈ తప్పుడు లోన్ వ్యవహారంపై జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి, బాధ్యులైన లబ్ధిదారురాలితో పాటు ఆమెకు సహకరించిన యానిమేటర్, సీసీ, ఏపీఎంలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# ప్రజల సమస్యలకు సంతృప్తి చెందేలాగా పరిష్కారాలు అందించాలి

### పీజీఆర్ఎస్ అర్జీల ను గడువు లోగా పరిష్కరించాలి

### జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్



**నంది పత్రిక కర్నూలు బ్యూరో :** ప్రజల సమస్యలకు సంతృప్తి చెందేలా పరిష్కారాలను అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రజల నుండి వివిధ సమస్యలకు సంబంధించిన వినతులు స్వీకరించి, వాటి పరిష్కారంపై అధికారులకు పలు సూచనలు జారీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ మాట్లాడుతూ... ప్రజా సమస్యలకు పరిష్కారం చూపించటం ప్రభుత్వం యొక్క ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ద్వారా అందుతున్న ప్రతి అర్జీని అధికారులు ప్రాధాన్యతతో పరిశీలించి, నిర్ణీత గడువులోపు నాణ్యమైన పరిష్కారం అందించాలని ఆదేశించారు. సమస్యల పరిష్కారం కు ఆలస్యం లేకుండా, ప్రతి అర్జీ ని బాధ్యతాయుతంగా పరిష్కరించాలని సూచించారు. అలాగే వారి సమస్యలకు ఎండార్స్‌మెంట్‌లు స్పష్టంగా, సులభంగా అర్థమయ్యే విధంగా ఉండాలని తెలిపారు. అపరిష్కృత వినతులన్నింటినీ అత్యవసరంగా పరిష్కరించి, ఎలాంటి అర్జీలు మిగిలి పోకుండా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ వెంకటనారాయణమ్మ , స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శివ ప్రసాద్ రెడ్డి మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# షైనింగ్ స్టార్స్ అవార్డులకు ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు ఎంపిక

**జూపాడుబంగ్లా: జూలై : 20: (నంది పత్రిక)** 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను మరింత ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వం షైనింగ్ స్టార్స్ అవార్డులను ప్రవేశపెట్టిందని ఎంఈఓ చిన్న మద్దిలేటి తెలిపారు.2025-26 లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు సృజన 590/600, జగదీశ్వరి576/600 షైనింగ్ స్పోర్స్ అవార్డులు రాష్ట్ర మంత్రి మరియు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా 20,000 రూపాయలు నగదు బహుమతి, మరియు ప్రశంస పత్రంను ఘనంగా స్వీకరించారు. విద్యార్థుల కృషి తల్లిదండ్రుల సహకారం ఉపాధ్యాయుల అంకితభావంతో కూడిన బోధన ఫలితంగా పాఠశాలకు ఈ గౌరవం దక్కిందన్నారు. పాఠశాల సిబ్బంది అభినందించి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని తెలిపారు. విద్యార్థుల మధ్య మరింత పోటీ పెరుగుతుందని తెలిపారు.

# భవన నిర్మాణ కార్మికులకు బిల్డింగ్ వెల్ఫేర్ బోర్డు ద్వారా పూర్తిస్థాయిలో సంక్షేమ పథకాలు అమలు చేస్తే నష్టమేముంది

**డోన్. జూలై 20 . (నంది పత్రిక ):** భవన నిర్మాణ కార్మికులు నిత్యం మృతువుతో పోరాడుతూ పనులు చేస్తున్నారన్నారనీ ఏపీ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎస్ఏ రహిమాన్ అన్నారు. సోమవారం నాడు స్థానిక సిఐటియు కార్యాలయంలో నరసింహయ్య గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు నిత్యం మృతువుతో పోరాడుతూ పనులు చేస్తున్నారు. అలాంటి వారికి రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమం బోర్డును పునర్ ప్రారంభించి సంక్షేమ పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చింది కానీ రెండు సంవత్సరాలు సి ఐ టి యు భవన నిర్మాణ కార్మిక సంఘం దశలవారి పోరాటం చేయడం వలన ప్రభుత్వం దిగివచ్చి సంక్షేమ బోర్డును పునర్ ప్రారంభిస్తామని చెప్పి సంక్షేమ బోర్డును ప్రారంభించింది కానీ గతంలో సంక్షేమ బోర్డులో ఉన్న సంక్షేమ పథకాలను అన్నిటిని అమలు చేయడం లేదు ఇది చాలా అన్యాయం అన్నారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం కార్మికుల ఒత్తిడిని తట్టుకోలేక తూతూ మంత్రంగా సంక్షేమ బోర్డును ప్రారంభించింది.మున్సిపాలిటీ పరిధిలో భవనం నిర్మించు వారి దగ్గర నుండి 1% పర్సంటేజ్ అంటే లక్షకు వేయి రూపాయలు చొప్పున వసూలు చేసి భ వన నిర్మాణ సంక్షేమ బోర్డులో జమ చేయాలి. కార్మికుడు నుండి సభ్యతాలు ద్వారా వసూలు చేసిన డబ్బులు సంక్షేమ బోర్డులో జమ అవుతున్నాయి అన్నారు. రాజకీయ నాయకులు గానీ ప్రభుత్వాధికారులు గాని అందరూ నివసించేది కార్మికుడు నిర్మించిన భవనంలోనే ఉంటున్నారు. అలాంటి కార్మికునికి సంక్షేమ పథకాలు అమలు చేస్తే నష్టం ఏమిటి అని ప్రశ్నించారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం సంక్షేమ బోర్డులో ఉన్న నిధులను కార్మికుల కొరకు ఖర్చు చేయకుండా ఇతర ప్రభుత్వ పథకాలకు నిధులను దారి మళ్ళించడం అంటే కార్మికులకు తీరని అన్యాయం చేస్తున్నారన్నారు. భవన నిర్మాణ కార్మిక సంఘంగా చేస్తున్న డిమాండ్లు భవన నిర్మాణ కార్మికుడు ప్రమాదవశాత్తు పైనుండి కింద పడి మరణిస్తే వారి కుటుంబానికి 10 లక్షల రూపాయలు వికలాంగుడు అయితే ఐదు లక్షల రూపాయలు సాధారణ మరణానికి ఐదు లక్షలు మరియు మట్టి ఖర్చులు దినం ఖర్చులు కలిపి లక్ష రూపాయలు ఇవ్వాలనీ, ప్రసూతి కానుక కింద 50వేల రూపాయలు, పెళ్లి కనుక ఆడపిల్ల పెళ్ళికి లక్ష రూపాయలు ఇవ్వాలని 50 సంవత్సరాలు వయసు నిండిన భవన నిర్మాణ కార్మికులకు ప్రతినెల పదివేల పెన్షన్ ఇవ్వాలని అద్దె ఇళ్లల్లో నివాసముంటున్న భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వము రెండున్నర సెంట్ల స్థలం ఇచ్చి ఇల్లు నిర్మించి కార్మికులకు ఇవ్వాలని, కార్మికుల పిల్లలకు ఉన్నత చదువులకు స్కాలర్షిప్ ఇచ్చి కార్మికులకు ఉపాధి అవకాశం కల్పించి వారి కుటుంబాలని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం ఉందన్నారు. ప్రభుత్వం వివిధ సందర్భాల్లో వెల్ఫేర్ బోర్డు నిధులను దారి మళ్లించి ప్రభుత్వ ఇతర పథకాలకు వాడుకున్న నిధులను తిరిగి వెల్ఫేర్ బోర్డు కు జమ చేసి సంక్షేమ పథకాలు అన్నిటిని పూర్తిస్థాయిలో అమలు చేయాలన్నారు. 2021 వ సంవత్సరం నుండి ప్రమాదవశాత్తు మరణించిన వారు ప్రసవ, పెళ్ళికానుక, వికలాంగుల ఆర్థిక సాయం కొరకు అప్లై చేసుకున్న క్లైమ్లు వేలాదిగా పెండింగ్లో ఉన్నాయి ప్రభుత్వం వాటికి నిధులను వెంటనే విడుదల చేయాలని కోరారు. లేబర్ కార్డు కార్మిక శాఖ కార్యాలయంలోని ప్రింట్ చేసి ఇవ్వాలన్నారు. భవన నిర్మాణ కార్మికులపై తెలుగుదేశం కూటమి ప్రభుత్వానికి ఏమాత్రం ప్రేమ చిత్తశుద్ధి ఉన్న సంక్షేమ బోర్డులో అన్ని పథకాలను అమలు చేసి కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో చాంద్ బాషా, రాజకుమార్, ఖాజా హుస్సేన్, చంటి, మస్తాన్వలి తదితరులు పాల్గొన్నారు.




# శ్రీవిద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి

## జంతర్ మంతర్ దగ్గర లాఠిచార్జి ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం

**నంద్యాల ప్రతినిధి. జూలై 20 . (నంది పత్రిక ):** నీట్ పేపర్ లీకేజీ కి భాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని, దోషులను కఠినంగా శిక్షించాలని సిఐటియు డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పట్టణంలోని పద్మావతి నగర్ సెంటర్లో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ నాగరాజు సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం ఆర్ నాయక్ సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు కే మహమ్మద్ గౌస్ పి వెంకట లింగం సీనియర్ నాయకులు తోట మద్దులు,డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి శివ సిఐటియు ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ నాయకులు కార్యకర్తలు 100 మంది పాల్గొన్నారు.అనంతరం ఈ కార్యక్రమానికి సిఐటియు పట్టణ కార్యదర్శి పి వెంకట లింగం అధ్యక్షత వహించగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు పట్టణ అధ్యక్షులు కే మహమ్మద్ గౌస్, సీనియర్ నాయకులు తోట మద్దులు,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి శివ లు మాట్లాడుతూ....కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం హయంలో వరుసగా పేపర్ లీకేజీలు జరుగుతున్నాయని మండిపడ్డారు.ఒక్క నీట్ పేపర్ వరసగా లీకేజీ అవుతుందని అన్నారు.ఎన్టిఏ అసమర్థత స్పష్టంగా కనపడుతున్నది ఇది బీజేపీ జేబు సంస్థలాగా పని చేస్తుందని అన్నారు. ఎన్నో వేల, లక్షల మంది విద్యార్థులు మరియు తల్లిదండ్రుల కల ను నిరాశ కలిగించేలా చేశారన్నారు. పేపర్ లీకేజీ వల్ల 10 మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని అన్నారు. ఇవన్ని కేంద్ర ప్రభుత్వ హత్యలే అన్నారు. నీట్ పేపర్ లీకేజీ కి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సామాజిక ఉద్యమకారుడు సోనం వాంగ్ చుక్ దీక్షను భగ్నం చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని,సమాధానం చెప్పకుండా పోలీసులను అడ్డుపెట్టుకొని విద్యార్థుల జీవితాలతో చెలగాటమాటాడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని వెంటనే బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా మరియు రాష్ట్ర,దేశవ్యాప్తంగా వేల మంది విద్యార్థులతో కేంద్ర విద్యా శాఖ మంత్రి ఇంటి ముట్టడైన చేస్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ టౌన్ అధ్యక్షుడు శివకుమార్,ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ విజయ్, వరుణ్, మద్దిలేటి, శ్రీధర్, సమీర్, పాములేటి, చంద్రశేఖర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.




**సీఐటీయూ డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ నిరసనకు సిపిఎం మద్దతు**

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నిసార్లు ఎగ్జామ్స్ నిర్వహించిన వాటిలో పేపర్ లీకు కావడం సర్వసాధారణం అయిపోయిందని ఇప్పటికే 16 సార్లు లీకేజీ అయినా లీక్ వీరుల పైన చర్యలు చేపట్టకపోవడం చాలా దుర్మార్గమని వీటివల్ల దేశ యువత భవిష్యత్తును అంధకారంలోకి నెట్టివేసే ప్రయత్నం జరుగుతుందని నీట్ పేపర్ లీకేజీ వలన దాదాపు 10మంది విద్యార్థులు చనిపోవడం జరిగిందని, 25 లక్షల మంది విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, తక్షణమే విచారణ జన్మించి కారకుల అయిన వారి పైన చర్యలు తీసుకోవాలని, లీకేజీ కి బాధ్యత వహిస్తూ కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని వామపక్ష పార్టీలు గత రెండు నెలలుగా అనేక పోరాటాలు చేయడం జరుగుతుందని నేను ఢిల్లీలో జరుగుతున్న జంతర్మంతర్ దగ్గర కార్యక్రమంలో కూడా సిపిఎం పార్టీ గా పాల్గొని మద్దతు తెలపడం జరిగిందని అన్యాయంగా విద్యార్థుల పైన నాటి చార్జ్ చేయడం కేంద్ర ప్రభుత్వ విధానానికి నిదర్శనమని రాబోయే కాలంలో విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న బిజెపి ప్రభుత్వానికి పతనం ప్రారంభం అయిందని ఇప్పటికైనా స్పందించకుంటే ప్రత్యక్ష ఆందోళనలకు సిద్ధపడతామని సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్ హెచ్చరించారు.

## షైనింగ్ స్టార్స్‌లో మెరిసిన రుద్రవరం ఆదర్శ పాఠశాల విద్యార్థిని బండి గౌరి

**రుద్రవరం ప్రతినిధి జులై 20(నంది పత్రిక):** నంద్యాల జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'షైనింగ్ స్టార్స్' కార్యక్రమంలో రుద్రవరం ఏపీ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాల విద్యార్థిని బండి గౌరీ ప్రతిభ చాటింది. ఆమె సాధించిన ఉత్తమ ఫలితాలకు గాను రాష్ట్ర మంత్రి ఎం.డి. ఫరూఖ్, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా చేతుల మీదుగా రూ.20,000 నగదు ప్రోత్సాహకం, ప్రశంసాపత్రం, షీల్డ్‌ను బహుమతిగా అందుకుంది. ఈ సత్కార కార్యక్రమంలో విద్యార్థిని తల్లిదండ్రులు పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు. తమ పాఠశాల విద్యార్థిని జిల్లా స్థాయిలో సత్తా చాటడం పట్ల ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ రజిని, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఆమె మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ గౌరీని ప్రత్యేకంగా అభినందించారు.




## మన డబ్బులు మన లెక్కలు కార్యక్రమం పై శిక్షణ కార్యక్రమం.

**రుద్రవరం ప్రతినిధి జులై 20 (నంది పత్రిక):** మండల కేంద్రం రుద్రవరం లోని వెలుగు కార్యాలయంలో సోమవారం రుద్రమదేవి మండల సమైక్య ఆధ్వర్యంలో మన డబ్బులు మన లెక్కలు అనే కార్యక్రమం పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం వసంతకుమారి మాట్లాడుతూ మండల స్థాయి వివోఏ లతో ఒకరోజు శిక్షణ కార్యక్రమము ఏర్పాటు చేశామన్నారు. ఇందులో ప్రతి సభ్యురాలికి సంబంధించిన సమాచారం అప్పులు,మరియు పొదుపులు , లోన్స్, ఇతరములు 'సూపర్ నారి యాప్' లో సమాచారం చూసుకోవచ్చు. దీని వల్ల ప్రతి సభ్యురాలు కి ఎటువంటి అవకతవకలు జరగకుండ ఉంటుంది అని తెలియజేయండం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్సి మహబూబ్ బాషా, సీసీలు, వివో ఏలు, ఎంఎంఎస్ సభ్యులు పాల్గొన్నారు.




## సంగమేశ్వరం లిఫ్ట్ ఎత్తిపోతల పథకం నిర్మించాలి....సిపిఐ

**కొత్తపల్లి - నంది పత్రిక :** మండలంలో రైతులకు సాగునీరు అందించేందుకు సంగమేశ్వరం లిఫ్ట్ పేరుతో కొత్త ఎత్తిపోతల పథకం నిర్మించి గువలకుంట్ల,వీరాపురం, బావాపురం, నందికుంట, దుద్యాల,లింగాపురం తదితర గ్రామాల వందలాది మంది రైతులకు సాగును అందించాలని శ్రీశైలం నీటి మునక గ్రామాల పట్ల రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి విడాలని సాగునీరు అందించేంతవరకు సిపిఐ పోరాటం కొనసాగిస్తుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏం. రమేష్ బాబు మండల కార్యదర్శి వెంకట శివుడు రైతు సంఘం నాయకులు మోక్షేశ్వరులు హెచ్చరించారు. సోమవారం స్థానిక మండల కేంద్రంలో వారు మాట్లాడాతు మండలంలో మెట్ట ప్రాంతాలు అధికంగా ఉన్నాయని సాగునీరు లేక రైతుల పంట పొలాలు బీడు భూములుగా మారిపోయాయని సాగునీరు అందించేందుకు పాలకులు కృషి చేయాలి అన్నారు.. అడవిని అనుకొని అనేక వేల ఎకరాలు గిరిజనులకు సంబంధించిన భూములు అభివృద్ధికి నోచుకోక సాగు చేయక అడవిలోనే కలిసిపోయే పరిస్థితి ఉందని కావున గిరిజనుల భూముల పట్ల ప్రభుత్వం స్పందించాలన్నారు.. కృష్ణా నది ద్వారా సంగమేశ్వరం లిఫ్ట్ పేరుతో నూతన ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేసి మండలంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలని ఎన్నికల వేళలో నందికొట్కూరు ఎమ్మెల్యే, నంద్యాల ఎంపీ కృషి చేయాలని ఇచ్చిన మాట ప్రకారం రైతుల హామీని నిలబెట్టుకోవాలని వారన్నారు.లేని పక్షంలో రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.



## రికార్డులలో తప్పులు ఉండకూడదు

### - డీప్యూటీ ఎంపీడీఓ కె.పీ.ఆర్ శర్మ



**కొత్తపల్లి - నంది పత్రిక :** స్వర్ణగ్రామాల కార్యాలయాల్లో నిర్వహించే రికార్డులు, రిజిస్టర్లలో ఎటువంటి తప్పులు ఉండకూడదని స్వర్ణగ్రామాల కార్యాలయాల డీప్యూటీ ఎంపీడీఓ కె.పీ.ఆర్ శర్మ సూచించారు. సోమవారం కొత్తపల్లి, దుద్యాల-2 స్వర్ణగ్రామ కార్యాలయాలను తనిఖీ చేశారు. ముందుగా రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించి ఎటువంటి తప్పులు లేకుండా నిర్వహణ చేయాలని సూచించారు. సమయపాలన పాటించాలని. సర్వేలను పూర్తిచేయాలని, సర్ ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. అదేవిధంగా సిటిజన్ ఫీడ్బ్యాక్ రిజిస్టర్ కూడా మెంటేనెన్స్ చేయాలని సూచించారు.

## నందమూరి నగర్ డివైఎఫ్ఐ వార్డు కమిటీ ఎన్నిక

**నంద్యాల ప్రతినిధి. జూలై 20 . (నంది పత్రిక ):** నంద్యాల పట్టణంలో ఉన్న నందమూరి నగర్ యువతతో డివైఎఫ్ఐ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగిందని డివైఫ్ నంద్యాల పట్టణ కార్యదర్శి శివ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందమూరి నగర్ లో ఉన్నటువంటి సమస్యలను అధికార దృష్టికి తీసుకెళ్లడానికి అదేవిధంగా అక్కడి సమస్యలు పై అధ్యయనం చేయడం మరియు ప్రజా సమస్యలు తెలుసుకోవడంలో అదేవిధంగా యువత చెడుమార్గాలు వెళ్లకుండా తల్లిదండ్రులు చెప్పిన మార్గంలో వెళ్లే విధంగా నడుచుకోవడంలో యువతను చేతను చేయడంలో ఈ నందమూరి నగర్ కమిటీ పూర్తిగా పనిచేస్తుందని అదేవిధంగా రానున్న ఎన్నికల్లో ప్రజా సమస్యలపై అధికారులపై ఒత్తిడి తీసుకొని రావడం ముఖ్యంగా వార్డు పనితీరుపై ప్రశ్నించడంలో ఈ కమిటీ ముందుంటుందని వార్డులో ఏ సమస్యలు జరిగిన ప్రజల సొమ్మును దోచుకున్న వారి గుట్టు రట్టు చేస్తామని ప్రజలకు తెలియజేయడంలో ముందుకు వెళ్తామని అదే విధంగానే నందమూరి నగర్ లో ఉన్నటువంటి ప్రధానమైన సమస్య స్మశాన వాటిక నందమూరి నగర్ లో నివసించే ప్రజలకి ఇప్పటిదాకా స్మశానవాటిక ఎక్కడుందో తెలియనటువంటి పరిస్థితుల్లో ఈరోజు ప్రజలు ఉన్నారు. అదేవిధంగా రానున్న రోజుల్లో మున్సిపల్ ఎన్నికల్లో నందమూరి నగర్ ప్రజల సమస్యలు పట్టించుకోని వారిపై ప్రజల చైతన్యవంతం చేసి ప్రధానంగా ఉండే సమస్య తీసుకొని డివైఎఫ్ఐ నందమూరి నగర్ కమిటీ పని చేస్తుందని తెలియజేశారు. ఈ డివైఎఫ్ఐ నందమూరి నగర్ కమిటీ కార్యదర్శి సాయి, అధ్యక్షులు ఇర్ఫాన్ కోరుతున్నామని అన్నారు.నందమూరి నగర్ కమిటీ కమిటీ ప్రధాన కార్యదర్శి సాయి అధ్యక్షుడు ఇర్ఫాన్, కమిటీ సభ్యులు ఫయాజ్, సాయికుమార్ చిన్ను జమాల్ జగన్ షఫీ శేఖర్ విష్ణు కృష్ణ తదితరులతో ఈ కమిటీలను ఇవ్వడం జరిగింది.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు బాధితులకు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి

### సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి

**నందికొట్కూరు. జూలై 20 . (నంది పత్రిక ):** నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి సిఫారసుల మేరకు మంజూరు అయిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బాధితులకు టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అందజేశారు. సోమవారం నందికొట్కూరు పట్టణంలోని బైరెడ్డి రాజశేఖరరెడ్డి స్వగృహంలో పాములపాడు మండలం వెంపెంట గ్రామం బి. పాంథీష్ కు రూ. 1,84,973 లు, నందికొట్కూరు కు చెందిన షేక్. అబ్దుల్ రసీద్ కు రూ. 2,09,243 లు, బండి ఆత్మకూరు మండలం జి. లింగాపురం కు చెందిన అంబటి. సుంకిరెడ్డికి రూ. 88500 లు ఇలా ముగ్గురికి మొత్తం 4,82,716 లక్షల చెక్కులు బాధితులకు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి పంపిణీ చేశారు.



## దేవతామూర్తులకు నీటితో అభిషేకాలు

### -వర్షంకోసం పూజలు

**కొత్తపల్లి నంది పత్రిక :** మండలంలోని గువ్వలకుంట్ల గ్రామంలో ప్రజలు సోమవారం దేవతా మూర్తులకు వర్షకోసం నీటితో ఆదివారం అభిషేకాలు చేశారు. గ్రామ ప్రజలు చేతి పంపులనుంచి బిందెలతో నీటిని తీసుకొని తప్పెటలతో ఊరేగింపుగా శివాలయంలోని శివుడికి, గ్రామ నడిబొడ్డులోని బొడ్రాయికి, సుంకులమ్మ, చేన్నకేశవ స్వామికి, సాయిబాబాకు, జమ్ములమ్మ, లచ్చుమ్మ దేవత మరి ఇతర దేవతలకు నీటితో అభిషేకాలు చేసి వర్షం కురిపించాలని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వర్షకాలం ప్రారంభం అయి రెండునెలలు కావస్తున్నా వర్షాలు పడకపోవడంతో ప్రత్యేక కార్యక్రమాలు చేసినట్లు ప్రజలు తెలిపారు.



## నంద్యాలలో వర్షాల కోసం ముస్లిం సోదరుల ప్రత్యేక ప్రార్థనలు

**- దువా నిర్వహించిన మౌలానా ముఫ్తి అజ్మతుల్లా**

**- పాల్గొన్న ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, మైనార్టీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మనియార్ ఖలీల్**





నంద్యాల పట్టణ భీమవరం రహదారిలో ఉన్న అల్- ఫుర్కాన్ ఈద్గా నందు వర్షాల కోసం ఇస్తిస్కా నమాజ్, ప్రత్యేక దువాను జమాతుల్ ఉలేమా వల్ అయిమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఫౌండేషన్ అధ్యక్షులు అబ్దుల్ హాది సయీది అధ్యక్షతన జరిగిన ప్రత్యేక ప్రార్థనలో మౌలానా ముఫ్తి అజ్మతుల్లా పాల్గొని వర్షం కోసం దువా నిర్వహించారు. రైతులకు ఈ వర్షాలు ఎంతో మేలు చేస్తాయని, గత కొన్ని రోజులుగా వర్షాలు లేక రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆ అల్లా దయవల్ల వర్షాలు కురిసి సమృద్ధిగా పంటలు బాగా పండాలని ప్రత్యేక ప్రార్థనల్లో అల్లాను వేడుకున్నారు. నంద్యాల జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురవాలని ఆ అల్లా దయ వల్ల రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, మైనార్టీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మనియార్ ఖలీల్, ముస్లిం జెఏసీ నాయకులు అబులైస్, సమద్, మదరసా నిర్వాహకులు, మదరసా విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితుల వల్ల రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గత సంవత్సరం ఈ సమయానికి దాదాపుగా అన్ని ప్రాజెక్టులు, డ్యాములు, నదులు నిండాయని, కానీ ఇప్పుడు వర్షాభావం వల్ల కరువు పరిస్థితుల వల్ల ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇటువంటి వర్షాభావ పరిస్థితులలో ఇస్తిస్కా నమాజ్, ప్రత్యేక దువా చేయడం వల్ల ఆ అల్లా కరుణ కటాక్షాల వల్ల వర్షాలు పడే అవకాశం ఉందని, ఈ ప్రత్యేక ప్రార్థనలో పెద్ద సంఖ్యలో పట్టణ ముస్లిం సోదరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మౌలానా ఇద్రిస్, మౌలానా హుసేన్ రషాది, హాఫిజ్ షరీఫ్ సాహెబ్, మౌలానాలు, ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి చొరవతో లో వోల్టేజ్ సమస్య పరిష్కారం.

**నంది పత్రిక ఆత్మకూరు..** వైసీపీ ప్రభుత్వ హయాంలో మోమిన్ మసీదు పెద్దలు మరియు రహమత్ నగర్ ప్రజలు కొత్త కరెంట్ ట్రాన్స్ఫారం, లో వోల్టెజ్ సమస్యను అప్పటి ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి దగ్గరికి వెళ్లి ఎన్ని సార్లు అడిగినా స్పందించకపోవడం వలన ప్రజలు లో వోల్టేజ్ సమస్యతో విసిగిపోయారు. గత వారం రోజుల క్రితం ప్రస్తుత ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి దగ్గరికి మసీదు పెద్దలు, అక్కడి నాయకులు ఈ సమస్యను తీసుకెళ్లగా నెల రోజుల్లో కొత్త ట్రాన్స్ఫారం వేయించి మసీదు కు మరియు అక్కడి ప్రజల ఇబ్బందులు తీరుస్తా అని మాట ఇచ్చాడు. మాటిచ్చిన 10 రోజులకే అనగా ఈరోజు ఎమ్మెల్యే ఆదేశాల మేరకు కొత్త ట్రాన్స్ఫారం వేసే పనిని విద్యుత్ అధికారులు మొదలు పెట్టారు . ఎమ్మెల్యే స్పందించిన తీరుకు అక్కడి ప్రజలు ధన్యవాదములు తెలుపుతున్నారు...



# దళితుల స్మశానం కోసం స్థలం కేటాయించండి.

**తరాలు మారినా, పాలకులు మారినా దళితుల స్మశానం కోసం స్థలం కేటాయింపు చెయ్యని ప్రభుత్వాలు.**

**పంట పొలాలకు వెళ్ళు రస్తా కిరువైపులా ఉన్న పొలం గట్లే దళితుల స్మశానాలు.**



**రుద్రవరం ప్రతినిధి జులై 20 (నంది పత్రిక):** రుద్రవరం మండలం, చిన్న కంబలూరు గ్రామంలో సామాజిక శంఖారావం పేరుతో దళితులు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలపైకుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కె.వి.పి.ఎస్, ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈ బృందంలో కేవిపిఎస్, రైతు సంఘం, కౌలు రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పాల్గొన్నారు. వీరు గ్రామంలోని మాల మరియు మాదిగ పేటలోని దళితుల ఇండ్ల వద్దకెళ్లి వారు ఎదుర్కొనే సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగాసర్వే బృందం ముందు మాల మరియు మాదిగ పేటలోని దళిత యువకులు, మహిళలు మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుండి మా రెండు దళిత కులాలకు మనుషులు చనిపోతే కనీసం పూడ్చుకోవడానికైనా స్థలం ప్రభుత్వాలు కేటాయించకపోవడం వల్ల గ్రామంలోని పంట పొలాలకు వెళ్ళ రస్తా కిరువైపులా గల పొలం గట్ల వెంట శవాలను పూడ్చు కుంటున్నామని,ఒక్కొక్కసారి ఒకే శవం కోసం తీసిన గుంతల్లోనే రెండో శవం పెట్టాల్సిన పరిస్థితి ఎదురవుతుంద నీ, బాగా వర్షాలు కురిసినప్పుడు శవాలు కొట్టుకపోతున్నటువంటి పరిస్థితి ఉందన్నారు.అనేకసంవత్సరాల నుండి ఎంతోమంది అధికారులకు మరియు పాలకులకు విన్నవించుకున్న మా దళితులకు స్మశాన స్థలం కేటాయించడం లేదని దళితులు తమ ఆవేదనను తెలియజేశారు. 200 కుటుంబాలుగా ఉన్న మా దళితుల ఓట్ల అవసరాల కోసం అనేక రకాల భ్రమలు కల్పించే మాటలు చెప్పడం వారి అవసరం తీర్చుకోవడం తప్ప మా సమస్య ఎవరు పట్టించుకోలేదన్నారు. మా తాత, ముత్తాతలు అంతరించినా, నేటికి స్మశాన స్థలం కేటాయింపు అందని ద్రాక్షగా మాకు ఉందని దళితులు తెలియజేశారు. అంతేకాకుండా మాదిగ పేటలో తాగునీటి కోసం పైప్ లైన్ నిర్మించలేదని, రెండు కాలనీలోనూ సిమెంట్లు రోడ్లు వేసిన మరుగు కాలువలు తీయడం వల్ల నీళ్లు రోడ్ల వెంట నిలిచిపోయి వర్షాకాలం అనేక వ్యాధుల బారిన పడుతున్నామని వాపోయారు. గ్రామంలో సుమారు 350 ఎకరాలకు పైగా ప్రభుత్వ భూములు ఉన్నా కూడా ఒక సెంటు కూడా దళితులకు ఇచ్చే వారు కరువయ్యారు అన్నారు.అలాగే ప్రభుత్వాలు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అనేక పథకాలు పెడుతున్న మా దళితులకు దక్కడం లేదని, బ్యాంకు అధికారుల వద్దకు వెళ్లి అడిగిన అగ్రవర్ణాల పూచి, నాయకుల రెకమండేషన్ లేనిదే ప్రభుత్వ పథకాలు అందడం లేదన్నారు. గతం కంటే అంటరానితనం చూడడంలో కొంత మార్పు జరిగిన నేటికీ మమ్మల్ని తక్కువచేసి చూస్తున్నారని, దేవాలయాల్లో ప్రవేశాలు చేస్తే ఎలాంటి అభ్యంతరాలు వస్తాయో అనే అభిప్రాయంతో మేము దేవాలయాలకు వెళ్లడం లేదని, కేవలం కొంతమంది మాత్రమే చర్చిలకు వెళ్తున్నామని, చర్చలకు వెళ్లిన వాళ్లకు క్రిస్టియన్స్ సర్టిఫికెట్స్ ఇస్తామని, రిజర్వేషన్లు రద్దు చేస్తామని ప్రభుత్వాలు చెప్పడంతో మా పిల్లల చదువులు, ఉద్యోగాలు ఆగమ్య గోచరంగం మారుతాయని ఆందోళన మాలో ఉందని తెలియజేశారు. ఈ సందర్భంగా సర్వే బృందంలో పాల్గొన్న రాష్ట్ర నాయకులు టి .రమేష్ కుమార్ మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుండి గ్రామాల్లో అంటరానితనం అనేక రూపాల్లో ఉందని, 79 సంవత్సరాల స్వాతంత్రం పూర్తయిన కాలంలో కూడా కుల వివక్ష కొనసాగుతుందని, గతంలో కెవిపిఎస్ చేసిన పోరాటం ఫలితంగా జస్టిస్ పున్నయ్య కమీషన్ సూచించిన విధంగా కుల రక్కసి అరికట్టడం కోసం ప్రభుత్వాలు గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ భూములను లేదా కొనుగోలు చేసైనా ప్రతి దళిత కుటుంబానికి రెండు ఎకరాల భూమి ఇవ్వాలని నిర్ణయాన్ని ప్రభుత్వాలు అమలు చేయడం లేదన్నారు. దళితుల్లో ఆర్థిక అభివృద్ధి జరగడం లేదన్నారు. నేటికీ ప్రతి గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూమిలను అన్నింటిని అగ్రవర్ణాలే ఆక్రమిస్తున్న ప్రభుత్వాలు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నాయని అన్నారు. అలాగే ప్రతి గ్రామంలోని దళితుల స్మశానం కోసం జీవో నెంబర్ 1235 కేటాయించినా, రెండు ఎకరాల భూమిని కేటాయించి, బోర్ వేయించాలని కమీషన్ సూచించిన కూడా నేటికీ చాలా గ్రామాల్లో స్మశాన స్థలాలు కేటాయించడం లేదు. అందువల్లనే దళితులందరూ ఐక్యంగా ఉంటూ రాజకీయాలకతీతంగా స్మశాన స్థలాన్ని సాధించడం కోసం పోరాటాలు సాగించాలన్నారు. అనంతరం ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి టి. రామచంద్రుడు మాట్లాడుతూ దళితులమంతా ఐక్యం కానంత కాలం కుల వివక్షను ఎదుర్కోవాల్సి పరిస్థితి ఉందని, కనీసం దళిత ప్రజాప్రతినిధులుగా ఎంపికైన వారినీ కూడా సమస్యలపై ప్రశ్నించే హక్కు లేకుండా వారి గొంతు నొక్కి వేస్తూ, వారి పట్ల వివక్షత కొనసాగిస్తున్నారని అన్నారు. కనీసం ఎంపికైన వారిని చట్ట సవల సమావేశాలకు కూడా పిలవడం లేదన్నారు. అందువల్ల మన గ్రామంలోని స్మశాన వాటిక స్థలం సాధన కోసం గ్రామస్థాయి నుండి మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో పోరాటం చేయడం కోసం ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ముందుకు రావాలని, గ్రామంలోని అన్ని దళిత సంఘాలు, రాజకీయ పార్టీలు కూడా స్మశాన సమస్యపై కలిసి పోరాటం చేయటానికి ముందుకు రావాలన్నారు. అందుకు అవసరమైన స్మశాన పోరాట కమిటీని కూడా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్, రైతు సంఘం, కౌలు రైతు సంఘాల జిల్లా నాయకులు ఏ సురేష్, జి. శంకరయ్య మరియు గ్రామంలోని దళితులు ఇన్నయ్య, నరసింహ, విజయ్, వీరాంజి, చింతల రవి, ఓబయ్య, రామస్వామి, ఓబులేసు, చెన్నప్ప, నరసింహారాజు, నరసింహారాజు సుశీలమ్మ తో పాటు దళిత యువకులు మహిళలు పాల్గొన్నారు.

## కారు అబ్రహం సేవలు ప్రశంసనీయం

**నంద్యాల డయాసిస్ బిషప్ రైట్.రెవ. సంతోష్ ప్రసన్న రావు**




**కలసపాడు జులై 20( నంది పత్రిక):** ఉపాధ్యాయ వృత్తికి కారు అబ్రహం చేసిన సేవలు ప్రశంసనీయమని నంద్యాల డయాసిస్ బిషప్ సంతోష్ ప్రసన్న రావు పేర్కొన్నారు. సోమవారం కలసపాడు టౌన్ చర్చ్ ఆవరణలో కారు అబ్రహం ఆదరణ కూడిక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తి తన జీవితంలో చేసిన మంచి పనులే ఆయనకు చిరస్థాయిగా నిలిచి పోతాయన్నారు. ఉపాధ్యాయుడిగా కారు అబ్రహం ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్ది వారి భవిష్యత్తుకు బాట వేశారన్నారు. అంతే కాకుండా,ఆలయ నిర్వహణలో కీలకపాత్ర పోషించారన్నారు. సమాజ సేవతో పాటు దైవ సేవ చేసిన ఆయన ప్రభువు సన్నిధికి చేరుతారన్నారు. ప్రతి వ్యక్తి మరణ అనంతరం ఆస్తి పాస్తులు ధనము బంగారము వెంట తీసుకెళ్ల లేరని ఆయన వెంట తీసుకు వెళ్ళేది కీర్తి ప్రతిష్టలు మాత్రమే అన్నారు. సమాజ సేవ చేసిన కారు అబ్రహం ప్రభు సన్నిధిలో శాశ్వతంగా నిలిచి పోతారన్నారు.. కార్యక్రమంలో ఇన్చార్జి డీన రీ చైర్మన్ రెవరెండ్.బండి శామ్యూల్, ప్రెస్బిటర్ రెవరెండ్ ఆశిష్ గాబ్రియేల్, రెవరెండ్ డాక్టర్ పెరుమాళ్ళ వరప్రసాద్, రెవరెండ్ సంజయ్ మధు,రెవరెండ్ గద్ద మధుకర్, రెవరెండ్ పీటర్, రెవరెండ్ అక్కిదాసరీ జాన్సన్ విజయ్ కుమార్, రెవరెండ్ సతీష్, రెవరెండ్ స్టీఫెన్, రెవరెండ్ సంగటి మధు, రెవరెండ్ కృపాకర్, రెవరెండ్ ఆశీర్వాదం, రెవరెండ్ రజీత్, శ్రీమతి దాసరి బ్యూలా సంతోష్,ఏసుదాస్ స్వామిపాదం, ఎలిమెంటరీ స్కూల్ జాతీయ నాయకులు పిల్లి రమణారెడ్డి, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్, జోజయ్య నాయుడు బోయిల్ల రోశిరెడ్డి, సత్య నారాయణ, నాగదాసరి రవి క్రీస్తుదారి,బత్తుల కిషోర్, పెద్దిటీ సైమన్,పల్లవోలు కమలాకర్,పబ్బతి ప్రసన్న, బత్తుల డేవిడ్,పెట్లు వరదరాజు, తెలుగు రాష్ట్రాల ఫిలిం క్రిటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బత్తుల ప్రసాద్, జాకోబ్,కారు రత్న ప్రభాకర్,ఎద్దు సురేష్, కురేష్,కారు రవి, పెద్దిటి సునీల్,కారు.జె. ప్రవీణ్ కుమార్,హానోక్, తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ భూములు కౌలుకు బహిరంగ వేలాలు



**రుద్రవరం ప్రతినిధి జులై 20 (నంది పత్రిక):** మండల పరిధిలోని చిలకలూరు గ్రామంలో వెలసిన శ్రీ చెన్నకేశవ స్వామి, శ్రీ ఈశ్వర స్వామి దేవస్థానములకు సంబంధించిన దేవాలయ మాన్యం భూములకు ఆళ్లగడ్డ గ్రూపు దేవస్థానములు 1 ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సాయి జయచంద్రా రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం కౌలుకు బహిరంగ వేలంపాటలు నిర్వహించారు. ఈ వేలం పాటలలో 38.99 ఎకరముల దేవాలయ మాన్యం భూములకు వేలం నిర్వహించగా రూ. 5.78,000 ఆదాయం సమకూరింది. గత ఏడాది నిర్వహించిన వేలం పాటల కన్నా ఈ ఏడాది 52 ఆదాయం తగ్గిందని, వేలం పాటల ద్వారా వచ్చిన ఆదాయంతో ఆలయాల అభివృద్ధి పనులు చేపట్టేందుకు కృషి చేయడం జరుగుతుందని, ముందుగా ఆలయాల చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని ఈవో తెలిపారు. ఈ వేలం పాటలలో గ్రామ రైతులు పాల్గొనగా ఎస్సై జయప్ప ఆధ్వర్యంలో ఏఎస్ఐ భూపాల్ రెడ్డి పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## కర్నూలు సి. క్యాంపు రైతు బజార్‌లో పొదుపు లక్ష్మి గ్రూపుల మహిళలకు స్టాల్స్ కేటాయించాలి

**- కలెక్టరేట్ ఎదుట మహిళల ధర్నా**

**- జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పణ**

**- ప్రజా చైతన్య పార్టీ నేత క్రాంతి కుమార్ మద్దతు**



**కర్నూలు, జూలై 20 నంది పత్రిక :** కర్నూలు మండలం మిలిటరీ కాలనీకి చెందిన సుమారు 14 పొదుపు లక్ష్మి గ్రూపుల మహిళలు సి. క్యాంపు రైతు బజార్‌లో తమకు కూడా కూరగాయల విక్రయానికి స్టాల్స్ కేటాయించాలని డిమాండ్ చేస్తూ సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. గత 30 సంవత్సరాలుగా కొద్ది గ్రూపులకే స్టాల్స్ కేటాయిస్తున్నారని, అర్హత కలిగిన కొత్త గ్రూపులకు కూడా అవకాశం కల్పించాలని కోరారు. 1997 నుంచి కొనసాగుతున్న తమ పొదుపు లక్ష్మి గ్రూపులకు జీవనోపాధి కోసం రైతు బజార్‌లో స్టాల్స్ అవసరమని మహిళలు తెలిపారు. గత నెల 22వ తేదీన కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేయగా ప్రస్తుతం ఖాళీలు లేవని, రైతు బజార్ విస్తరణ అనంతరం అవకాశం కల్పిస్తామని అధికారులు హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే గ్రూపులకు శాశ్వతంగా స్టాల్స్ కేటాయించే విధానానికి బదులుగా మూడు లేదా ఐదు సంవత్సరాల కాలపరిమితితో మార్పిడి విధానాన్ని అమలు చేస్తే అన్ని గ్రూపులకు సమాన అవకాశాలు లభిస్తాయని జాయింట్ కలెక్టర్‌కు వివరించారు. సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ హామీ ఇచ్చినట్లు మహిళలు తెలిపారు. ప్రస్తుతం స్టాల్స్ పొందిన కొందరు సభ్యులు స్వయంగా వ్యాపారం నిర్వహించకుండా ఇతరులకు అప్పగిస్తున్నారనే ఆరోపణలపై విచారణ చేపట్టి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు అర్హులైన కొత్త పొదుపు లక్ష్మి గ్రూపులకు స్టాల్స్ కేటాయించాలని మహిళలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రజా చైతన్య పార్టీ తెలుగు రాష్ట్రాల ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్ మాట్లాడుతూ, పేద మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. ఈ సమస్యను అధికారులు వెంటనే పరిష్కరించకపోతే సి. క్యాంపు రైతు బజార్ ఎదుట శాంతియుత ధర్నా నిర్వహించడంతో పాటు, అవసరమైతే రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి కూడా ఈ అంశాన్ని తీసుకెళ్తామని హెచ్చరించారు.

## దొర్నిపాడు ప్రభుత్వ పాఠశాల విద్యార్థి ఎద్దుల అఖిల్ ప్రకాష్ కు షైనింగ్ స్టార్ అవార్డు

**మంత్రి ఎన్ ఎం డి ఎన్ఎండి ఫరూక్**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి - ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి చేతుల మీదుగాఎద్దుల అఖిల్ ప్రకాష్ కు అవార్డు అందజేత**



**ఆళ్లగడ్డ ప్రతినిధి జూలై 20 నంది పత్రిక** ఆళ్లగడ్డ నియోజకవర్గం లోని మండల కేంద్రమైన దోర్నిపాడు జడ్పీ హైస్కూల్ పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎద్దుల అఖిల్ ప్రకాష్ అనే విద్యార్థికి సోమవారం నంద్యాలలోని ఏ ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి ఎన్ఎండీ ఫరూక్ జిల్లా కలెక్టర్ రాజకుమారి, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, షైనింగ్ స్టార్ అవార్డును అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి 600 మార్కులకు గాను 573 మార్కులు సాధించిన అఖిల్ ప్రకాష్ ను రాష్ట్ర మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ జిల్లా కలెక్టర్ రాజకుమారి ప్రత్యేకంగా అభినందించారు. ఆళ్లగడ్డ మండల తహసీల్దార్ గా పనిచేస్తున్న జ్యోతి రత్నకుమారి కుమారుడు అయిన అఖిల్ ప్రకాష్ ను జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన రెడ్డి తదితరులు అభినందించారు.

## ముస్సిపల్ అసిస్టెంట్ కమిషనర్‌గా కళ్యాణిబాయి



**నంద్యాల సిటీ బ్యూరో జూలై 20 ( నంది పత్రిక )** నంద్యాల మున్సిపాలిటీలో అసిస్టెంట్ కమిషనర్‌గా కళ్యాణిబాయి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆమె మున్సిపల్ కమిషనర్ బి. శేషన్నను మర్యాదపూర్వకంగా కలిసి పలు పరిపాలనా అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా ప్రజలకు మెరుగైన మున్సిపల్ సేవలు అందించే దిశగా సమర్థవంతంగా పనిచేస్తానని కళ్యాణిబాయి పేర్కొన్నారు. పట్టణాభివృద్ధి, పారిశుధ్యం, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వ లక్ష్యాల సాధనకు కృషి చేస్తానన్నారు. అసిస్టెంట్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన కళ్యాణిబాయికి మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, పలువురు ప్రముఖులు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఆమె విజయవంతంగా విధులు నిర్వహించాలని ఆకాంక్షించారు.

# వసతులు కల్పించరా!



**బండి ఆత్మకూరు నంది పత్రిక జూలై 20 :** బండి ఆత్మకూరు లోని జగనన్న కాలనీలో సరైన వసతులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాలనీలో సరైన రోడ్ల సౌకర్యం లేదు మురుగునీటి కాలువలు ఏర్పాటు చేయకపోవడం వల్ల చిన్న వర్షం పడితే చాలు రోడ్లన్నీ నీటిమయంగా బురద మయంగా మారిపోతున్నాయి. సోమవారం నాడు కురిసిన వర్షం కారణంగా కాలనీ అంతా బురదమయంగా మారిపోయింది. రోడ్లపై వర్షం నీటి నిలిచిపోవడం వల్ల దోమలు వ్యాప్తి చెంది ప్రజలు అనారోగ్యాల బారిన పడే ప్రమాదం ఉందని పేర్కొంటున్నారు. కాలనీలో సరైన వసతులు కల్పించాలని అధికారులకు పలుమార్లు విజ్ఞప్తి చేస్తున్నప్పటికీ పట్టించుకోవడంలేదని ఆ ప్రాంత వాసులు విచారం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు ప్రాథమిక అవసరాలైన రోడ్లు డ్రైనేజీ వంటి నిర్మాణాలు చేపట్టాల్సిన బాధ్యత ప్రభుత్వం అధికారులపై ఉందని అన్నారు. అధికారులు విషయంలో స్పందించి కాలనీలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలను చేపట్టాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.

## రూ. 3 కోట్ల 10 లక్షల వ్యయంతో పునః నిర్మించిన తారు రోడ్డును ప్రారంభించిన రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్



**నంద్యాల సిటీ బ్యూరో,గోస్పాడు.. జిల్లెల్ల జులై 20 (నంది పత్రిక )** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా గోస్పాడు నుండి జిల్లెళ్ల మీదుగా కామినేనిపల్లె వరకు రూ. 3 కోట్ల 10 లక్షలతో పునః నిర్మించిన తారు రోడ్డును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ రోడ్డు నిర్మాణంతో గోస్పాడు , జిల్లెళ్ల మరియు కామినేనిపల్లె గ్రామ ప్రజల దశాబ్దాల కాలం నాటి రవాణా ఇబ్బందులు తొలగిపోయాయన్నారు, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు మంత్రి ఎన్ఎండి ఫరూక్ కి, కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు మరియు అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ గారు మాట్లాడుతూ గత ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు పూర్తిగా ధ్వంసమై, ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడ్డారని . ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న మన కూటమి ప్రభుత్వం.. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు . ఇందులో భాగంగానే, రూ. 3 కోట్ల 10 లక్షల వ్యయంతో గోస్పాడు నుండి జిల్లెళ్ల మీదుగా కామినేనిపల్లె వరకు ఈ తారు రోడ్డు పునః నిర్మాణం జరిగిందన్నారు . ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు, మంత్రి నారా లోకేష్ గారి నాయకత్వంలో రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి సీసీ రోడ్డు సౌకర్యం కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం అన్నారు . నంద్యాల జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో నిరంతరం కృషి చేస్తాం" అని తెలిపారు . ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జిల్లెల్ల సదాశివరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, ఎం కృష్ణాపురం బాలిశ్వర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, యాలూరు గంగుల వెంకటరెడ్డి , జూలపల్లె ఓబుల్ రెడ్డి, గోస్పాడు విశ్వనాథ్ రెడ్డి, ఫరూక్ హుస్సేన్, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి , సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు




## నీటి కుంటలో పడి మృతి చెందిన నాగన్న కుటుంబానికి బుగ్గన పరామర్శ

**బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత**

**వైఎస్సార్‌సీపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది: మాజీ మంత్రి భరోసా**



**నందిపత్రిక –ప్యాపిలి** ఇటీవల ప్రమాదవశాత్తు నీటి కుంటలో పడి మరణించిన కురువ చిన్న నాగన్న కుటుంబాన్ని రాష్ట్ర మాజీ ఆర్థిక మంత్రి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి సోమవారం పరామర్శించారు.నల్లమేకలపల్లె గ్రామంలో కొద్ది రోజుల క్రితం గొర్రెలను కాపాడబోయి, ప్రమాదవశాత్తు నీటి కుంటలో పడి కురువ చిన్న నాగన్న మృతి చెందిన విషయం విదితమే. ఈ విషాద ఘటన గురించి తెలుసుకున్న మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి సోమవారం బాధిత కుటుంబ సభ్యులను స్వయంగా కలిసి ఓదార్చారు. ప్రమాదం జరిగిన తీరును కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని, వారికి తన గాఢ సానుభూతిని తెలియజేశారు.

**అధైర్యపడొద్దు.. పార్టీ అండగా ఉంటుంది!** ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తక్షణ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఇలాంటి క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులు అధైర్యపడవద్దని కోరారు. బాధిత కుటుంబానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ఏ అవసరం వచ్చినా తాము ముందుంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మీట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ శ్రీరాములు, సోమేశ్ యాదవ్, రాష్ట్ర వ్యవసాయ విభాగం కార్యదర్శి మెట్టు వెంకటేశ్వర రెడ్డి, బోరెడ్డి పుల్లారెడ్డి, జిల్లా యూత్ విభాగం ఉపాధ్యక్షుడు గజేంద్రనాథ్ రెడ్డి,బోరా మల్లికార్జున రెడ్డి, బోరెడ్డి రాము, కొండయ్య, ప్రేమ్ సాగర్ రెడ్డి, అలేబాదు బాలయ్య, రోసి రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, అశోక్ రెడ్డి, బయ్యపురెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి, దశరథ రామయ్య, రామస్వామి, శివరాజు, సుంకిరెడ్డి, భాస్కర్ రెడ్డి, శీను, బ్రహ్మానంద రెడ్డి, కుమార్ రెడ్డి, రామకృష్ణ, జయరామిరెడ్డి, పెద్ద నాగిరెడ్డి, వెంకటేష్, రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏనుగుమర్రి పాఠశాల విద్యార్థిని పి. రాగనిత్యకు 'షైనింగ్ స్టార్' అవార్డు

**మండల టాపర్‌గా నిలిచిన విద్యార్థినికి రూ.20,000 నగదు బహుమతి**

**హర్షం వ్యక్తం చేసిన హెచ్ఎం రాజశేఖర్**

**నందిపత్రిక –ప్యాపిలి** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యాశాఖ ఆదేశాల మేరకు నంద్యాల పట్టణంలోని ఏఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో 'షైనింగ్ స్టార్స్ అవార్డ్స్ 2025-26' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని పి. రాగనిత్య జిల్లా స్థాయి 'షైనింగ్ స్టార్' అవార్డును అందుకుంది. పదో తరగతి పరీక్షల్లో 587 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచిన రాగనిత్యకు ఈ ప్రతిష్టాత్మక అవార్డు లభించింది.

కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి ఎన్.ఎమ్.డి. ఫరూక్, ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజకుమారి, జిల్లా విద్యాశాఖాధికారి జనార్దన్ రెడ్డి చేతుల మీదుగా విద్యార్థిని రాగనిత్య ఈ అవార్డును స్వీకరించింది. అవార్డుతో పాటు 20 వేల రూపాయలు నగదు ప్రోత్సాహకం, మెడల్, ప్రశంసా పత్రాన్ని అతిథులు ఆమెకు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ... ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అందిస్తున్న ఈ అవార్డులు వారిలో ఎంతో స్ఫూర్తిని, గుర్తింపును నింపుతాయని పేర్కొన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి, తమ తల్లిదండ్రులకు, చదువు చెప్పిన ఉపాధ్యాయులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.తమ పాఠశాల విద్యార్థిని రాగనిత్య జిల్లా అధికారుల చేతుల మీదుగా రాష్ట్ర స్థాయి గుర్తింపు పొందిన అవార్డును అందుకోవడం పట్ల ఏనుగుమర్రి జెడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు యు.ఎమ్. రాజశేఖర్ ఉపాధ్యాయ బృందం తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. రాగనిత్య కష్టపడే తత్వమే ఆమెను ఈ స్థాయికి చేర్చిందని, మిగిలిన విద్యార్థులకు ఆమె ఒక రోల్ మోడల్‌గా నిలిచిందని కొనియాడారు. విద్యార్థిని సాధించిన ఈ విజయం పట్ల పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ రాగనిత్యకు అభినందనలు తెలిపారు.



# ప్రతిభకు రాష్ట్ర ప్రభుత్వ ఘన సత్కారం...

## 227 మంది మెరిట్ విద్యార్థులకు 'షైనింగ్ స్టార్స్' అవార్డులు

**కష్టపడి చదివితే విజయమే సొంతం...**
**విద్యార్థులకు మంత్రి ఎన్.ఎండీ. ఫరూక్ పిలుపు**
**ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి... మెరిట్ విద్యార్థులకు**
**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా సూచన**
**ప్రతిభను ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యం...**
**షైనింగ్ స్టార్స్ అవార్డుల ప్రధానోత్సవంలో మంత్రి**
**రూ.20 వేల నగదు ప్రోత్సాహకం, గోల్డ్ మెడల్‌తో 227 మంది విద్యార్థులకు ఘన సన్మానం**



**నంద్యాల బ్యూరో, జూలై 20(నంది పత్రిక):–** ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ద్వారానే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించి రాష్ట్రానికి, దేశానికి గర్వకారణంగా నిలుస్తారని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎండీ. ఫరూక్ అన్నారు. సోమవారం నంద్యాల పట్టణం చాబోలు రోడ్డులోని ఏఎస్ఆర్ ఫంక్షన్ హాలులో, 2025–26 విద్యా సంవత్సరంలో పదో తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సత్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన "షైనింగ్ స్టార్స్ అవార్డ్స్ – 2026" జిల్లా స్థాయి ప్రధానోత్సవ కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి శంకర్ నాయక్, జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎండీ. ఫరూక్ మాట్లాడుతూ ప్రతిభకు ప్రభుత్వ, ప్రైవేట్ అనే తేడా ఉండదని, కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రతి విద్యార్థిని ప్రభుత్వం సమానంగా గౌరవిస్తోందన్నారు. అందిస్తున్న నగదు ప్రోత్సాహకాన్ని విద్యార్థులు తమ ఉన్నత విద్య కోసం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు ఐఏఎస్, ఐపీఎస్ వంటి ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని పట్టుదలతో ముందుకు సాగాలని, తల్లిదండ్రుల త్యాగాలను ఎప్పటికీ మరవకూడదన్నారు. ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం, పేద విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణం, విద్యా నాణ్యత పెంపు వంటి అనేక సంస్కరణలను అమలు చేస్తోందని తెలిపారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చొరవతో 16,347 మంది ఉపాధ్యాయులను డీఎస్సీ ద్వారా నియమించడం విద్యారంగానికి బలాన్నిచ్చిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రత్యేకంగా ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. పరీక్షలకు తాను ముందు ఇచ్చిన హామీ మేరకు అత్యధిక మార్కులు సాధించిన ఓ విద్యార్థినికి మూడు గ్రాముల బంగారు కమ్మలు అందజేశారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ముఖ్యమంత్రి, హెచ్ఆర్డీ మంత్రి నారా లోకేష్ ఆలోచనల మేరకు ప్రతిభను ప్రోత్సహించేందుకు "షైనింగ్ స్టార్స్" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిభావంతులైన విద్యార్థులు ఉన్నత విద్యలో మరింత రాణించి దేశాభివృద్ధికి తోడ్పడే ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు పిల్లలపై అనవసర ఒత్తిడి తీసుకురాకుండా వారి అభిరుచులు, సామర్థ్యాలకు అనుగుణంగా ఉన్నత విద్యను ఎంచుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. పోటీ ప్రపంచంలో విజయం సాధించాలంటే సబ్జెక్టుపై లోతైన అవగాహన, విశ్లేషణాత్మక అధ్యయనం, ఆత్మవిశ్వాసం ఎంతో అవసరమని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల మౌలిక సదుపాయాల బలోపేతం, 'సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర' కిట్లు, 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం', ఉపాధ్యాయులకు ఆధునిక శిక్షణ, విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తోందని కలెక్టర్ వివరించారు. ఈ నెల 24వ తేదీన నిర్వహించే మెగా పేరెంట్ – టీచర్ మీటింగ్ లో తల్లిదండ్రులంతా తప్పనిసరిగా పాల్గొనాలని కోరారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ "షైనింగ్ స్టార్స్" అవార్డు కేవలం నగదు ప్రోత్సాహకం మాత్రమే కాదని, విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించి వారిలో ఆత్మవిశ్వాసం, పట్టుదల, ఉన్నత లక్ష్యాల సాధనకు స్ఫూర్తినిచ్చే కార్యక్రమమని అన్నారు. అవార్డులు అందుకున్న వారిలో బాలికలు అధిక సంఖ్యలో ఉండడం మహిళా సాధికారతకు నిదర్శనమన్నారు. విద్య కోసం తల్లిదండ్రులు చేసే ప్రతి రూపాయి ఖర్చు భవిష్యత్తుకు పెట్టుబడిగా మారుతుందని, పదో తరగతి లేదా ఇంటర్మీడియట్‌తోనే చదువు ఆపకుండా ఉన్నత విద్యను అభ్యసించి సమాజానికి, రాష్ట్రానికి, దేశానికి సేవ చేసే స్థాయికి ఎదగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా స్థాయిలో ఎంపికైన పదో తరగతిలో 183 మంది, ఇంటర్మీడియట్‌లో 44 మంది సహా మొత్తం 227 మంది మెరిట్ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఒక్కొక్కరికి రూ.20 వేల నగదు ప్రోత్సాహకం, ప్రశంసా పత్రం, గోల్డ్ మెడల్ లను అందజేసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, తల్లిదండ్రులు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ ప్రోత్సాహాన్ని హర్షం వ్యక్తం చేసారు. ప్రతిభావంతులైన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, డిప్యూటీ డిఈఓలు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జూపాడు బంగ్లా మండల ప్రజా పరిషత్ ప్రత్యేక సమావేశం.

### 29న మండల ఉపాధ్యక్షుడు ఎన్నిక



**జూపాడుబంగ్లా,జూలై :20 :(నందిపత్రిక ):** జూపాడుబంగ్లా మండల ప్రజా పరిషత్ ప్రత్యేక సమావేశం ఈనెల 29వ తేదీన నిర్వహించడం జరుగుతుందని మండల అభివృద్ధి అధికారి గోపికృష్ణ సోమవారం తెలిపారు. మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు–1 పై అవిశ్వాస తీర్మానం 2–05–2026 నెగ్గడంతో ఖాళీ అయిన ఉపాధ్యక్షుడు –1 స్థానానికి రాష్ట్ర ఎన్నికల సంఘం ఈనెల 16వ తేదీన ఎన్నిక నోటిఫికేషన్ జారీ చేసిందన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈనెల 29వ తేదీన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఉపాధ్యక్షులు –1 ఎన్నుకోవడం జరుగుతుంది అని ఆయన తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల ఎంపీటీసీలు ప్రత్యేక సమావేశానికి హాజరై ఉపాధ్యక్షుని ఎన్నికల్లో పాల్గొనవలసిందిగా ఆయన కోరారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచిత రక్త గ్రూప్ పరీక్షల శిబిరం



**నందిపత్రిక –ప్యాపిలి** ప్యాపిలి స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత రక్త వర్గం పరీక్షా కార్యక్రమం సోమవారం నిర్వహించబడింది. విద్యార్థులలో ఆరోగ్యంపై అవగాహన కల్పించడమే ధ్యేయంగా ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో సుమారు 90 మంది విద్యార్థులకు ఉచితంగా రక్త పరీక్షలు నిర్వహించి, వారి బ్లడ్ గ్రూపులను నిర్ధారించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం మాట్లాడుతూ, విద్యార్థి దశ నుంచే ఆరోగ్య స్పృహ కలిగి ఉండటం ఎంతో అవసరమన్నారు. రక్తం శరీరానికి ప్రాణాధారమని, అత్యవసర సమయాల్లో తమ రక్త వర్గం ఏంటో తెలియకపోవడం వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ పరీక్షల ద్వారా విద్యార్థులు తమ బ్లడ్ గ్రూప్ తెలుసుకోవడమే కాకుండా, భవిష్యత్తులో ప్రాణాపాయంలో ఉన్న వారికి రక్తదానం చేసి సామాజిక సేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఆపద సమయంలో ఇతరులకు రక్తం ఇవ్వాలన్నా లేదా మనకు అవసరమైనప్పుడైనా రక్త వర్గంపై కచ్చితమైన అవగాహన ఉండటం ప్రాణ రక్షణతో సమానమని ఆయన వివరించారు. ఈ శిబిరంలో శ్రీ వెంకటేశ్వర ల్యాబ్ టెక్నీషియన్స్ కమల్ నాగసాయి విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించి నివేదికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ నవీన పాటి, అధ్యాపకులు అనంతలక్ష్మి, ముస్తాక్, వెంకటరమణ, ఓబులేసు, మద్దిలేటి, వెంకటేశ్వర్లు, మురళి మోహన్, శంకరయ్య, సురేష్, మంజునాథ్, వన్నూర్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈనెల 20 తేది నుండి 30 వరకు పెన్డౌన్ ఆందోళన

### దస్త లేఖర్ల సంఘం అధ్యక్షుడు సంజీవరాయుడు



**ఆళ్లగడ్డ ప్రతినిధి జూలై 20 నంది పత్రిక** ఆళ్లగడ్డ పట్టణంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ దస్తావేఖర్ల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు స్టాంప్ వెండర్లు ఈ నెల 20వ తేదీ నుంచి 30వ తేదీ వరకు పెన్‌డౌన్ ఆందోళన చేపట్టినట్లు సంఘ అధ్యక్షుడుసంజీవరాయుడు తెలిపారు.తమ సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ ఆందోళన నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. పెన్‌డౌన్ సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణకు సహకారం అందించాలని కోరుతూ ఆళ్లగడ్డ పట్టణ పోలీస్ స్టేషన్‌లో సీఐ నాగరాజారావును కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లపై సానుకూలంగా స్పందించి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని డాక్యుమెంట్ రైటర్స్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దస్తావేఖర్ల సంఘం నాయకులు, స్టాంప్ వెండర్లు పాల్గొన్నారు.

## విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

### అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా

### ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 130 ఫిర్యాదులు.



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు కొత్తపేటలోని కర్నూలు టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో, కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 130 ఫిర్యాదులు అందాయి.

**వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని...** 1) కర్నూలు గాయత్రి ఎస్టేట్ కు చెందిన ఒక మెడికల్ షాప్ యజమాని మా మెడికల్ ఎజెన్సీ నుండి మందులు కొనుగోలు చేసి డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేసున్నాడని కర్నూలు కొత్తపేటకు చెందిన రాజు ఫిర్యాదు చేశారు. 2) కర్నూలు మాధవి నగర్ లో ఉండే నా అల్లుడు రాజేష్ కుమార్ రెడ్డి కోర్టు విచారణలో ఉన్న ముగ్గురు సాక్షులను బెదిరిస్తున్నాడని ప్రాణ రక్షణ కల్పించాలని కర్నూలు , వెంకటరమణ కాలనీ కి చెందిన ఒక మహిళ ఫిర్యాదు చేశారు.3) పొలంలో దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని దేవనకొండ మండలం, నల్లచెల్లిమల గ్రామానికి చెందిన ప్రమీల ఫిర్యాదు చేశారు. 4) నా కొడుకు , కోడలు చూసుకోవడం లేదని అన్నం పెట్టకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని కర్నూల్, నాగప్ప వీధి కి చెందిన ఈశ్వరమ్మ ఫిర్యాదు చేశారు. 5) ఇంట్లో ఉన్న ఏడు సంచుల వరి బియ్యం ఎత్తుకెళ్లిన వారిపై చర్యలు తీసుకోవాలని నేను, నా పిల్లలు పస్తులు ఉండే పరిస్థితి ఏర్పడిందని న్యాయం చేయాలని సి . బెలగల్ మండలం, ముడుమాల గ్రామానికి చెందిన జయమ్మ ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో సీఐలు శివశంకర్, రామాంజులు, మస్తాన్ వలి పాల్గొన్నారు.

## సత్యాగ్రహ దీక్షను జయప్రదం చేయండి

### అఖిలపక్షం కన్వీనర్ జి. సోమన్న పిలుపు



**నంద్యాల ప్రతినిధి. జూలై 20 . (నంది పత్రిక ):**నంద్యాల స్థానిక సిపిఐ కార్యాలయంలో సత్యాగ్రహ దీక్ష కరపత్రాలను విడుదల చేయడం జరిగింది.కార్యక్రమములో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పి రాజు వ్యవసాయ కార్మిక సంఘం మహానంది మండల అధ్యక్షుడు లక్ష్మణ్ రైతు సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు వి రాజేశ్వరరావు విడుదల చేయడం జరిగింది.పై నాయకులు మాట్లాడుతూ నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం (ఆర్. ఏ. ఆర్.ఎస్.) ప్రాగాణములోని తాత్కాలికంగా ఏర్పాటు చేసిన కలెక్టర్ కార్యాలయాన్ని తరలించడానికి ప్రభుత్వ భూములు లేవని రెండున్నర సంవత్సరాలుగా ప్రభుత్వం చెబుతుంది.కానీ అదే ప్రభుత్వం నూనెపల్లె మార్కెట్ యార్డులోని సుమారు 60 కోట్ల రూపాయలు విలువైన రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నిర్మాణానికి కేవలం ఎకరానికి సంవత్సరానికి 1000రూ. 33 సంవత్సరాలు కేటాయించింది.మార్కెట్ యార్డ్ రైతుల కోసమా – రాజకీయ పార్టీల కోసమా మార్కెట్ యార్డ్ ల ప్రధాన ఉద్దేశం రైతులకు మార్కెటింగ్ నిల్వ సదుపాయాలు బ్యాంకు రుణాలు గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి తోడ్పడడమే. అలాంటి మార్కెట్ యార్డులను పోలోపేతం చేయాల్సిన ప్రభుత్వం వాటిని నిర్వీర్యం చేస్తూ వాటి ఆస్తులను ఇతర అవసరాలకు మళ్ళిస్తుంది. దీనికి పరాకాష్టంగా నూనెపల్లె మార్కెట్ యార్డులోని రెండు ఎకరాల భూమిని తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి కేటాయించడం జరిగింది.సత్యాగ్రహం డిమాండ్ మార్కెట్ యార్డ్ భూమి కేటాయింపును వెంటనే రద్దు చేయాలి.నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం (ఆర్. ఏ. ఆర్. ఎస్.) నుంచి తాత్కాలిక కలెక్టరేట్ కార్యాలయాన్ని వెంటనే తరలించాలి.రైతు సంక్షేమం కోసం మార్కెట్ యార్డును వ్యవసాయ పరిశోధన సంస్థలను బలోపేతం చేయాలి.ప్రజా ఆస్తుల పరిరక్షణ – వ్యవసాయ రంగ పరిరక్షణతో సమగ్ర అభివృద్ధి కోసం రైతులు వ్యవసాయ కూలీలు కౌలు రైతులు నంద్యాల జిల్లా వ్యాప్తంగా ప్రజానికం తారాలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో షేక్ మౌలాలి (దస్తగిరి) వెంకటపతి కుమార్ మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతిని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత..



**బనగానపల్లె జులై 20నందిపత్రిక** ప్రకృతిని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అందుకు అనుగుణంగా అందరం కృషి చేయాలని మంత్రి సతీమణి బీసి ఇందిరమ్మ పేర్కొన్నారు. సోమవారం ప్రముఖ శైవ క్షేత్రమైన శ్రీ యాగంటి ఉమా మహేశ్వర స్వామి వారి దేవస్థానంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన మాతృశక్తి ప్రాంత అభ్యాస వర్గ కార్యక్రమానికి బీసీ ఇందిరమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ నిర్మూలన అవసరం, సనాతన ధర్మం యొక్క గొప్పతనం గురించి పాల్గొన్న వారికి ఆమె అవగాహన కల్పిస్తూ, ప్రకృతిని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.

## పంట బీమా ప్రీమియం రైతులతో కట్టించడం దారుణం ప్రభుత్వమే పూర్తిగా భరించాలి: సిపిఐ



**ప్యాపిలి. జూలై 20 . (నంది పత్రిక ):**రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ )ప్యాపిలి మండల కార్యదర్శి జె.మహేష్ తీవ్రంగా విలేఖర్ల సమావేశంలో ఖండించారు . ఒకవైపు సాగు ఖర్చులు విపరీతంగా పెరిగి, మరోవైపు గిట్టుబాటు ధరలు లేక రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతుంటే, పంట బీమా ప్రీమియం పేరుతో రైతుల జేబులు ఖాళీ చేయడం ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానానికి నిదర్శనం.ప్రకృతి వైపరీత్యాలు, ఎల్ ని నో , కరువు, తెగుళ్లు, మార్కెట్ మోసాలతో నష్టాలన్నీ రైతులే భరిస్తున్నారు. చివరకు పంటకు రక్షణ కల్పించాల్సిన బీమా ప్రీమియం కూడా రైతులే చెల్లించాలనడం పూర్తిగా అన్యాయం. రైతును ఆదుకోవాల్సిన ప్రభుత్వం తన బాధ్యతను రైతుపైనే నెట్టివేయడం సిగ్గుచేటు అన్నారు.పంట బీమా అనేది ప్రభుత్వ బాధ్యత. రైతుపై ఒక్క రూపాయి కూడా ప్రీమియం భారం వేయకుండా, మొత్తం ప్రీమియాన్ని ప్రభుత్వమే భరించాలి. పంట నష్టపోయిన ప్రతి రైతుకు ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి స్థాయిలో బీమా పరిహారం చెల్లించాలి. నష్టాల అంచనాల్లో జాప్యం, అధికారుల నిర్లక్ష్యం, బీమా కంపెనీల ఇష్టారాజ్యాన్ని ప్రభుత్వం వెంటనే అరికట్టాలి.ఎన్నికల సమయంలో రైతుల సంక్షేమం పేరుతో గొప్పలు చెప్పుకున్న ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులను పూర్తిగా విస్మరించింది. రైతు కష్టాలను పట్టించుకోకుండా కార్పొరేట్ ప్రయోజనాలకే పెద్దపీట వేయడం దుర్మార్గమైన పాలనకు నిదర్శనం.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పంట బీమా ప్రీమియాన్ని పూర్తిగా ప్రభుత్వమే భరించేలా నిర్ణయం తీసుకోవాలి. లేకపోతే రైతాంగాన్ని సమీకరించి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని అదేవిధంగా "చలో ఢిల్లీ" కార్యక్రమానికి రైతు సమస్యలే వేదికగా శ్రీకారం చుడూతు భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) హెచ్చరిస్తోంది.

## ఎల్‌నినో ప్రభావాన్ని సమర్థంగా ఎదుర్కొనే ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలి

**రైతులకు నష్టం కలగకుండా, ప్రభుత్వంపై అదనపు భారం పడకుండా సమగ్ర నివేదికలు రూపొందించాలి**
**అన్ని శాఖల సమన్వయంతో జిల్లా స్థాయి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయండి**
**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల బ్యూరో, జులై 20(నంది పత్రిక):–** ఎల్‌నినో ప్రభావం కారణంగా సంభవించే వర్షాభావ పరిస్థితులను ముందుగానే అంచనా వేసి రైతులు ఎలాంటి నష్టాలు ఎదుర్కోకుండా, వ్యవసాయ ఉత్పత్తి తగ్గకుండా, ప్రభుత్వంపై అదనపు ఆర్థిక భారం పడకుండా అన్ని శాఖలు సమగ్ర ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి నివేదికలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో వ్యవసాయం, ఉద్యానవనం, పశు సంవర్ధక, మత్స్య, జలవనరులు, గ్రామీణ నీటి సరఫరా, ప్రణాళిక, బ్యాంకింగ్ తదితర శాఖల అధికారులతో సమీక్ష కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లా స్థాయిలో మాత్రమే కాకుండా ప్రతి గ్రామానికి ప్రత్యేకంగా మైక్రో ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల వారీగా సాగు విస్తీర్ణం, రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలు, నీటి లభ్యత, భూసార పరిస్థితులు, పంటల నమూనాలు వంటి అంశాలను సమగ్రంగా విశ్లేషించి కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. అందుబాటులో ఉన్న క్రాప్ డేటాబేస్‌ను సమర్థవంతంగా వినియోగించి ప్రతి గ్రామ అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించి అమలు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అధిక నీటి అవసరం ఉన్న వరి, మొక్కజొన్న వంటి పంటల సాగును పరిస్థితులకు అనుగుణంగా సమీక్షించి, తక్కువ నీటితో సాగయ్యే మినుములు, కందులు, శనగలు వంటి పప్పుధాన్యాలను ప్రోత్సహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. పంటల వైవిధ్యీకరణ, బహుళ పంటల సాగు, ఫెర్టిగేషన్, నీటి పొదుపు సాంకేతికతలను రైతులకు సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా చేరవేయాలని ఆదేశించారు. ఏ విపత్తునైనా సమర్థంగా ఎదుర్కొనేందుకు బలమైన ప్రణాళిక అవసరమని, అమలు విజయవంతం కావాలంటే ముందస్తు ప్రణాళిక అత్యంత పటిష్టంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఉద్యానవనం, పశుసంవర్ధక, వ్యవసాయం, మత్స్య, అటవీ రంగాలన్నీ సమన్వయంతో పనిచేస్తే వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయవచ్చన్నారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తక్కువ ఖర్చుతో అమలు చేయగల నీటి సంరక్షణ చర్యలు, చెరువుల అనుసంధానం, క్యాస్కేడింగ్ విధానాలు, వర్షపు నీటి వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. భారీ వ్యయంతో కూడిన ప్రతిపాదనల కంటే తక్షణ ఫలితాలు ఇచ్చే ఆచరణాత్మక ప్రణాళికలను రూపొందించాలని తెలిపారు. పంటలపై ప్రభావం పడితే పశుగ్రాసం కొరత ఏర్పడి పాల ఉత్పత్తి కూడా తగ్గే అవకాశముందని, దీనిపై పశుసంవర్ధక శాఖ ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. అలాగే మత్స్యశాఖ ఉత్పత్తి పెరిగినప్పటికీ నీటి లభ్యత తగ్గిన పరిస్థితుల్లో ఉత్పత్తిని నిలబెట్టే వ్యూహాలను రూపొందించాలని సూచించారు. జిల్లాలో నీటి ఎద్దడి ఎదురయ్యే గ్రామాలను గుర్తించి ప్రత్యామ్నాయ తాగునీటి సరఫరా, ట్యాంకర్ల ద్వారా నీటి రవాణా, బోర్లు, చెరువులు, ఎస్ఎస్ ట్యాంకుల నిర్వహణపై సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలని జలవనరులు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ భూమిని ఏడాది పొడవునా సాగులో ఉంచే విధానాలపై రైతులకు అవగాహన కల్పించాలని, శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో రైతులకు సాంకేతిక సూచనలు అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. రైతులకు ఆర్థిక భద్రత కల్పించడంలో బ్యాంకులు, బీమా సంస్థలు కీలక పాత్ర పోషించాలని కలెక్టర్ సూచించారు. వర్షాభావ పరిస్థితుల్లో రైతులకు రుణాల పునర్వ్యవస్థీకరణ, పంటల బీమా, నష్టపరిహారం వంటి అంశాలపై స్పష్టమైన కార్యాచరణతో ముందుకు రావాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో వ్యవసాయ, అనుబంధ రంగాల అధికారులు పాల్గొన్నారు.

## దివ్యాంగులు ఇంటి స్థలం కోసం తహసీల్దార్ కు వినతిపత్రం

**బనగానపల్లె జులై 20నందిపత్రిక** దివ్యాంగులు తమ ఇళ్ల స్థలాల కోసం సోమవారం బనగానపల్లె తహసీల్దార్ కి వినతి పత్రం ఇచ్చారు . దివ్యాంగుల జేఏసీ మండల అధ్యక్షుడు ఎస్. అబ్దుల్ ఆజీజ్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని దివ్యాంగులు వినతిపత్రం ఇచ్చారు. దివ్యాంగులకు ఇల్లు,ఇళ్ల స్థలాలు ఇవ్వవలసినదిగా అందులో కోరినట్లు వారు తెలిపారు.ఎస్ మహబూబ్ బాషా రామ సుబ్బయ్య సయ్యద్ హసన్ భాష నసిరున్ శకుంబి మొదలగువారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

# ప్రజా అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలి

**ప్రజా దరఖాస్తులు బియాండ్ ఎస్ఎల్ఎ వెళ్లకూడదు**

**పిజిఆర్ఎస్ కు 370 ప్రజా దరఖాస్తులు**

**జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్**



**నంద్యాల బ్యూరో, జూలై 20(నంది పత్రిక):–** ప్రజా పరిష్కార వేదిక ద్వారా స్వీకరించే ప్రతి అర్జీని నాణ్యతతో వేగవంతంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో డిఆర్ఓ రామునాయక్, పిజిఆర్ఎస్ నోడల్ ఆఫీసర్ ఉమామహేశ్వరి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను సత్వరమే నాణ్యతతో బియాండ్ ఎస్ఎల్ఎ వెళ్లకుండా ఎప్పటి కప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రీఓపెన్ అర్జీలకు సంబంధించి 5,367 రీఓపెన్ కావడం జరిగిందని అందులో 5,328 పరిష్కారం కాగా ఇంకా 39 పెండింగ్ లో ఉన్నాయని వాటిని త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ముఖ్యంగా అధికారుల లాగిన్ లో ఎట్ టు వ్యూ అనే పెండింగ్ ఉండకూడదని పలుమార్లు ఆదేశించినప్పటికీ 563 అర్జీలు ఇంకా అధికారులు చూడాల్సి ఉందన్నారు. అదే విధంగా ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన రీఓపెన్ అర్జీలలో ఇంకా 2 పెండింగ్ లో ఉన్నాయని వాటిపై ప్రత్యేక శ్రద్ధ వహించి పరిష్కారం దిశగా కృషి చేయాలన్నారు.

**రెవెన్యూ క్లినిక్స్ ద్వారా 198 అర్జీల స్వీకరణ** భూ సమస్యలను సమగ్రంగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెవెన్యూ క్లినిక్స్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నామని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు. ఈ క్లినిక్స్ ద్వారా భూ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగంగా పరిష్కరించే అవకాశం ఉందన్నారు. రెవెన్యూ క్లినిక్స్ ద్వారా మొత్తంగా 198 దరఖాస్తులు స్వీకరించగా వాటిలో రెవెన్యూ, గ్రామ/వార్డు సచివాలయ సేవలకు సంబంధించినవి 6, అడంగల్ సవరణలకు సంబంధించినవి 33, చుక్కల భూముల క్రమబద్ధీకరణ, 22–ఎ భూములకు సంబంధించినవి 17, అసైన్డ్ భూములు, భూ ఆక్రమణలకు సంబంధించినవి 40, రెవెన్యూ కోర్టు విచారణలు/ఆర్ఓఆర్‌కు సంబంధించినవి 46, సర్వే, రీ–సర్వేలకు సంబంధించినవి 45, దేవాదాయ, వక్ఫ్ భూములకు సంబంధించినవి 11గా ఉన్నాయని జాయింట్ కలెక్టర్ వివరించారు.

**పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని ప్రజా సమస్యలు**

1) బనగానపల్లె మండలం, నందివర్గం గ్రామానికి చెందిన సుబ్బారాయుడుకు సర్వే నెం.325/3లో 0.68 సెంట్లు, 167/1లో 0.70 సెంట్లు, 205లో 2.19 సెంట్లు మొత్తం 3.57 ఎకరాల భూమిని ఆన్లైన్ లో నమోదు చేయాలని కోరుతూ జాయింట్ కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించారు.

2) జూపాడుబంగ్లా మండలానికి చెందిన చిన్న నాగేష్ తనకు వైకల్యం ఉన్నందున వైకల్య పెన్షన్ మంజూరు చేయగలరని కోరుతూ జాయింట్ కలెక్టర్ కు దరఖాస్తు అందజేశారు. 3) మహానంది మండలం, గోపవరం గ్రామానికి చెందిన కోల నాగలక్ష్మమ్మ తనకు గాజులపల్లె పొలిమేరలో సర్వే నెం.891–2డిలో 3 ఎకరాల పొలం కలదని, భూ సర్వేలో మాత్రం ఒక ఎకరా ఉందని రిపోర్ట్ ఇచ్చినారు, మిగతా రెండు ఎకరాల భూమిని కూడా సర్వే చేయించి సర్వే రిపోర్టు ఇప్పించగలరని కోరుతూ జాయింట్ కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించారు.

## కర్నూలు కలెక్టర్ కార్యాలయం జనతా వారిదిలో బిజెపి నాయకులు



**కర్నూల్ సిటీ నంది పత్రిక** భారతీయ జనతా పార్టీ జనతా వారధి కర్నూలు జిల్లా బిజెపి కార్యాలయం నందు వినతులను స్వీకరించిన వాటిని కర్నూలు కలెక్టర్ కార్యాలయం నందు వినతులను సమర్పించడం జరిగినది ఆంధ్రప్రదేశ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ సారధ్యంలో జరుగుతున్న జనతా వారధి ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా బిజెపి కర్నూలు జిల్లా జనతా వారధి కో కన్వీనర్ మద్దిలేటి యాదవ్ మురళి నాయుడు వేల్పులగోపాల్ జిల్లాలో ప్రజల సమస్యలను ప్రతి శుక్రవారం బిజెపి కార్యాలయం నందు వినతులు స్వీకరించిన వాటిని ప్రతి సోమవారం ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేస్తామని తెలిపారు జనతా వారిది కార్యక్రమంలో కాశివిశ్వనాథ్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ జయశ్రీ రజిత బెస్తఈరన్న మంజునాద్ రవితేజ కోటియాదవ్ సోమశేఖర్ రెడ్డి ఉమా మహేశ్వరప్ప వీరప్ప రాఘవేంద్ర మధుగౌడ్ సమస్యల బాధితులు పాల్గొన్నారు.

## పి.జి.ఆర్.ఎస్ పై క్యూ ఆర్ కోడ్ ద్వారా స్పందన తెలియజేయండి

**ప్రజలకు విజ్ఞప్తి చేసిన జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**




**నంది పత్రిక కర్నూలు బ్యూరో :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రా+=వా) పై ప్రజలు తమ అభిప్రాయాలను తెలియజేయడానికి ప్రభుత్వం ఒక ఞ= కోడ్ ను రూపొందించిందని, ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్)పై ప్రజలు తమ స్పందన తెలియజేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి సోమవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.ప్రజా సమస్యల పరిష్కార వేదికను మరింత పారదర్శకత,జవాబుదారీ తనంతో, నిరంతర అభిప్రాయ సేకరణ చేసి పౌరుల సంతృప్తిని మెరుగు పరచడం,వ్యవస్థను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా క్యూ ఆర్ కోడ్ ద్వారా ప్రజల స్పందనను తెలుసుకోవడం జరుగుతోందని, కావున ప్రజలు ఈ వ్యవస్థపై తమ అభిప్రాయాలను తెలియచేయాలని కలెక్టర్ కోరారు.పి.జి.ఆర్.ఎస్ కేంద్రాలను సందర్శించే పౌరుల నుండి అభిప్రాయాన్ని సేకరించేందుకు జిల్లా,మండల స్థాయి పి.జి.ఆర్.ఎస్ కేంద్రాల ప్రవేశ,నిష్క్రమణ ప్రాంతాలలో క్యూ.ఆర్ కోడ్ ను ప్రముఖంగా ప్రదర్శించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఎక్కువ సంఖ్య లో పౌరులు భాగస్వామ్యం అయ్యే విధంగా నోటీసు బోర్డులు, హెల్ప్ డెస్క్‌లు, ఫిర్యాదుల కౌంటర్లు, తదితర ప్రదేశాల్లో పెట్టాలని సూచించారు. క్యూ.ఆర్ కోడ్‌ను స్పష్టంగా, కంటికి కనిపించే పరిమాణం లో ముద్రించి, ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండే ప్రాంతాలలో ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. పౌరులు పి.జి.ఆర్.ఎస్ సేవలను పొందిన వెంటనే తమ మొబైల్ ఫోన్‌ల ద్వారా క్యూ.ఆర్ కోడ్‌ను స్కాన్ చేసి తమ అభిప్రాయాన్ని సమర్పించవచ్చునని కలెక్టర్ తెలిపారు.

## ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఎం ఆర్ ఐ , బ్లెడ్ టెస్టుల నిర్వహణలో నిర్లక్ష్యంపై జేసీ నూరుల్ ఖమర్ కు ఫిర్యాదు చేసిన రాయలసీమ రాష్ట్ర అధ్యక్షులు రాయలసీమ రవికుమార్



**కర్నూల్ సిటీ నందిపత్రిక** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో కార్డియో ఎమ్మార్ఐ టెస్టులు నిర్వహించే మిషనరి పాడైపోయిందని పదిరోజులుగా టెస్టులు చేయకపోవడం మరియు రక్త పరీక్షలలో విటమిన్ డి3 విటమిన్ బి12, ఫెర్రిటిన్ వంటి అత్యవసర రక్త పరీక్షలకు అవసరమైన కెమికల్స్ అందుబాటులో లేవని వాటిని నిలిపివేయడంపై నేడు కలెక్టర్ కార్యాలయంలోని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో రాయలసీమ విద్యార్థి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాయలసీమ రవికుమార్,జిల్లా నాయకులు కె. రాము కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ కు వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా వారు జేసీతో మాట్లాడుతూ కర్నూలు ప్రభుత్వ సరోజన వైద్యశాలకు వెళ్ళిన పేషెంట్ లకు డాక్టర్స్ గుండె సంబంధిత పరీక్షలు,అనేక రకాల రక్త పరీక్షలు వ్రాస్తున్నారని అయితే పరీక్షల కోసం అక్కడికి వెల్లిన పేషంటలకు హాస్పిటల్ సిబ్బంది ఎమ్మారై టెస్టు మిషన్ పాడైపోయిందని ఎపుడు చేస్తామో చెప్పలేమని అనడంతో దూరప్రాంతాల నుండి వచ్చిన పేదలు అనేక ఇబ్బందులు పడుతున్నారని,అలాగే రక్త పరీక్షలలో విటమిన్ డి3, విటమిన్ బి12, ఫెర్రిటిన్ తదితర పరీక్షలకు అవసరమైన కెమికల్స్ లేవని చెప్పడంతో బయట ప్రైవేట్ కేంద్రాలలో వేలాది రూపాయలు ఖర్చు చేసి చేయించుకోలేక ప్రభుత్వ వైద్యశాలలో అందుబాటులో లేక పేదలు,రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని దీనిని తక్షణమే నివారించాలని వారు కోరారు. స్పందించిన జేసి నూరుల్ ఖమర్ ప్రభుత్వ వైద్యశాల అధికారినితో మాట్లాడి తక్షణమే వాటిని రోగులకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు,పరీక్షలు నిర్వహించలేని పరిస్థితులు ఉన్నప్పుడు సమస్యను తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ విద్యార్థి పోరాట సమితి నాయకులు సురేష్, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉక్రెయిన్‌లో కార్గో నౌకపై దాడి.. నలుగురు భారతీయులతో సహా పలువురు మృతి

ఉక్రెయిన్‌లోని ఒడెస్సా నౌకాశ్రయం సమీపంలో పెను విషాదం చోటుచేసుకుంది. ధాన్యంతో వెళుతున్న ఒక పౌర కార్గో నౌకపై క్షిపణి దాడి చేయడంతో, నలుగురు భారతీయులతో సహా పలువురు ప్రాణాలు కోల్పోయారు. నల్ల సముద్రంలో పౌర నౌకల భద్రతకు పొంచి ఉన్న ముప్పును ఈ ఘటన మరోసారి స్పష్టం చేస్తోంది. కాగా, ఈ క్షిపణి దాడి చేసింది రష్యానే అని ఉక్రెయిన్ ఆరోపిస్తోంది.టర్కీకి చెందిన, గినియా–బిస్సావ్ పతాకంతో ప్రయాణిస్తున్న 'గోల్డెన్ లియో' అనే బల్క్ క్యారియర్ నౌక, జూలై 19న ఒడెస్సా పోర్టు నుంచి బయలుదేరిన కొద్దిసేపటికే ఈ దాడికి గురైంది. ప్రమాద సమయంలో నౌకలో మొత్తం 17 మంది సిబ్బంది ఉన్నారు. సహాయక బృందాలు కొందరిని రక్షించి ఒడెస్సాలోని ఆసుపత్రికి తరలించాయి. ఈ ఘటనలో ఉక్రెయిన్ పైలట్‌తో పాటు మరికొందరు మరణించినట్లు అధికారులు వెల్లడించారు.ఈ నౌకలో మొత్తం ఐదుగురు భారతీయులు ఉన్నట్లు భారత విదేశాంగ శాఖ ధ్రువీకరించింది. వారిలో నలుగురు దుర్మరణం పాలవ్వగా, మరొకరు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఉక్రెయిన్‌లోని భారత రాయబార కార్యాలయం స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుంటూ బాధితులకు అవసరమైన సహాయ సహకారాలను అందిస్తోంది.“ఉక్రెయిన్‌లోని తాజా పరిస్థితులను తమ బృందం నిశితంగా పర్యవేక్షిస్తోందని, బాధితులకు అండగా నిలిచేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని విదేశాంగ శాఖ పేర్కొంది. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, గాయపడిన వ్యక్తి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించింది. ఈ దాడిని భారత్ తీవ్రంగా ఖండించింది. “వాణిజ్య నౌకలను లక్ష్యంగా చేసుకోవడం, అమాయక పౌర సిబ్బంది ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టడం, నౌకాయానం మరియు వాణిజ్య స్వేచ్ఛకు ఆటంకం కలిగించడం అత్యంత విచారకరం. ఇలాంటి దాడులు ఏమాత్రం ఆమోదయోగ్యం కావు“ అని మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో స్పష్టం చేసింది.



## బొలెరో వాహనంలో లక్ష విలువచేసే కలప పట్టివేత



**బండి ఆత్మకూరు నంది పత్రిక జూలై 20:** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న నారాయణపురం అటవీ ప్రాంతం నుండి ఒక బోలేరో వాహనంలో కలపను లోడ్ చేసుకొని వెళు తుండగా పట్టుకోవడం జరిగిందని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నాసిర్ ఝా సోమవారం రాత్రి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డిప్యూటీ డైరెక్టర్ చైతన్య కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు రేంజర్ నాసిర్ ఝా తోపాటు మొబైల్ పార్టీ గట్టి నిర్వహిస్తుండగా నారాయణపురం గ్రామం నుండి బొలెరో వాహనంలో కలపను లోడ్ చేసుకొని వెళ్తున్నారని అందిన సమాచారం మేరకు మొబైల్ పార్టీ స్టాఫ్ నాగేంద్రయ్య, నారపురెడ్డి కుంట ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ కాశీం నాయక్, ఓంకారం ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ నాగరాజు బీట్ ఆఫీసర్ రాజేష్, నార్త్ బీటు మరియు ప్రొటెక్షన్ వాచర్స్ తో కలిపి అక్రమంగా బొలెరో వాహనంలో తరలిస్తున్న అక్రమ సంపదను గడివేముల మండలం పెసర వాయి గ్రామ సమీపంలో పట్టుకోవడం జరిగిందని పేర్కొన్నారు. బొలెరో వాహనంలో సుమారు లక్ష రూపాయలు విలువచేసే సంద్ర మరియు నానాజాతి కల్పనట్లు గుర్తించి ఆ బొలెరో వాహనాన్ని నడుపుతున్న చెందిన డ్రైవర్ పెద్దకోటలకు చెందిన నంద్యాల వీరారెడ్డిని అరెస్టు చేయడం జరిగిందని పేర్కొన్నారు. బొలెరో వాహనం ఏపీ 39 యుహెచ్ 0990 గా గుర్తించడం జరిగిందని పేర్కొన్నారు. డ్రైవర్ వీరారెడ్డి ఇచ్చిన సమాచారం మేరకు దామగట్ల కళ్యాణ్, రైతు నగరం కు చెందిన మీసా ప్రవీణ్ కుమార్, అని ఇద్దరు వ్యక్తులు తన యొక్క వాహనాన్ని బడుగు నిమిత్తమై కర్నూలు పట్టణం వరకు చేరవేసేందుకు 25 వేల రూపాయలకు మాట్లాడుకున్నారని డ్రైవర్ తెలియజేశారని రేంజర్ పేర్కొన్నారు. బొలెరో వాహనానికి ఎస్కార్టుగా మీసా ప్రవీణ్ తో పాటు దామ గట్ల కళ్యాణ్ బుల్లెట్ వాహనంపై రాగా వారిని పట్టుకోవడానికి ప్రయత్నించగా పారిపోవడం జరిగిందని అన్నారు. సంఘటనకు సంబంధించి ముద్దాయిలు ఎవరైనా సరే వారి మీద పీడీ ఆక్టివ్ కేసు నమోదు చేసి వారిని రిమాండ్కు పంపడం జరుగుతుందని పేర్కొన్నారు. నిందితులకు ఆరు నెలల కఠిన కారాగార శిక్షతో పాటు జరిమాన విధించబడుతుందని పేర్కొన్నారు. నిషేధిత అటవీ ప్రాంతంలోకి ఎవరైనా అక్రమంగా ప్రవేశించి వెదురులను గాని, కలపను గాని నరికి అక్రమంగా తరలించిన యెడల అట్టివారిని వదిలే ప్రసక్తి లేదని, వారిపై పీడియాక్ టు కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అటవీ చట్టాల మేరకు వారిని రిమాండ్కు తరలించే విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని పేర్కొన్నారు. వెదురుతోపాటు కలపా అక్రమ రవాణా గురించి వన్యప్రాణులకు సంబంధించి ఎవరైనా ఉచ్చులు వేసిన వాటిని చంపిన వాటి మాంసాన్ని విక్రయించిన కొనుగోలు చేసిన అట్టివారిపై అటవీ చట్టాల ప్రకారం కేసును నమోదు చేసి రిమాండ్కు పంపడంతో పాటు, శిక్షలు విధించి జైలుకు తరలించడంలో వెనుకాడబోమని రేంజర్ పేర్కొన్నారు. అటవీ ప్రాంతంలో అక్రమాలకు పాల్పడుతున్న వ్యక్తుల కు సంబంధించి 9885509574 నంబర్ కు సమాచారం అందించాలని, సమాచారం అందించే వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచుతామని, వారికి తగిన పారితోషికం అందజేయడం జరుగుతుందని రేంజర్ నాసిర్ ఝా పేర్కొన్నారు.

## పోలీస్ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 157 ఫిర్యాదులు స్వీకరణ

**ఫిర్యాదులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి**

**జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్**

**చట్ట పరిధిలో న్యాయం చేస్తామని ప్రజలకు భరోసా**

**నంద్యాల క్రైం, జూలై20(నంది పత్రిక):–** నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన “ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం)“ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ ప్రజల నుంచి మొత్తం 157 ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులతో ఎస్పీ స్వయంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదుపై సమగ్ర విచారణ నిర్వహించి, చట్ట పరిధిలో పరిష్కారం చూపేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ సంబంధిత అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. చట్టపరంగా పరిష్కరించాల్సిన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, నిర్ణీత గడువులోగా ఫిర్యాదులను పూర్తి చేయాలని సూచించారు. అలాగే ఒకే సమస్యపై ఫిర్యాదులు పునరావృతం కాకుండా సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించరాదని స్పష్టం చేశారు. పరిష్కరించిన ఫిర్యాదుల వివరాలను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి సకాలంలో నివేదించాలని అధికారులను ఎస్పీ ఆదేశించారు.




ప్రజలకు న్యాయం అందించడమే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని, ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీసు యంత్రాంగం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఆయన తెలిపారు.

# నంద్యాల పోలీసులు అప్రమత్తత




**తప్పిపోయిన నాలుగేళ్ల చిన్నారి ప్రణవిని సురక్షితంగా గుర్తించి తల్లికి అప్పగింపు... .**

**నంద్యాల క్రైం, జూలై20(నంది పత్రిక):–** నిన్న రాత్రి సుమారు 7 గంటల సమయంలో నంద్యాల పట్టణంలోని వైఎస్సార్ నగర్‌కు చెందిన నాలుగేళ్ల చిన్నారి ప్రణవి కనిపించడం లేదని, ఆమె తల్లి బి. కళ్యాణి రాత్రి 9 గంటలకు 112 కాల్ ద్వారా నంద్యాల తాలూకా పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే నంద్యాల పోలీసులు అప్రమత్తమై వైఎస్సార్ నగర్ పరిసర ప్రాంతాల్లో విస్తృత గాలింపు చర్యలు చేపట్టారు. రాత్రి సమయం కావడంతో ప్రతి వీధి, ప్రతి ఇంటి పరిసరాలు, అనుమానాస్పద ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా పోలీసు అధికారి సునీల్ షొరాణ్ సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని స్వయంగా పర్యవేక్షించారు. గాలింపు చర్యలను వేగవంతం చేయాలని అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. నంద్యాల సబ్ డివిజన్ సుస్మిత, ఐపీఎస్ ఆధ్వర్యంలో నంద్యాల సబ్ డివిజన్ పోలీసు అధికారులు, సిబ్బంది సమన్వయంతో ప్రత్యేక గాలింపు నిర్వహించారు. ఈ క్రమంలో సీసీ కెమెరా ఫుటేజీలను పరిశీలించడంతో పాటు డ్రోన్ కెమెరాలు, స్పెషల్ పార్టీలు, డాగ్ స్క్వాడ్‌ను వినియోగించి వైఎస్సార్ నగర్ వెలుపల ఉన్న కాలువలు, పొలాలు తదితర ప్రాంతాలను జల్లెడ పట్టారు. జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ ప్రత్యేక ప్రత్యక్ష పర్యవేక్షణలో పోలీసుల నిరంతర శ్రమ ఫలితంగా ఈరోజు తెల్లవారుజాము సుమారు 6 గంటలకు వైఎస్సార్ నగర్ వెలుపల ఉన్న పొలాల్లో చిన్నారి ప్రణవిని సురక్షితంగా గుర్తించారు. అనంతరం చిన్నారిని ఆమె తల్లి బి. కళ్యాణికి క్షేమంగా అప్పగించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ మాట్లాడుతూ, అత్యవసర పరిస్థితుల్లో డయల్–112 ద్వారా వెంటనే సమాచారం అందించడం వల్ల పోలీసులు వేగంగా స్పందించి చిన్నారిని సురక్షితంగా గుర్తించగలిగారని తెలిపారు. ప్రజలు ఇలాంటి సందర్భాల్లో ఎలాంటి ఆలస్యం చేయకుండా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రజల భద్రత, రక్షణ కోసం నంద్యాల జిల్లా పోలీసులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా సేవలందిస్తారని పేర్కొన్నారు.ఈ గాలింపు కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.




## హైదరాబాద్‌లో టెక్కీ ఆత్మహత్య

హైదరాబాద్‌లోని బండ్లగూడ జాగీర్ పరిధిలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. సుధాకర్ అనే సాఫ్ట్‌వేర్ ఉద్యోగి తన నివాసంలో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మద్యంలో విషం కలుపుకుని అతడు ప్రాణాలు తీసుకుని ఉండవచ్చని పోలీసులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు.

## చికెన్ వ్యర్థాల మాఫియా కు చుక్కలు చూపిస్తున్న ఎస్సై బలరాంరెడ్డి.....



**మర్రిపాడు జులై 20నంది పత్రిక :** ప్రజారోగ్యానికి తీవ్ర హాని కలిగించే అంతర్– రాష్ట్ర మాఫియా చికెన్ వ్యర్థాల అక్రమ రవాణా వాహనాలకు మర్రిపాడు ఎస్సై బలరాంరెడ్డి చుక్కలు చూపిస్తున్నాడు. అంతర జిల్లా సరిహద్దు ప్రాంతమైన మర్రిపాడు మండలంలో అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేస్తూ ప్రత్యేక నిఘా తో నమ్మకమైన సమాచారం తో చికెన్ వ్యర్థాల వాహనం పట్టి కేసు నమోదు చేస్తున్నారు. సోమవారం తెల్లవారుజామున నెల్లూరు ముంబై జాతీయరహదారి పై చుంచులూరు సమీపంలో అక్రమంగా తరలిస్తున్న ాా39 ఎణ 4703 నెంబర్ చికెన్ వ్యర్థాల గల బోలెరో వాహనాన్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తనిఖీల సందర్భంగా వాహనంలో12 డ్రమ్ములలో చికెన్ వ్యర్థాలు ఉన్నట్లు గుర్తించారు.ప్రజారోగ్యానికి హానికరంగా మారే అవకాశం ఉండటంతో, అధికారుల పర్యవేక్షణలో ఆ వ్యర్థాలను సమీప కొండ ప్రాంతంలో పూడ్చిపెట్టారు.అనంతరం అక్రమ రవాణాకు పాల్పడిన వాహనంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.పర్యావరణానికి హాని కలిగించే విధంగా వ్యర్థాలను అక్రమంగా తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై బలరాంరెడ్డి తెలిపారు గతంలో బ్రహ్మణపల్లి టోల్‌ప్లాజా వద్ద అనుమతులు లేకుండా చికెన్ వ్యర్థాలను అక్రమంగా తరలిస్తున్న బొలెరో వాహనాన్ని పట్టుకుని స్వాధీనం చేసుకోవడం గమనార్హం చికెన్ వ్యాపారులు, ప్రజలు ఎవరైనా ఇటువంటి అక్రమ నిల్వలు, వ్యర్థాల తరలింపులను గమనిస్తే వెంటనే అధికారులకు సమాచారం అందించి ప్రజారోగ్య సంరక్షణలో భాగస్వాములు కావాలని ఎస్సై బలరాంరెడ్డి కోరారు.

## సర్ ప్రక్రియపై బిఎల్‌ఏలు అప్రమత్తంగా ఉండాలి..

### అర్హులైన ఏ ఒక్కరూ ఓటు కోల్పోకుండా చూడాలి...

### కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు దిశా నిర్దేశం...



**కొత్తపేట బ్యూరో చీఫ్ జూలై 20 నంది పత్రిక** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ సర్ ప్రక్రియ ముగింపు దశకు చేరుకుంటున్నందున, అర్హులైన ప్రతి ఒక్కరి పేర్లు ఓటరు జాబితాలో ఉండేలా, నకిలీ ఓట్ల తొలగింపు విషయంలో బిఎల్ఏలు అప్రమత్తంగా ఉండాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు దిశా నిర్దేశం చేశారు. రావులపాలెంలోని శ్రీకృష్ణదేవరాయ కాపు కళ్యాణ మండపంలో ఆత్రేయపురం మరియు రావులపాలెం పార్టీ నాయకులు, బిఎల్ఏ లతో సర్ పై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్ ప్రక్రియలో భాగంగా ఇప్పటివరకు మృతుల ఓట్లు, శాశ్వత వలసదారుల ఓట్లు, గుర్తుతెలియని (అన్ ఐడెంటిఫైడ్) ఓట్లకు సంబంధించి జాబితాలను సమగ్రంగా పరిశీలించి అర్హులైన ఏ ఒక్కరూ ఓటును కోల్పోకుండా చూడాల్సిన బాధ్యత బిఎల్ఏలపై ఉందన్నారు. నేటి నుంచి అందరూ ఈ అంశాలపై దృష్టి సారించాలన్నారు.

## మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం.. ప్రమాద బాధితుడికి అండగా నిలిచిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

### క్షణాల్లో స్పందించి క్షతగాత్రుడిని ఆస్పత్రికి తరలింపు..

### మెరుగైన వైద్యానికి వైద్యాధికారులకు ఆదేశాలు..



**నందిగామ బ్యూరో చీప్, జూలై 20: నంది పత్రిక** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. నియోజకవర్గ పర్యటనలో భాగంగా సోమవారం జయంతి గ్రామానికి వెళ్తుండగా మార్గమధ్యంలో జరిగిన రోడ్డు ప్రమాదాన్ని గమనించిన ఆమె, వెంటనే తన వాహనాన్ని ఆపి క్షతగాత్రుడి వద్దకు చేరుకుని పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. విజయవాడకు చెందిన తంబిళ్ల ప్రసాద్ (48), తండ్రి నాంచారయ్య, పొట్టు లారీ క్లీనర్‌గా పనిచేస్తుండగా రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గారు ఆలస్యం చేయకుండా స్థానికులు, పోలీసు శాఖ సిబ్బంది సహకారంతో క్షతగాత్రుడిని పోలీసు వాహనంలో నందిగామ ప్రభుత్వ డివిఆర్ ఏరియా ఆసుపత్రికి వెంటనే తరలించేలా చర్యలు చేపట్టారు. అంతేకాకుండా డీవీఆర్ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సిబ్బందితో ఫోన్‌లో మాట్లాడి ప్రసాద్‌కు అత్యవసరంగా మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. బాధితుడి ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని వైద్యులను కోరారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ, ప్రజల ప్రాణాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ రాజకీయాలకు అతీతంగా స్పందించడం తంగిరాల సౌమ్య గారి సేవా దృక్పథానికి నిదర్శనమని కొనియాడారు. అత్యవసర సమయంలో వెంటనే స్పందించి ప్రాణాలను కాపాడేందుకు తీసుకున్న చర్యలు ప్రజాప్రతినిధిగా ఆమె బాధ్యతాయుత వైఖరిని ప్రతిబింబిస్తున్నాయని ప్రశంసించారు.



## హంద్రీ పరివాహక పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నాకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు



**కర్నూలు సిటీ నందిపత్రిక** హంద్రీ పరివాహక పరిరక్షణ కమిటీ పిలుపుమేరకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు న్యాయవాది క్రాంతి నాయుడు బోయ ఆదేశాల మేరకు కర్నూలు జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏ సూర్య ప్రకాష్ రెడ్డి పాల్గొనడం జరిగింది. జిల్లా పరిషత్ నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారికి సంపూర్ణ మద్దతు తెలిపిన సూర్యప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ సోమవారం కల్లూరు మండలం కోడుమూరు మండలాల పరిధిలో గల దాదాపుగా 50 గ్రామాలలో నీటి కొరత తీవ్రంగావచ్చింది. ఎల్నినో ప్రభావం వలన వాతావరణ మార్పుల వలన సరైన వర్షాలు లేక రైతులు వేసిన విత్తనాలు సరిగా మొలకెత్తలేదు. అరకోర మొలసిన విత్తనాలకు వర్షం లేక అవి కూడా ఎండిపోయినవి. కాబట్టి దయచేసి కలెక్టర్ దీన్ని దృష్టిలో పెట్టుకొని మీరు హంద్రీ పరివాహక ప్రాంతంలో ఉండేటటువంటి గ్రామాలకు మంచినీటి కొరత లేకుండా ఏర్పాటు చేయాలని గాజులదిన్నె ప్రాజెక్టు నుంచి నీళ్లు వదలాలని కోరుచున్నాము. అదే విధంగా ముందు జాగ్రత్తగా రైతాంగం కోసం ఇలాంటి పకృతి వైపరీత్యాల కోసం పరిణామాలు దృష్టిలో పెట్టుకొని ఆలూరు దగ్గర ఉన్నటువంటి వేదవతి ప్రాజెక్టును తర్వాత గుండ్రేవుల ప్రాజెక్టు పూర్తి చేసుకున్నట్లయితే ఇలాంటి యల్నినో మరి ఎన్నో సమస్యలు వచ్చినా తాగునీటికి మరియు వ్యవసాయ రంగానికి అన్నిటికి ఉపయోగపడుతుంది. కాబట్టి దయవుంచి కలెక్టర్ ఇప్పటికైనా మీరు త్రాగునీటి గాజులదిన్నె ప్రాజెక్టు ద్వారా హంద్రీకి నీళ్లు వదలవలసిందిగా కోరుచున్నా ము. ఎంతో మంది మన జిల్లా నుంచి ముఖ్యమంత్రులు, మంత్రులు అయినారు కానీ వారు మన జిల్లాలో తాగునీటి సమస్యకు వ్యవసారంగానికి అటు పార్లమెంట్లో గాని ఇటు అసెంబ్లీలో గాని గట్టిగా వాదనలు వినిపించలేదు. కాబట్టి ఇప్పటికైనా ముఖ్యమంత్రి చొరవ తీసుకొని వేదవతి నదిని గుండ్రేవుల ప్రాజెక్టులను పూర్తి చేసినట్లయితే జిల్లాలో కరువు అనేది ఎక్కడ ఏర్పడదనీ సూర్య ప్రకాష్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ డివి సాంబశివుడు జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ మాజీ చైర్మన్ ఈ లాజరస్ మొదలగు వారు రైతులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ జిల్లా పోలీస్ శాఖకు మంచిపేరు తీసుకురావాలి

### గొప్పగా ఆలోచిస్తే గొప్ప వాళ్ళు అవుతారు

### ఆరోగ్యం, ప్రమాద బీమా, పిల్లల మెరిట్ స్కాలర్షిప్ మొదలగు వాటిపై అవగాహన....

### మర్యాదపూర్వకంగా జిల్లా ఎస్పీని కలిసిన హోంగార్డు రాయలసీమ రీజియన్ కమాండెంట్

### రాయలసీమ రీజియన్ హోమ్ గార్డ్స్ కమాండెంట్ ఏ .హన్మంతు



**నంద్యాల క్రైం, జూలై20(నంది పత్రిక):–** రాయలసీమ రీజియన్ హోమ్ గార్డ్స్ కమాండెంట్ గా బాధ్యతలు చేపట్టిన ఏ.హన్మంతు సోమవారం నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ మర్యాదపూర్వకంగా పుష్పగుచ్ఛంతో కలుసుకున్నారు. అనంతరం హోంగార్డ్స్ దర్బార్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హోంగార్డ్స్ కు ఆరోగ్యం, ప్రమాద బీమా, డ్రైవింగ్ లైసెన్స్ వలన ఉపయోగాలు, పిల్లల మెరిట్ స్కాలర్షిప్ మొదలగు వాటిపై అవగాహన కల్పించడంతోపాటు పలు అంశాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ...పోలీసు వ్యవస్థలో హోంగార్డుల సేవలు అత్యంత కీలకమని, విధి నిర్వహణలో క్రమశిక్షణ పాటిస్తూ శాఖ ప్రతిష్టను పెంచేలా పని చేయాలని, గొప్పగా ఆలోచిస్తే గొప్ప వాళ్ళు అవుతారని రాయలసీమ రీజియన్ హోంగార్డ్స్ కమాండెంట్ ఏ.హన్మంతు అన్నారు. మీరు ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అందుకొరకు ముందుగా మీరు ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలని, ప్రయాణాల్లో జాగ్రత్తలు వహిస్తూ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, వాహన ఇన్సూరెన్స్ వ్యక్తి గత ఇన్స్యూరెన్స్ లు కలిగి ఉండాలని సూచించారు. వీలైనంత వరకు దూర ప్రయాణాలకు మోటారు వాహనాలను వినియోగించరాదన్నారు.అంతేకాక మీ పిల్లల జీవితాలు ఉన్నతంగా ఉండాలంటే మంచి విద్యను వారికి అందించాలని తెలియజేశారు. హోంగార్డ్స్ సంక్షేమం కొరకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ముందుగా మీ సమస్యలను అధికారుల దృష్టికి కానీ నా గాని తెలియజేసిన యెడల నేను వాటిని జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ తో మాట్లాడి పరిష్కరించేందుకు కృషి చేస్తానని భరోసా కల్పించారు. అలాగే హోంగార్డ్స్ కు సంబంధించిన సంక్షేమ పథకాలను గురించి వివరించారు. హోమ్ గార్డ్స్ కోసం ప్రభుత్వం అందచేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాయుధబలగాల అదనపు ఎస్పి చిన్నికృష్ణ, ఏ ఆర్ డీఎస్పీ శ్రీనివాసరావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ విజయ్ నరసింహ గారు ఆర్ ఎస్ ఐ హర్షవర్ధన్ రెడ్డి , హోంగార్డ్ ఇన్చార్జులు ,హోంగార్డ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యతో పాటు సంస్కృతి, సాంప్రదాయాలను అలవర్చుకోవాలి







### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

### వ్యక్తి, కుటుంబం, సమాజ అభివృద్ధికి విద్యే పునాది

### రాష్ట్ర పీఏసీ చైర్మన్, భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు

**భీమవరం బ్యూరో చీప్ జూలై 20 నంది పత్రిక** విద్యార్థులు స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదలతో కృషి చేస్తే జీవితంలో ఉన్నత శిఖరాలనుఅధిరోహించవచ్చని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు .జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో భీమవరంలోని అల్లూరి సీతారామరాజు సాంస్కృతిక కేంద్రంలో సోమవారం నిర్వహించిన "షైనింగ్ స్టార్స్2026" అవార్డుల ప్రదానోత్సవంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, రాష్ట్ర పీఏసీ చైర్మన్, భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సత్కరించడం ఆనందంగా ఉందన్నారు. ఈ విజయానికి విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల కృషి కూడా కారణమనిఅభినందించారు. ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, మధ్యాహ్న భోజనం, యూనిఫాం, పాఠ్యపుస్తకాలు, స్కూల్ బ్యాగులు వంటి సౌకర్యాలు కల్పిస్తోందని తెలిపారు. విద్యార్థులుఈఅవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్య, నైపుణ్యాభివృద్ధి వైపు అడుగులు వేయాలని సూచించారు. విజయంతో పాటు సంస్కారం, క్రమశిక్షణ, సంస్కృతి, సాంప్రదాయాలను అలవర్చుకుని సమాజానికి ఆదర్శంగా నిలవాలని కోరారు. రాష్ట్ర పీఏసీ చైర్మన్, భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ వ్యక్తి, కుటుంబం, సమాజ అభివృద్ధికి విద్యే మూలాధారమని అన్నారు. ఆస్తుల కంటే విద్యే శాశ్వత సంపద అని పేర్కొంటూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, సమాజానికి ఉపయోగపడే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగంలో నాణ్యమైన విద్య అందించేందుకు అనేక సంస్కరణలు అమలు చేస్తోందన్నారు. జిల్లాలో 127 మంది పదో తరగతి, 36 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులు షైనింగ్ స్టార్స్ అవార్డులు, రూ.20 వేల నగదు ప్రోత్సాహకాన్ని అందుకోవడం అభినందనీయమన్నారు. సుందర్ పిచాయ్, సత్య నాదెళ్ల వంటి గొప్ప వ్యక్తులను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు.జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ మాట్లాడుతూ జిల్లాలో పదో తరగతి ఫలితాల్లో 85.59 శాతం ఉత్తీర్ణత నమోదైందని తెలిపారు. ప్రతిభ కనబరిచిన 127మంది పదో తరగతి, 36 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డులు,ప్రశంసాపత్రాలు, ఒక్కొక్కరికి రూ.20 వేల నగదు ప్రోత్సాహకాన్ని ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమానికి ముందు విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మత్స్యకార సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొల్లి పెద్దిరాజు, ఆర్యవైశ్య సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ పి. మురళీమోహన్, ఆంధ్రప్రదేశ్ మహిళా సహకార ఆర్థిక కార్పొరేషన్ చైర్మన్ పీతల సుజాత, ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి బి. అప్పారావు, సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ శ్యాంసుందర్, ఎంఈవోలు, ఉపాధ్యాయులు, అవార్డు గ్రహీతలు, వారి తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## జూలై, 23వ తేదీన దివ్యాంగజన్ జాబ్ మేళా

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీఫ్ జూలై 20 నంది పత్రిక** రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగజన్ జాబ్ మేళా జులై, 23వ తేదీన ఉదయం 10 గంటలకు పశ్చిమగోదావరి జిల్లా, పాలకొల్లు, డిఎన్ఆర్ మహిళ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ లో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీమతి నాగరాణి తెలిపారు. పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో సోమవారం జాబ్ మేళాలో ప్లేస్మెంట్ డ్రైవ్ గోడ పత్రిక ను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జాయింట్ కలెక్టర్ కె ఆర్ అల్ప శ్రీ, డిఆర్ఓ పీ ప్రభాకర్, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి లోకమాన్య తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జాబ్ మేళాలో ప్రైవేట్ సంస్థలు పాల్గొంటున్నాయని చెప్పారు. ఎస్ఎస్. సి , ఇంటర్మీడి యట్, డిప్లొమా, ఐటీఐ, డిగ్రీ, అంతకంటే పై అర్హతలు కలిగిన అభ్యర్థులు పాల్గొనవచ్చని అన్నారు. నెలకు రూ.12వేల నుంచి రూ.30వేల వరకు వేతనాలు పొందవచ్చని అన్నారు . చెవిటి, మూగ, స్వల్ప లోకోమోటర్, లోకోమోటర్ దివ్యాంగులకు అనువైన ఉద్యోగ అవకాశాలు కల్పించ నున్నట్లు తెలిపారు. దివ్యాంగులకు170, సాధారణ అభ్యర్థులకు 130ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మరిన్ని వివరాలకు జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి సెల్ నెంబర్ 7330803719, 9492885556 కు సంప్రదించవచ్చని తెలిపారు. రిజిస్ట్రేషన్ లింక్ క్యూఆర్ కోడ్ ద్వారా పొందవచ్చని అన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పూర్తి నైపుణ్య అభివృద్ధి అధికారి లోకమాన్య, పి జి ఆర్ ఎస్ నోడల్ అధికారి వై దోసి రెడ్డి, డ్వామా పిడి ఎ. అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



## చైతన్య ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు శుభ్రత - పరిశుభ్రత పై అవగాహన

### "పరిశుభ్రమైన పరిసరాలే ఆరోగ్యకరమైన సమాజానికి పునాది"



**నంది పత్రిక ఆత్మకూరు..** నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గ ఆత్మకూరు మున్సిపాలిటీ నందు పెద్ద కబేల వీధిలోని చైతన్య ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు ఎస్ ఏ ఎస్ఏ కార్యక్రమంలో భాగంగా శుభ్రత మరియు పరిశుభ్రత పై అవగాహన సదస్సు కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించబడినది విద్యార్థుల్లో పరిశుభ్రత పర్యావరణ పరిరక్షణ వ్యక్తిగత ఆరోగ్యం సామాజిక బాధ్యతలపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం ఈ కార్యక్రమానికి ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ బేబీ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థుల ఉద్దేశించి ప్రసంగించడం అయినది . అలాగే ఆత్మకూర్ సింగిల్ విండో చైర్మన్ శ్రీ షహబుద్దీన్ ప్రత్యేక అతిథిగా పాల్గొని విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశాన్ని ఇచ్చినారు సింగిల్ విండో చైర్మన్ శ్రీ షహబుద్దీన్ గారి సందేశం ఇచ్చినారు పాఠశాల కరస్పాండెంట్ మరియు హెడ్మాస్టర్ తాజుద్దీన్ మాట్లాడుతూ విద్య అనేది కేవలం పుస్తకాలకే పరిమితం కాదని మంచి అలవాట్లు పరిశుభ్రత క్రమశిక్షణ సామాజిక బాధ్యత కూడా విద్యలో భాగమేనని ప్రతి విద్యార్థి తన పాఠశాలనే కాకుండా తమ ఇంటిని, తమ వీధిని కూడా పరిశుభ్రంగా ఉంచేందుకు ముందుండాలని పరిశుభ్రతతో ఆరోగ్యం, ఆరోగ్యంతో అభివృద్ధి సాధ్యమవుతుంది" అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ సిబ్బంది మున్సిపాలిటీ సిబ్బంది ఆశ వర్కర్లు విద్యార్థులు పాల్గొన్నారు

## ఆళ్లగడ్డ ఆర్టీసీ అధికారుల నిజాయితీ



**ఆళ్లగడ్డ ప్రతినిధి జూలై 20 నంది పత్రిక** ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితం, భద్రత ఉంటుందని ఆ సంస్థ ఉద్యోగులు రుజువు చేశారు. ఈనెల 18న ఆళ్లగడ్డ నుండి నంద్యాల వెళ్లే బస్సు (ఏపీ21 0823)లో వెంకట విష్ణువర్ధన్ రెడ్డి అనే ప్రయాణికుడు ఎక్కారు. బస్ దిగే క్రమంలో విలువైన వస్తువులు ఉన్న బ్యాగును మర్చిపోయారు. బస్ సిబ్బంది ఎంతో నిజాయితీతో బ్యాగును డిపో సెక్యూరిటీ విభాగంలో అప్పగించగా సోమవారం బ్యాగులో ఉన్న ఆధారాల ద్వారా డిఎం సుబ్రహ్మణ్యం సదురు ప్రయాణికుడిని పిలిపించి బ్యాగును అప్పగించారు. ఈ సందర్భంగా పలువురు ప్రశంసించారు.

నంది పత్రిక



# అర్జీలను స్వీకరించటం తో పాటు సమస్యలను పరిష్కరించడం ముఖ్యం.



## ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్‌లో అందిన ఫిర్యాదులు క్షేత్రస్థాయి సిబ్బందితో జిల్లా అధికారులు నిరంతరం సమీక్షించుకుంటూ దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించాలి. పీజీఆర్ఎస్‌లో 141, రెవెన్యూ క్లినిక్‌లో 53 దరఖాస్తుల స్వీకరణ జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీఫ్ జూలై 20 నంది పత్రిక**

జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల వినతులు, ఫిర్యాదులను అధికారులు స్వీకరించి ప్రజల సమస్యలను శ్రద్ధగా విని, సంబంధిత శాఖల అధికారులకు వెంటనే సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పేర్కొన్నారు.సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్‌తోపాటు జిల్లా జాయింట్ కలెక్టర్ కె. ఆర్. కల్పశ్రీ, ఇంచార్జి రెవెన్యూ అధికారి పి. ప్రభాకర్, పీజీ ఆర్ ఎస్ నోడల్ అధికారి వై.దోసిరెడ్డి, డ్వామా పిడి ఎ. అప్పారావు, కలెక్టరేట్ పరిపాలనా అధికారి వెంకటేశ్వర్లు తదితర అధికారులు పాల్గొని జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్‌లలో అందుతున్న ప్రతి ఫిర్యాదును నిబంధనల మేరకు నిర్దేశిత గడువు లోపల సమస్యలను పరిష్కరించాలని అన్నారు. అర్జీదారుడు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం చూపాలని తెలిపారు.కేవలం అర్జీలను క్లోజ్ చేయడం ముఖ్యం కాదని, క్షేత్రస్థాయిలో అర్జీదారుడు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. వచ్చిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యమైన, శాశ్వత పరిష్కారం చూపాలని అన్నారు. అధికారులు రీ-ఓపెన్ (మళ్లీ వచ్చే) అర్జీల సంఖ్య తగ్గాలని అన్నారు. ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి సమస్యల తీవ్రత, వాస్తవ పరిస్థితులను తెలుసుకోవాలని అన్నారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యానికి తావులేకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఒకే సమస్యపై ప్రజలు మళ్లీ మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన పరిస్థితి రాకుండా శాశ్వత పరిష్కారాలపై అధికారులు దృష్టి సారించాలని ఆదేశించారు. ఈ రోజు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 141 దరఖాస్తులు, అలాగే రెవెన్యూ క్లినిక్‌లో 53 దరఖాస్తులు స్వీకరించబడ్డాయి. అందిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు పంపించి తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. నివాసాలు మధ్య ఖాళీ స్థలంలో పిచ్చి మొక్కలు పెరిగి ఉండటం వలన పాములు, తేళ్లు, బారినపడి ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతున్నారు. స్థల యజమానికి ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు పిచ్చి మొక్కలు తొలగించేలా చర్యలు తీసుకోవాలని పెనుమంట్ర మండలం పాలమూరు గ్రామం నుండి కాళీవర సత్యనారాయణ కోరారు.వీరవాసరం గ్రామ రెవిన్యూ పరిధిలో తలతాడితిప్ప లో సర్వే నెంబరు 15 69-3ఎ 100 సెంట్లు మా వ్యవసాయ భూమి లో 50 సెంట్లు కన్వర్షన్ చేయగా మిగిలిన 50 సెంట్లు కూడా కన్వర్షన్ చేసినట్లుగా తప్పుగా చూపిస్తున్నది సమస్య పరిష్కరించాలని మొగల్తూరు మండలం పాలకమ్మ చెరువు గ్రామం నుండి సైదు సత్యనారాయణ కోరారు. సరిహద్దుదారుడు నా స్థలమును ఆక్రమించుకుని నాపై దౌర్జన్యం చేస్తున్నాడు సర్వే చేయించి దస్తావేజుల ప్రకారం హద్దులు చూపించి న్యాయం చేయాలని వీరవాసరం మండలం మడుగు పోలవరం గ్రామం నుండి గూడూరీ చిన్నమంగమ్మ కోరారు.కాళ్ల మండలం, కోపెల్ల గ్రామం నుండి కొత్తపల్లి లక్ష్మి తన భర్త చనిపోయి ఐదు సంవత్సరాలు అయినది తనకు ఎటువంటి ఆదాయం లేదు, వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. 70 ఎకరముల పంట భూమికి సాగునీరు అందించే పంట బోధి అకుని ఉన్న నివాసాలు పశువుల పాకల వలన వచ్చే వ్యర్థ పదార్థాలు వలన పంట బోదే కలుషితం అవుతున్నది పంట బోధి కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని పెనుమంట్ర మండలం గూడూరు గ్రామం నుండి వి.చలమయ్య ఫిర్యాదు చేశారు.వయోవృద్ధులు, వికలాంగులు, నడవలేనివారు తమ పరిధిలోని మండలాల్లో అధికారులకు తమ సమస్యల అర్జీలను దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. పరిష్కరించ దగ్గ ప్రతి అర్జీని కచ్చితంగా పరిశీలించి సమస్యకు పరిష్కారం చూపిస్తామన్నారు.

అనంతరం పి జి ఆర్ ఎస్ అర్జీలపై జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సమీక్షించారు. సమస్యల పరిష్కార ప్రగతి మెరుగ్గా ఉన్నప్పటికీ మరింత అంకితభావంతో సమస్యలను పరిష్కరించాలని అన్నారు. తదుపరి సమావేశం నాటికి సమస్యలను పూర్తిగా పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు.

ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయ పిజిఆర్ఎస్ విభాగం రూపొందించిన క్యూఆర్ కోడ్ ను ప్రతి అర్జీదారుడు వినియోగించుకోవాలి.

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం బ్యూరో చీఫ్ జూలై 20 నంది పత్రిక** పి జి ఆర్ ఎస్ లో సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకున్న అర్జీదారుడు తదుపరి తమ సమస్య పరిష్కారం అయిన తరువాత అర్జీదారుడు ముఖ్యమంత్రి కార్యాలయం పి జి ఆర్ ఎస్ విభాగం రూపొందించిన క్యూఆర్ కోడ్ ను ద్వారా తమ అభిప్రాయాన్ని తెలియజేయవచ్చని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు.

పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో సోమవారం పీజిఆర్ఎస్ కార్యక్రమం అనంతరం నిర్వహించిన జిల్లా అధికారుల సమావేశంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ అర్జీదారులు తమ సమస్యలు పిజిఆర్ఎస్ లో నమోదు చేసుకున్న అనంతరం అధికారులు తమ సమస్యలపై ఏ విధంగా స్పందించి పరిష్కార మార్గం చూపారో తమ అభిప్రాయాన్ని నిర్భయంగా ప్రభుత్వానికి తెలియ చేసుకునే విధంగా క్యూఆర్ కోడ్ ను రూపొందించడం జరిగిందని అన్నారు. "క్యూఆర్ కోడ్ " ను ఉపయోగించుకొని మీరు పెట్టుకున్న అర్జీ నెంబర్ కి ఫీడ్ బ్యాక్ ఇస్తే, తదుపరి సంబంధిత అధికారి స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. దీనివలన అధికారులు సమస్యలపై పారిదర్శకంగా, బాధ్యతాయుతంగా వ్యవహరించి సకాలంలో సమస్యలను సత్వరంగా పుష్కరిస్తారని అన్నారు. అర్జీదారులు మొబైల్ లోనే క్యూఆర్ కోడ్ ద్వారా తమ అభిప్రాయాన్ని నిర్భయంగా తెలియ చేయవచ్చని అన్నారు. దీనివలన ప్రజల సమస్యలు పారదర్శకంగా, సత్వరమే పరిష్కారం అవటమే కాక అధికారుల జవాబుదారితనం తెలియజేస్తుందని అన్నారు. జిల్లా, డివిజన్, మండల, గ్రామస్థాయి అధికారులు అందరూ ముఖ్యమంత్రి కార్యాలయ పి జి ఆర్ ఎస్ విభాగం రూపొందించిన క్యూఆర్ కోడ్ ను తమ కార్యాలయాలందు ప్రదర్శించి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని అన్నారు. క్యూఆర్ కోడ్ ను ఒక పంప్లేట్ రూపంలో రూపొందించి ప్రజలకు తెలిసే విధంగా ప్రచారం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్ కల్పశ్రీ, డిఆర్ఓ పి ప్రభాకర్, పి జి ఆర్ ఎస్ నోడల్ అధికారి వై దోసి రెడ్డి, డ్వామా పిడి కె. అప్పారావు, కలెక్టరేట్ పరిపాలన అధికారి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు పకృతి వైపరీత్యాలు వల్ల కలిగే పంట నష్టాలకు ఆర్థిక రక్షణ కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన( పి ఎం ఎఫ్ బి వై) పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి




**భీమవరం బ్యూరో చీప్ జూలై 20 నంది పత్రిక**జిల్లా కలెక్టరేట్ పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో సోమవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఫసల్ బీమా యోజన కు సంబంధించిన వాల్ పోస్టను సంబంధిత శాఖల అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని ప్రతి అర్హత కలిగిన రైతు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రైతు సంక్షేమ దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకం రైతులకు పంటల విషయంలో భరోసా కల్పిస్తుందని సూచించారు వాతావరణ మార్పులు అధిక వర్షాలు వరదలు తుఫాన్లు వంటి ప్రకృతి వైపరీత్యాలు కారణంగా పంటలు దెబ్బతిన్నప్పుడు రైతులకు ఆర్థికంగా అండగా నిలిచేలా ఈ బీమా పథకాన్ని రూపొందించారని తెలిపారు. జిల్లాలో ఖరీఫ్ సాగుకు సంబంధించి వరి నిమిత్తం అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం లో భాగంగా ఖరీఫ్ సీజన్ కు ఎకరానికి రూ. 210 ఇన్సూరెన్స్ చేసుకున్నట్లయితే పకృతి వైపరీత్యాలు వంటి వచ్చి పంట నష్టం జరిగినప్పుడు రూ. 42,000 లు బీమా మొత్తం పొందవచ్చునని అన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. రైతులు తమ సాగు చేసిన పంట కు ఆగస్టు 15వ తేదీ (చివరి తేదీ )లోపు భీమా నమోదు చేసుకోవాలని సూచించారు. భీమ నమోదుకు బ్యాంకు పాస్ పుస్తకం జిరాక్స్, భూమి పాసుబుక్ జిరాక్స్, పంట వేసినట్టు రైతు స్వయ ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు జిరాక్స్ వంటి పత్రాలను సమర్పించాల్సి ఉంటుందని అన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు గ్రామస్థాయిలో రైతులకు ఈ పథకం గురించి అవగాహన కల్పించే ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కె ఆర్ కల్పశ్రీ, డిఆర్ఓ పి ప్రభాకర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్ వెంకటేశ్వరరావు, లీడ్ బ్యాంక్ మేనేజర్ నాగేంద్రప్రసాద్, అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి పుష్కరాలు ఏర్పాట్లపై నిధులు మంజూరు పై నివేదికలు సిద్ధం చేయాలి

### జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్ కల్పశ్రీ



**భీమవరం, 20 జూలై నంది పత్రిక** రాబోయే గోదావరి పుష్కరాల ఏర్పాట్లు, నిధుల మంజూరుపై నివేదికలు సిద్ధం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కె ఆర్. కల్పశ్రీ సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నుండి పుష్కరాల ఏర్పాట్లపై పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, ఇరిగేషన్, ఎండోమెంట్స్, ట్రాన్స్పోర్ట్ మున్సిపల్ శాఖల అధికారులతో జిల్లా జాయింట్ కలెక్టర్ కె. ఆర్. కల్పశ్రీ వీడియో కాన్ఫిడెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ గత పుష్కరాల అనుభవాలను దృష్టిలో ఉంచుకుని గౌరవ ముఖ్యమంత్రి ఆదేశించిన నిబంధనల ప్రకారం, గతంలో చేపట్టిన పనుల పురోగతిపై "యాక్షన్ టేకెన్ రిపోర్ట్" ను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా పరిధిలో గుర్తించిన మొత్తం 34 పుష్కర ఘాట్లలో మౌలిక సదుపాయాల కల్పన, మరమ్మతు పనుల కోసం ప్రభుత్వం నుండి నిధులు మంజూరయ్యాయి వివరాలు అడిగి తెలుసు కున్నారు. ఏయే ఘాట్‌కు ఎంత మొత్తం నిధులు మంజూరయ్యాయి, పనుల అంచనా వ్యయం, ప్రస్తుత స్థితిపై పూర్తి నివేదికను సిద్ధం చేయవలసినదిగా తెలియజేశారు. జిల్లాలో ఎంపిక చేయబడిన 34 పుష్కర ఘాట్లకు సంబంధించి మంజూరైన నిధులు, పనుల పురోగతి ఘాట్ల వారీగా కల్పిస్తున్న సౌకర్యాల వివరాలన్నింటినీ అధికారిక ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని సంబంధిత అధికారులకు తెలియజేశారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ సూపర్ మెంట్ సోమశేఖర్, జిల్లా టూరిజం అధికారి అప్పారావు, దేవాదాయ ఇరిగేషన్ ట్రాన్స్పోర్ట్ ఏపీఎస్ఆర్టీసీ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గుర్రపు డెక్క నుండి కంపోస్ట్ ఎరువు తయారు.

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.

**భీమవరం బ్యూరో చీప్ జూలై 20 నంది పత్రిక**గుర్రపు డెక్క నుండి కంపోస్ట్ ఎరువు తయారు చేసి స్వయం సహాయక సంఘాలు ఆర్థిక పరిపుష్టి చెందిలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులు ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హల్ నుండి ఎంపీడీవోలు, ఎన్ ఆర్ జి ఎస్ ఏపీవోలు, డిఆర్డిఏ ఏపీఎంలు, వివోలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో గుర్రపు డెక్క సేకరణలో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని అన్నారు. ప్రస్తుతం రెడీగా ఉన్న వర్మీ కంపోస్టును 50 కేజీల బస్తాలు తయారుచేసి అమ్మకాలకు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. మరల ఆగస్టు 15లోగా యూనిట్లలో గుర్రపు డెక్కన్ నింపి వర్మీ కంపోస్టును తయారీకి సిద్ధంగా ఉంచాలని అన్నారు. ప్రతి మంగళ, బుధవారం దీనిపై విసీలు ద్వారా సమీక్ష చేస్తానని సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాలో 8 మండలాల్లో, 17 గ్రామాలలో కంపోస్ట్ ఎరువును తయారు చేయడం జరుగుతుందని అన్నారు. కంపోస్ట్ ఎరువులు తయారు విధానంలో అధికారులు ఎవరు అలసత్వం వహించవద్దని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్డిఏ పిడి వేణుగోపాల్, డ్వామా పిడి డా. సి.హెచ్ అప్పారావు, తదితరులు పాల్గొన్నారు..



## విద్యావ్యవస్థలో మౌళిక సదుపాయాల కల్పన కై కూటమి సర్కారు పెద్దపీట

### గింజర్తిలో నూతన పాఠశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే
### అంగన్వాడీలకు ఇండక్షన్ స్టౌ లు అందించిన ఎమ్మెల్యే
### రాజవొమ్మంగి రామాలయం పేటలో వీధిదీపాలు ప్రారంభోత్సవం
### రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి



**విజయవాడ బ్యూరో చీఫ్ జూలై 20 నంది పత్రిక** కూటమి ప్రభుత్వం విద్యా,పూర్వ ప్రాథమిక విద్యా వ్యవస్థలో మౌళిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి పెడుతుందని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. రాజవొమ్మంగి మండలంలో సోమవారం ఆమె పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. తొలుత స్థానిక కమ్మరపేట రామాలయంలో సంప్రదాయ బద్ధంగా పూజలు చేశారు. అనంతరం ఆమె వీధి దీపాలు ప్రారంభోత్సవం చేశారు. తరువాత ఐసిడిఎస్ కార్యాలయంల సిడిపిఓ క్రాంతి కుమారి అధ్యక్షత నిర్వహించిన సమావేశంలో ఆమె 103 అంగన్వాడీ కేంద్రాలకు ఇండక్షన్ స్టౌ లు పంపిణీ చేశారు. ఆయా స్టౌ ల వినియోగంపై అవగాహన కల్పించారు. వీటిపై వంటలు చేయడంతో ఎలాంటి ప్రమా దాలు జరిగే అవకాశం లేదన్నారు. వీటి ద్వారా సౌకర్య వంతంగా సకాలంలో చిన్నారులకు పోషకాహారం అందించవచ్చున్నారు. వాటిని సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం గింజర్తి గ్రామంలో సమగ్ర శిక్ష అభియాన్ ద్వారా రూ : 14.5లక్షల వ్యయంతో చేపట్టబోయే నూతన పాఠశాల భవన నిర్మాణ పనులకు భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ఎంపీపీ ఎస్ పాఠశాల నిర్మాణానికి మంజూరు అయిన ఆయా నిర్మాణాలు పూర్తి నాణ్యతతో చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. సకాలంలో నిర్మాణ పనులు పూర్తి చేయాలని సూచించారు. నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. కూటమి శ్రేణులు నిర్మాణ పనులను దగ్గరుండి పూర్తి నాణ్యతతో చేయించు కోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఐఐసీ డైరెక్టర్ మండల పార్టీ అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, ఏ ఏం సి చైర్మన్ లోతా లక్ష్మణరావు, సొసైటీ అధ్యక్షులు ముప్పన కేశవ్, మండల ప్రధాన కార్యదర్శి వాసంశెట్టి గంగాధర్, తెదేపా నాయకులు గణజాల తాతారావ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి లోకుల యాదగిరీశ్వరరావు, మండల విద్యాశాఖాధికారి కారం సత్యనారాయణ దొర, సిడిపిఓ క్రాంతి కుమారి, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా శివారు ప్రాంతాలకు సాగునీరు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం బ్యూరో చీప్, 20 జూలై నంది పత్రిక** జిల్లాలో రైతులకు సాగునీటికిసరఫరా కుఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. సోమవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు లో వ్యవసాయ, ఇరిగేషన్ శాఖ అధికారులతో సాగునీటి సరఫరాపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడు తూ జిల్లాలోవర్షాబావ పరిస్థితుల దృష్ట్యా శివారు ప్రాంతాలకు సాగునీరు అందేలా చర్యలు తీసుకో వాలని సంబంధిత శాఖల అధికారుల ను ఆదేశించారు. మండలాల వారీగా ఏఏ గ్రామాలలో సాగునీటి సమస్య లు ఉన్నాయని తెలుసుకుని వ్యవసాయ, ఇరిగేషన్ అధికారు లు సమన్వయంతో సాగునీటి సమస్య లు రాకుండా చూడా లని అన్నారు. వ్యవసాయ రంగానికి ఏ విధమైన ఇబ్బందులు తలెత్తకుండా రైతులు ఇబ్బంది పడకుండ వారి సమస్యలు పరిష్కరించా లన్నారు. జిల్లాలో ఏ విధమైన సాగునీటి సమస్య రాకుండా ఎప్పటికప్పుడు జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేసి సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. పంట కాలువలు ఏమైనా బాగు చేయవలసి ఉంటే ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డ్వామా పిడి డా. సిహెచ్ అప్పారావు, డి.ఆర్.డి.ఏ పిడి వేణుగోపాల్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్ వెంకటేశ్వరరావు, ఇరిగేషన్ ఏఈ ఏ. వెంకటేశ్వరరావు. తదితరులు పాల్గొన్నారు.

నంది పత్రిక

మంగళవారం 21 - 07 -2026

# “అభ్యుదయ కవి గురజాడ“ సూక్తికి నిలువెత్తు ప్రతీక రంప ఎమ్మెల్యే



## సొంతలాభం కొంత మానుకు పొరుగువానికి తోడుపడవోయ్ సొంత నిధులతో ప్రజా సేవ - బస్ షెల్టర్లు, మరుగుదొడ్లు నిర్మించిన ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి పుట్టినరోజు సందర్భంగా “ఉచిత ఆటో సేవ“ కార్యక్రమాలు ప్రారంభించిన ఎమ్మెల్యే శిరీషా దేవి

**విజయవాడ బ్యూరో చీఫ్ జూలై 20 నంది పత్రిక** అభ్యుదయ కవి గురజాడ అప్పారావు మాటలు రంప మన్యంలో నెరవేర్పుకు అంకురార్పణ అయ్యింది. అదేలా అనుకుంటున్నారా ఒకసారి చూస్తే మీకే అర్థం అవుతుంది. అదేదో (ఆమె ఎవరో) ఆకాశం నుండి ఊడి పడలేదు, మనలో మనదైన మట్టిలో పుట్టిన మహామనిషి , మన కష్టం సుఖం తెలిసిన ఆమె చేసే ఉచిత సేవా కార్యక్రమాలే.... ఆమె ఎవరో కాదు మన రంప చోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషాదేవి విజయ్ భాస్కర్ అని చెప్పక తప్పదు.కష్టం ఎవరిదైనా సరే తనవంతు సాయంగా మేము ఉన్నాము అనే వారే ఆమె దంపతులు.అంకితం మీకే అంకితం - బస్ షెల్టర్లు & మరుగుదొడ్లు మరియు ఉచిత ఆటో సేవఇదంతా ఎందుకు అనుకుంటున్నారా...? రాజవొమ్మంగి మండల కేంద్రంలో నిత్యం జన సంచారంతో ఉండే కూడలిలో మహిళల కాలకృత్యాలు తీర్చుకునే మరుగుదొడ్లు లేవు. ఒకపక్క జాతీయ రహదారి 516-జు లో భాగంగా అక్కడ ఉన్న చిన్నపాటి బస్ షెల్టర్ కూడా విస్తరణ పనుల్లో పోయింది. దీనితో జాతీయ రహదారి వారు చిన్నపాటి బస్ షెల్టర్ నిర్మాణం చేసినా ఇక్కడ నిత్యం ప్రజా బాహుళ్యం రీత్యా అది సరిపోలేదు. దీంతో ప్రజలు, ప్రయాణికులు, మహిళలు నిత్యం చాలా ఇబ్బందులు పడుతున్న విషయం స్వయంగా చూసిన ఎమ్మెల్యే శిరీషాదేవి దంపతులు మదిలో ఒక ఆలోచన పుట్టింది. అదే సమయంలో అనుకున్నది అనుకున్నట్టుగా ఆమె స్వంత సొమ్ములుతో బస్ షెల్టర్, మరుగుదొడ్ల నిర్మాణం చేయాలని సంకల్పించారు. అనుకున్న వెంటనే రాజవొమ్మంగి మండల కేంద్రంలో ఆమె తండ్రి మిరియాల రామారావు జ్ఞాపకార్థం బస్ షెల్టర్, మరుగుదొడ్లు నిర్మించారు. అలాగే కింద్ర జంక్షన్ లో ఎమ్మెల్యే మామ (లేట్ ) మఠం జోషి (మాజీ సర్పంచ్- కింద్ర పంచాయతీ) జ్ఞాపకార్థం బస్ షెల్టర్ నిర్మాణం చేసారు. మరియు కింద్ర కూడలి నుండి తాళ్ళపాలెం వరకూ వెళ్లాలంటే ప్రయాణీకులకు చాలా ఇబ్బందులు ఇవి గమనించిన ఆమె దంపతులు ఉచిత ఆటో సేవ ప్రవేశపెట్టారు. వాటిని సోమవారం ఆమె జన్మదినోత్సవం సందర్భంగా ప్రజలకు అంకితం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నా దేశం నాకేమిచ్చింది అనేకంటే నా దేశానికి నేను ఏమి చేశాను అనే విధంగా ఆలోచించాలన్నారు. రాజవొమ్మంగి ప్రధాన కూడలిలో సోమవారం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి జన్మదినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. తొలుత ఆమె క్యాంపు కార్యాలయం నుండి వేలాదిమంది అభిమానులతో బాణసంచా, తీన్ మార్ నృత్యాల నడుమ ర్యాలీగా రాజవొమ్మంగి చేరుకున్నారు. అభిమానులతో కలిసి స్థానిక నూకాలమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రి మామ మాజీ సర్పంచ్ (లేట్) మఠం జోషి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన బస్ షెల్టర్ ను ప్రారంభించారు. అనంతరం రాజవొమ్మంగి లో ఆమె తండ్రి (లేట్) మిరియాల రామారావు జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన బస్ షెల్టర్ మరియు మరుగుదొడ్లు ప్రారంభోత్సవం చేశారు . కింద్ర జంక్షన్ నుండి తాళ్ళపాలెం వరకూ ప్రయాణీకుల కష్టాలు తొలగించే విధంగా ఉచిత ఆటో సేవను ప్రారంభోత్సవం చేశారు. అనంతరం అభిమానుల సమక్షంలో జన్మదిన కేక్ కట్ చేశారు . ఈ సందర్భంగా ఆమె పుట్టిన రోజు నాడు ఇలాంటి పనులు చేసి ప్రజానీకానికి బహుమతిగా ఇచ్చినందుకు తాను సంతోషం వ్యక్తం చేశారు.కార్యక్రమాల్లో పలువురు ఆమెకు జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఆమె చేసిన సేవలను కొనియాడారు.

**గజమాలతో అభిమానుల స్వాగతం** అనునిత్యం ప్రజలకోసం పని చేస్తానని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. ఎమ్మెల్యే శిరీషాదేవి పుట్టినరోజు వేడుకలు సోమవారం రాజవొమ్మంగిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె తన పుట్టిన రోజు సందర్భంగా ప్రజలకు తమ సొంత నిధులతో ఏర్పాటు చేసిన బస్ షెల్టర్లు, మరుగుదొడ్లు మరియు ఉచిత ఆటోసేవ ప్రారంభోత్సవం చేశారు. పార్టీ శ్రేణులు , అభిమానులు ఆమెకు భారీ గజమాలతో స్వాగతం పలికారు. తీన్ మార్ డాన్సులు, డప్పులతో రాజవొమ్మంగి మారుమోగి పోయింది. ఈ సందర్భంగా ఆమె కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు, అభిమానులకు తినిపించారు. నియోజక వర్గ రుణం తీర్చుకునే అమూల్యమైన అవకాశం నాకు ఇచ్చిన ప్రజలకు రుణ పడి ఉంటానన్నారు. ఇలాంటి అనేక కార్యక్రమాలు చేయాలన్న ఆశ ఉందని భగవంతుని దయ ప్రజా ఆశీస్సులు ఉండాలని కోరారు. పుట్టిన రోజు వేడుకలకు హాజరైన సుమారు 6 వేలమందికి భోజన ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయ్ భాస్కర్, ఏపీఐఐసీ డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు, ఏ ఎం సి చైర్మన్ లోతా లక్ష్మణరావు, మండల పార్టీ అధ్యక్షులు పెంటపాటి అనంత మోహన్, బొర్రా నరేష్ కుమార్, గోళ్ళ చంటిబాబు, పల్లాల వెంకటరెడ్డి, పొత్తూరి కాంతరెడ్డి, జర్తా వెంకట రమణ, సొసైటీ అధ్యక్షులు ముప్పన కేశవ్, బూర్లె హరిబాబు, పాము అర్జున్, ప్రధాన కార్యదర్శులు కోసు నాగన్న దొర, వాసంశెట్టి గంగాధర్, సూరిశెట్టి సురేష్ , టిడిపి సీనియర్ నాయకులు గణజాల తాతారావ్, మరిసెట్ల వెంకటేశ్వరరావు అనే బుజ్జి, మాజీ ఎంపీపీ తీగల ప్రభ, ఏఎంసి డైరెక్టర్లు జొన్నల రాంబాబు, కేశిరెడ్డి శివ శంకర వర ప్రసాద్, గట్టి మాణిక్యం, సీతపల్లి దేవస్థానం చైర్మన్ కారం బాపన్న దొర, సభ్యులు సిద్దా వెంకన్న దొర, కాళ్ళకూరి సత్య సుందరం, సారపు సత్యవేణి, జనసేన మండల పార్టీ అధ్యక్షులు బొదిరెడ్డి త్రిమూర్తులు, రావడి పుష్ప రాజ్, మళ్ళా దుర్గా ప్రసాద్, తెలుగుదేశం పార్టీ రైతు విభాగం నాయకులు కనిగిరి రాంబాబు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు నాగబాబు, వంకా సతీష్, బాలయోగి, పి.ఆదిలక్ష్మి, తమదా ల సత్యనారాయణ, బీజేపీ నాయకులు కురుసం రాజబాబు, అధిక సంఖ్యలో కూటమి శ్రేణులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## దేశంలోని గ్రామీణ క్రీడా ఉత్సవం 18వ ఈషా గ్రామోత్సవం భీమవరంలో ఈనెల 25 మరియు 26 న నిర్వహిస్తున్నాం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం బ్యూరో చీఫ్ 20 జూలై నంది పత్రిక** సోమవారం పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో మొదటి లెవెల్ (క్లస్టర్) మ్యాచులు పోస్టర్ను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ కె ఆర్. కల్పశ్రీ, ఇషా ఫౌండేషన్ కోఆర్డినేటర్ డాక్టర్ విజయ, డిఆర్వో పి ప్రభాకర్, డ్వామా పిడి డాక్టర్ సిహెచ్ అప్పారావు ఆవిష్కరించారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ** భారతదేశంలోని అతిపెద్ద గ్రామీణ క్రీడా ఉత్సవం అయిన 18 వ ఈశా గ్రామోత్సవం మన భీమవరంలో ఈనెల 25 మరియు 26 తేదీల్లో క్లస్టర్ లెవెల్ మ్యాచెస్ డిఎన్ఆర్ కళాశాల గ్రౌండ్స్ లో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. దీనిలో భాగంగా పురుషులకు వాలీబాల్ మరియు మహిళలకు త్రోపాల్ ఆటల పోటీలు మరియు ఫన్ గేమ్స్ నిర్వహించడం జరుగుతుందన్నారు.ఆటగాళ్లు గ్రామానికి చెందిన వారై ఉండడం మన జిల్లాలోని ప్రతి గ్రామానికి చెందిన జట్లు పోటీ పడడం జరుగుచున్నది.పోటీలలో మొదటి నాలుగు స్థానాలు వారికి నగదు పురస్కారం ట్రోఫీలు మరియు సర్టిఫికెట్స్ బహుకరించడం జరుగుతుంది. ఇక్కడ నెగ్గిన మొదటి రెండు జట్లులు తదుపరి డివిజనల్ మ్యాచ్స్ విజయవాడలో లో పాల్గొని తదుపరి కోయంబత్తూర్ లో సెప్టెంబర్ 9న జరగబోయే ఫైనల్ మ్యాచ్స్ మ్యాచెస్ లో పాల్గొని ఐదు లక్షల బహుమానాన్ని గెలుచుకునే అవకాశం ఉందన్నారు. ఈ సంవత్సరం ఇప్పటివరకు 24 వాలీబాల్ టీమ్స్ 19 త్రో బాల్ టీమ్స్ నమోదు చేసుకోవటమైనదన్నారు. ఈ కార్యక్రమంలో ఈషా ఫౌండేషన్ పశ్చిమగోదావరి జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ విజయ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట శిబిరం పై దాడి : ఆరు మంది అరెస్ట్

### రూ..16,200 నగదు...7 ద్విచక్ర వాహనాలు స్వాధీనం



**మహానంది, జూలై 20 (నంది పత్రిక ):-** మహానంది మండలం నందిపల్లె గ్రామంలో పేకాట ఆడుతున్న ఆరు మంది వ్యక్తులను అరెస్టు చేసినట్లు మహానంది ఎస్ఐఎన్ రామ్మోహన్ రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. నందిపల్లె సమీపాన పంట పొలంలోని వేప చెట్టు కింద అందర్ బహార్ పేకాట ఆడుతున్నారని సమాచారం మేరకు శిబిరంపై దాడి చేసామన్నారు.నూతక్కి గురు బ్రహ్మశీ ఆచారి (తిమ్మాపురం) కాకి అంజి (గోవిందపల్లె)తురక వెంకటేశ్వర్లు,(మహానంది)ఎరుకలి పిచ్చయ్య(గోవింద పల్లె)మేంద్ర గుత్తి సుధాకర్( గాజులపల్లె)నల్లబోతుల నాగన్న(పొన్నపురం కాలనీ)ఆరు మంది వ్యక్తులను అరెస్టు చేశామన్నారు. వారి వద్ద నుంచి రూ.16,200 నగదు, ఏడు ద్విచక్ర వాహనాలు, 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.తొమ్మిది మంది సురేష్, సుబ్బరాయుడు, శ్రీహరి, కరెంట్ శివ, బోయ శివ, విజయ సింహా రెడ్డి, ప్రవీణ్, బంగారయ్య మద్దిలేటి అనే వ్యక్తులు పారిపోయినట్లు వెల్లడించారు. త్వరలో వారిని కూడా అదుపులోకి తీసుకుంటామన్నారు .ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. మండలంలో ఎక్కడైనా పేకాడుతున్నట్లు సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం అందించిన వ్యక్తుల వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు.మండల పరిధిలో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు, జూదం, కోడి పందాలు వంటివి నిర్వహిస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై స్పష్టం చేశారు.

## ఉద్యోగ భద్రతతో పాటు.. సమాన పనికి సమాన వేతనం కల్పించాలి: ఎంపీఈవో



**నందికొట్కూరు జులై 20(నంది పత్రిక )** ఐదు నెలల పెండింగ్ జీతాల వల్ల, చాలీచాలని జీతాలు ఒకవైపు అయితే, మరోవైపు ఉత్తమ ఉద్యోగాలకు భద్రత లేకపోవడం తీవ్ర ఆందోళనకు చేయడమే కాకుండా తమ జీవన విధానం దుర్భరంగా మారిందని ప్రధానంగా తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిశీలించిన న్యాయం చేయాలని నందికొట్కూరు నియోజవర్గ ఎంపీఈవోలు డిమాండ్ చేశారు. సోమవారం నందికొట్కూరు పట్టణంలో వ్యవసాయ కార్యాలయము ముందు వ్యవసాయ శాఖ నందు పని చేసే మల్టీపర్పస్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ (యం పి ఈ వో )లు రాష్ట్ర వ్యాప్త సహాయనిరకరణ ఉద్యమం కార్యక్రమం చేపట్టారు. దీక్ష శిబిరం నందు ఎంపీఈఓ లు మాట్లాడుతూ విధి లేఖనే ఆందోళన పట్టడం జరిగిందని ఐదు నెలలుగా జీతాలు పెండింగ్ ఉండడం, కనీస వేతనం సరిపోకపోవడం, తమకు ఉద్యోగ భద్రత లేదన్న ఆందోళన వ్యక్తం చేశారు. కనీస వేతనం 35000 చేసి , ఉద్యోగ భద్రత కల్పిస్తూ, సాంక్షన్ పోస్టులుగా, ప్రమాద తీవ్రతో పాటు ఇతర ఉద్యోగ ప్రయోజనాలు కల్పించేలా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నట్లు వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీఈవోలు చేపట్టిన సహాయ నిరాకరణ ఉద్యమానికి సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా నాయకులు పిక్కిలి వెంకటేశ్వర్లు తమ పార్టీ నాయకులతో కలిసి మద్దతును తెలిపారు. ఎంపీఈవోలు ఆందోళన చెందుతూ ప్రభుత్వానికి విన్నవించుకుంటున్న న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ ఎంపీఈవోలు, సిపిఐ ఎం.ఎల్ లిబరేషన్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నంద్యాల పోలీసులు, మంత్రి ఫరూక్ చొరవతో గంటల వ్యవధిలోనే సురక్షితంగా చేరిన చిన్నారి

**నంద్యాల సిటీ బ్యూరో జులై 20 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణంలోని వైఎస్సార్ నగర్ కు చెందిన బి. కళ్యాణి కుమార్తె నాలుగేళ్ల చిన్నారి ప్రణవి నిన్న రాత్రి సుమారు 7 గంటల సమయంలో కనిపించకుండా పోయింది. చుట్టుపక్కల వెతికినా ఆచూకీ లభించలేదు

**స్పందించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్:** చిన్నారి అదృశ్యమైన విషయాన్ని వైఎస్సార్ నగర్ టీడీపీ నాయకురాలు సౌభాగ్య, ప్రసాద్ రెడ్డి .. రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారి దృష్టికి ఫోన్ ద్వారా తీసుకెళ్లారు. దీనిపై మంత్రి ఫరూక్ తక్షణమే స్పందించి, చిన్నారిని సురక్షితంగా కాపాడేలా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మంత్రి ఫరూక్ గారి ఆదేశాలతో మరింత అలర్ట్ అయిన అధికారులు.. గాలింపును ముమ్మరం చేసి చిన్నారి ప్రణవిని సురక్షితంగా గుర్తించారు. సురక్షితంగా దొరికిన చిన్నారిని పోలీసులు కుటుంబ సభ్యులకు అప్పగించడంతో తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు. పాపను కాపాడటంలో కీలక పాత్ర పోషించినందుకు గాను.. చిన్నారి తల్లి కళ్యాణి నంద్యాలలోని మంత్రి గారి క్యాంప్ కార్యాలయంలో మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని, నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. సకాలంలో స్పందించిన మంత్రి ఫరూక్ గారికి, నాయకులకు, పోలీసు శాఖకు వైఎస్సార్ నగర్ ప్రజలు అభినందనలు తెలిపారు.



## హజ్-2027 యాత్ర దరఖాస్తుకు గడువు పెంపు

### ఈనెల 24వ తేదీ వరకు గడువు పెంచిన కేంద్ర హజ్ కమిటీ

### విజయవాడ ఎంబార్కేషన్ కు మొదటి ప్రాధాన్యత ఇవ్వండి

### పొడిగించిన గడువును సద్వినియోగం చేసుకోవాలి

### మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ విజ్ఞప్తి

**అమరావతి,జులై 20. నంది పత్రిక:** పవిత్ర మక్కా యాత్ర హజ్ -2027 కు దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 24వ తేదీ వరకు కేంద్ర హజ్ కమిటీ గడువు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసినట్లు మైనారిటీ, న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. కేంద్ర హజ్ కమిటీ పెంచిన నాలుగు రోజుల గడువును హాజీలు సద్వినియోగం చేసుకోవాలని సోమవారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో మంత్రి ఫరూక్ కోరారు.హజ్ -2027 కోసం దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 20 వ తేదీ వరకు కేంద్ర హజ్ కమిటీ గడువును నిర్ణయించిన విషయం తెలిసిందేనని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఆన్ లైన్ దరఖాస్తుల ను పంపేందుకు గడువును మరో నాలుగు రోజులు పెంచుతూ కేంద్ర హజ్ కమిటీ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. ఇప్పటివరకు దరఖాస్తులు సమర్పించని వారు కేంద్ర హజ్ కమిటీ పెంచిన గడువు వెసులుబాటును సద్వినియోగం చేసుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. గడువుకు ముందుగానే ఆన్ లైన్ ద్వారా హాజీ లు తమ పూర్తి వివరాలతో దరఖాస్తు చేసుకోవాలని, ఆ తరువాత గడువు పొడిగించబడదని మంత్రి ఫరూక్ సూచించారు.

**విజయవాడ ఎంబార్కేషన్ న్ కు మొదటి ప్రాధాన్యత ఇవ్వండి** హజ్ -2027 యాత్రకు వెళ్లే ఆంధ్రప్రదేశ్ కు చెందిన హాజీలు విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం కు మొదటి ప్రాధాన్యత ఇచ్చి దరఖాస్తు చేసుకోవాలని మైనారిటీ మంత్రి ఫరూక్ యాత్రికులకు విజ్ఞప్తి చేశారు. గన్నవరం విమానాశ్రయం నుంచి హజ్ కి వెళ్లే ప్రతి ప్రయాణికునికి రూ. లక్ష ఆర్థిక సహాయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అందించడం జరుగుతున్నదని పేర్కొన్నారు. హజ్- 2026 కు విజయవాడ కేంద్రం నుంచి బయలుదేరి, విజయవంతంగా యాత్ర పూర్తి చేసి వచ్చిన 331 మంది హాజీలకు రూ. 3.31కోట్లు ప్రభుత్వం నేరుగా వారి అకౌంట్లకు రూ. లక్ష చొప్పున జమ చేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు.కాగా పవిత్ర మక్కా హజ్ యాత్ర లో కుదిరించబడిన రోజులతో “షార్ట్“ హజ్ యాత్ర సౌకర్యాన్ని కేంద్ర హజ్ కమిటీ కల్పించిందని,తక్కువ రోజుల వ్యవధి తో హజ్ యాత్ర పూర్తి చేయాలనుకునే వారు ఆ ఆప్షన్ ఎంచుకోవడం ద్వారా అవకాశాన్ని పొందవచ్చని మంత్రి పేర్కొన్నారు. ప్రస్తుతం 35-45 రోజుల వ్యవధితో చేసే హజ్ యాత్ర ప్యాకేజ్, 20 రోజులకు కుదిరించబడిన షార్ట్ హజ్ యాత్ర ప్యాకేజీ ధరల్లో ఎలాంటి వ్యత్యాసముండదని మంత్రి ఫరూక్ స్పష్టత ఇచ్చారు. 2027 - హజ్ యాత్రలో దేశ వ్యాప్తంగా హజ్ కు వెళ్లే వారిలో గరిష్టంగా 10000 మందికి షార్ట్ హజ్ సౌకర్యం కల్పించేందుకు హజ్ కమిటీ ఆఫ్ ఇండియా నిర్ణయం తీసుకుందన్నారు.20 రోజుల వ్యవధితో షార్ట్ హజ్ కోరుకునే వారు తమ హజ్ దరఖాస్తును ఆన్ లైన్ లో సమర్పించేటప్పుడు, అందులో ఇచ్చిన షార్ట్ హజ్ ప్యాకేజీ ఆప్షన్ ను ఎంచుకోవాల్సి ఉంటుందన్నారు. పెరిగిన నాలుగు రోజుల గడువును సద్వినియోగం చేసుకోవాలని, విజయవాడ ఎంబార్కేకేషన్ కేంద్రంను ఎంచుకొని గన్నవరం విమానాశ్రయం ద్వారా హజ్ యాత్ర కు వెళ్లే రాష్ట్రంలోని ప్రయాణికులందరికీ కూటమి ప్రభుత్వం అందించే రూ. లక్ష ఆర్థిక సహాయం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ విజ్ఞప్తి చేశారు.



## సిరివెళ్ల పోలీస్ స్టేషన్‌లో భావోద్వేగ వీడ్కోలు



**సిరివెళ్ల (నంది పత్రిక)** సిరివెళ్ల సర్కిల్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న నీలకంఠం మరియు శేషన్న అను ఇద్దరు కానిస్టేబుల్స్ బదిలీలపై వెళ్ళేందుకు ఉత్తర్వులు లభించాయి. వీరిలో నంద్యాల తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలోకి కానిస్టేబుల్ నీలకంఠం గారు, పాణ్యం పోలీస్ స్టేషన్ కు కానిస్టేబుల్ శేషన్న గారు బదిలీ కావడంతో వారికి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ా× మధుసూదన్ గారు ఇద్దరు సిబ్బందికి పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు. వారు సిరివెళ్ల పోలీస్ స్టేషన్‌లో అందించిన క్రమశిక్షణతో కూడిన సేవలు, ప్రజల పట్ల చూపిన బాధ్యతాభావం, విధులలో అంకిత భావంతో చేసిన కృషిని గుర్తుచేసుకుంటూ ప్రశంసించారు. “మీరు ఎక్కడ విధులు నిర్వహించినా ఇదే అంకితభావంతో ప్రజలకు సేవ చేయాలని కోరుకుంటున్నాం. మీ సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయి“ అని ఎస్ఐ మధుసూదన్ వారికి అభినందనలు తెలిపారు. సహచర పోలీసు సిబ్బంది కూడా వారిని అభినందిస్తూ, కొత్త విధి నిర్వహణలో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో ముగిసింది.

## వ్యవసాయ శాఖలో మల్టీపర్పస్ ఎక్సెన్షన్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించండి

**నంద్యాల ప్రతినిధి. జూలై 20 . (నంది పత్రిక ):** రాష్ట్రంలో పనిచేస్తున్న మల్టీపర్పస్ ఎక్సెన్షన్ ఆఫీసర్స్ గత 12 సంవత్సరాల నుంచి పనిచేయుచున్నాము. అయితే ఆ రోజు నుంచి ఈరోజు వరకు 12000 జీతం మరియు 3000 ఇన్సెంటివ్ మాత్రమే మాకు ఇస్తున్నారు.ప్రస్తుతం ఉన్న ధరలకు అనుగుణంగా మా యొక్క జీతాలు పెంచి ఇవ్వమని గత 12 సంవత్సరాల నుండి ప్రభుత్వ అధికారులకు ప్రజాప్రతినిధులకు తెలియజేస్తూ ఉన్నాం. అయితే నేటికీ మా యొక్క సమస్యకు పరిష్కారం చూపలేదు ప్రస్తుతం ఈ ఐదు నెలల జీతాలు లేకపోవడం వల్ల మా కుటుంబాల పోషణ చాలా ఇబ్బందిగా ఉన్నది నిని నంద్యాల జిల్లా మల్టీపర్పస్ ఎక్టెన్షన్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నారు.గత్యంతరం లేని పరిస్థితులలో మాత్రమే మేము ప్రభుత్వం దృష్టికి మా జీతం పెంపుదల ఉద్యోగ భద్రత మరియు తదితర డిమాండ్లతో తమరి వద్దకి తీసుకురావడం జరుగుతున్నది, నేటికైనా మా యొక్క రెన్యువల్ విషయం మరియు జీతాలు పెంపు మాకు సహకరించ గలరని సవినయంగా కోరుచున్నాము.ప్రభుత్వం ముందు మా డిమాండ్లను ఈ విధంగా ఉంచడం జరిగింది.జీతాలు పెంచాలి & సమాన పనికి సమాన వేతనం కింద 35,000/- తక్షణమే అమలు చేయాలి.శాశ్వత ఉద్యోగ భద్రత,నాన్ శంక్షన్ పోస్ట్ నుండి శాక్షన్ పోస్ట్ కి కన్వర్ట్ చేయాలి,హెల్త్ కార్డు లు సదుపాయం కల్పించాలి.ప్రమాద బీమా, విధి నిర్వహణలో మరణించినచో ఎక్సగ్రాసియా సదుపాయం కల్పించాలి.మహిళ ఉద్యోగినిలకు చైల్డ్ కేర్ లీవ్స్ మంజూరు చేయాలి.నంద్యాల జిల్లా మల్టీపర్పస్ ఎక్టెన్షన్ ఆఫీసర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com